తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

15-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 14 పేజీలు: 10+4 వెల: 6.50








శుక్రవారం జమ్ముకాశ్మీర్‌లోని పుల్వామా సెక్టార్‌లో అమరవీరులకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

# పరస్పరం అంగీకారం

>> విషయాల్లో మరింత ముందుకు వెళుతున్నారని ఐరోపా చర్యలు అమెరికాకు సంతృప్తికరంగా లేవన్నారు. ఇక చైనా మరింత భయంకరంగా ఉందని, కొత్తగా మొదటిసారి హయాంలో పదిశాతం కూడా పన్నులుండేవి కావని, తాను పగ్గాలుచేపట్టాక వందల బిలియన్ డాలర్ల పన్నుల రూపంలో వసూలుచేసామని ఆయన గుర్తుచేసారు. మిషన్ 500 పేరిట 2030నాటికి 500 బిలియన్ డాలర్లు ఇరుదేశాలమధ్య వాణిజ్య లక్ష్యం అని ట్రంప్ మోడీలు ప్రకటించారు. ఇరుదేశాధినేతల మధ్యజరిగిన చర్చల్లో కొత్తగా పదేళ్ల అమెరికా భారత్ కీలక రక్షణరంగ భాగస్వామ్య ఒప్పందంపై సంతకంచేసారు. జావెలిన్ యాంటి ట్యాంక్ క్షిపణులు, స్ట్రైకర్ సాయుధ పోరాట వాహనాలు, మరో ఆరు పి81 మారిటైమ్ సర్వైలెన్స్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు ఒప్పందంజరిగింది. ఆయుధనిబంధనలపరంగా అంతర్జాతీయ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి సాంకేతికత పరస్పర మార్పిడికి అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. అలాగే పరస్పర రక్షణరంగ కొనుగోళ్ల ఒప్పందంతోపాటు ఇరుదేశాలనుంచి రక్షణకొనుగోళ్లకు సంబంధించిన ఒప్పందంపైనా సంతకాలుచేసినట్లు తెలిపారు. క్షిపణి, మారిటైమ్, సముద్రగర్భంలో యుద్ధసామగ్రి వంటి వాటిపైనా చర్చలు జరిగాయి. అలాగే ఐదోతరం యుద్ధవిమానాలు, సముగ్రగర్భంలోని ఆయుధ వ్యవస్థను భారత్‌కు సరఫరాచేసేందుకు అంగీకారానికి వచ్చారు. బోయింగ్ సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 60యూనిట్లు సరఫరా, తక్కువ ఫ్రీక్వేన్సీ యాక్టివ్ టోడ్ సోనార్స్ సరఫరా వంటి వాటికి ఒప్పందాలు కుదిరాయి. రెండుదేశాలమధ్య మిషన్500 పేరిట ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యం విధించారు. అన్నిరంగాలను కవర్‌చేస్తూ వాణిజ్య ఆంక్షలను పరిష్కరించుకుంటూ పరస్పర సుంకాలపైనా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. అమెరికాలో 7.355 బిలియన్ డాలర్ల భారత పెట్టుబడులకు ఆమోదం తెలిపిదే 3వేలకుపైగా హైక్వా లిటీ ఉద్యోగాల కల్పనకు అమెరికా ముందుకువచ్చింది. ఇరుదేశాల ప్రభుత్వాలు, విద్యారంగం, ప్రైవేటురంగాల్లో ఆధునిక టెక్నాలజీల అన్వయింపుకోసం కూడా ఒప్పందంజరిగింది. భావితరం డేటాసెంటర్లు, కృత్రిమమేధ ప్రాసెసింగ్ భాగస్వామ్యాలను కూడా ప్రకటించారు. ఇక అంతరిక్షం, ఇంధనం, బయోటెక్నాలజీ రంగాల్లో ఇండస్ ఇన్నొవేషన్‌పేరిట రెండుదేశాలు సంయుక్త కృషిచేస్తాయి. అమెరికాలో భారత ఫార్మారంగం విస్తరణకు అంగీకారం కుదిరింది. సంక్లిష్ట ఔషధాలను అమెరికాలోకూడా తయారుచేసేందుకు ట్రంప్ మోడీలమధ్య అవగాహనేర్పడింది. లిథియం కోబాల్ట్ వంటి ఖనిజవనరులు హైటెక్ పరిశ్రమలకు మరింతగా అందించేందుకు నిర్ణయించారు. ఆదునిక టెక్నాలజీలపై మరింత పరిశోధనలకు రెండుదేశాల మధ్య ఒప్పందం చేసుకున్నారు. ఇంధన సంరక్షణ భాగస్వామ్యంపట్ల ప్రధాని మోడీ అమెరికా ట్రంప్‌లమధ్య కీలక అవగాహనకు వచ్చారు. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీలో శాశ్వత సభ్యత్వానికి ట్రంప్ మద్దతిచ్చారు. భారత్ అమెరికా 123 పౌర అణు ఒప్పందంతో మరింత ముందుకువెళ్లాలని, అమెరికా డిజైన్‌తో ఉన్న రియాక్టర్లను భారత్‌లోస్థాపించేందుకు నిర్ణయించారు. ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అలాగే ముంబయిదాడులు, పఠాన్‌కోట్ దాడులకు పాకిస్తాన్‌దే బాధ్యత అని మోడీ ప్రకటించారు. ఇక ముంబయిదాడుల సూత్రధారి తహావుర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు ట్రంప్ అంగీకరించారు.

## మోడీకి ట్రంప్ అపురూప కానుక




**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికాలో పర్యటించిన ప్రధాని మోడీకి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అరుదైన బహుమతిని మోడీకి ఇచ్చారు. రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధానిమోడీని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కలుసుకుని వివిధ అంశాలపై ఆయనతో భేటీ అయ్యారు. మిమ్మల్ని నేను చాలా మిస్ అయ్యాను మిత్రమా అని మోడీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇరువురూ కాసేపు ముచ్చటించుకన్నారు. తన ఫ్రెండ్‌మ ఓడీకి ట్రంప్ స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. తాను స్వయంగా రాసిన అవర్ జర్నీ టుగెదర్ అనే పుస్తకాన్ని ప్రధానికి కానుకగా ఇచ్చారు. అది ఒక ఫోటోబుక్ గతంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోకీలక సందర్భాలు, స్పెషల్ ఈవెంట్స్‌లో మోడీతో ఉన్న ఫోటోలను అందులో చేర్చారు. 2019లో మోడీ అమెరికాలో పర్యటించారు. హూస్టన్‌లో నిర్వహించిన హౌడీమోడీ కార్యక్రమం నిర్వహించారు. తర్వాత 2020లో ట్రంప్ భారత్‌పర్యటనకు వచ్చినపుడు నమస్తేట్రంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాల ఫోటోలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ఈ బుక్‌పై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకంచేసి మోడీ చేతికి ఇచ్చారు. అంతేకాకుండా ఈపుస్తకంలో ఇద్దరూ ఉన్న ఫోటోలను మోడీకి ట్రంప్ చూపించారు.

## అక్రమ వలసదారులను తీసుకొస్తాం
### అమెరికాలో ప్రధాని మోడీ

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** చట్టవిరుద్ధంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకువస్తామని ప్రధాని నరేంద్రమోడీ అమెరికా గడ్డమీదనే ప్రకటించారు. ఒకదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించేవారికి అక్కడ నివసించే హక్కు ఉండదని ఈ విదానం ప్రపంచమంతటికీ వర్తిస్తుందని అన్నారు. ఇరుదేశాల అధినేతలమధ్య జరిగిన కీలకభేటీ అనంతరం ట్రంప్, మోడీ ఇద్దరూ కలిసి మీడియా సమావేశంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా అక్రమ ఇమ్మిగ్రేషన్‌పైమీడియా ప్రశ్నలకు ట్రంప్ సమాధానం ఇచ్చారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న 104 మంది భారతీయులను ఇటీవలే తిప్పిపంపించింది. యువత పేదరికంలో ఉన్నవారు మోసపూరితంగా వలసదారులుగా మారుతున్నాంన్నారు. డబ్బు, ఉద్యోగాల ఆశచూపించి కొంతమంది వీరిని మోసంచేస్తున్నారని వారు అటుపై అక్రమ వలసదారులవుతున్నారని, వారికి తెలియకుండానే మానవ అక్రమరవాణా కూపంలోకి వెళుతున్నారన్నారు. ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లుమోడీ అన్నారు.

## తహావ్వుర్‌రాణాను భారత్‌కు అప్పగించేందుకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** ముంబై ఉగ్రదాడి ఘటనలో దోషిగా తేలిన తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 26/11 ముంబై ఉగ్రదాడిలో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్‌కు అప్పగిస్తున్నామంటూ ట్రంప్ విలేకరులతో అన్నారు. అంతేకాదు మరింత మంది నేరగాళ్ల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. ట్రంప్ ప్రకటనపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ముంబై ఉగ్రదాడి నేరస్థుడిని భారత్‌కు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేసిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. 64 ఏళ్ల తహవూర్ రాణా పాకిస్థాన్ మూలాలతో ఉన్న కెనడా పౌరుడు. 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో కీలక సూత్రధారిగా అతడిని గుర్తించారు. ప్రస్తుతం రాణా లాస్ ఏంజెల్స్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని భారత్‌కు అప్పగించాలని భారత్ గత కొంతకాలంగా అమెరికాను కోరుతోంది. భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది.

# పసిడి మరింత పైపైకి
## 24 కేరెట్లు: 10 గ్రా రూ. 87,050

**ముంబయి, ఫిబ్రవరి 14:** ఈ ఏడాది ప్రారంభం నుంచి కూడా బంగారంధరలు పైపైకి పోతూనే ఉన్నాయి.తాజాగాసరికొత్త రికార్డుకూడా నమోదు చేసింది. గడచిన కొద్దిరోజులుగా బంగారం నిరాఘాటంగా ధరలు పెరుగుతున్నాయి. ఒక్క రోజు లోనే రూ.1300 పెరిగింది. రాజధాని ఢిల్లీలో పదిగ్రాముల మేలిమి బంగారం అంటే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారంధరలు రూ.89,400కకు చేరింది. గురువారం రోజు 88,100గా ఉన్న ధరలు ఒక్కసారిగా 89వేలు దాటేసింది. అలాగే వెండిదరలు కూడా కిలో ఒక్కింటికి మళ్లీ లక్షరూపాయల మార్కుదాటింది. గురువారం రూ.98 వేలుగా ఉన్న దీనిధర ఒక్కోరోజులోనే రూ.2వేలు పెరిగి నాలుగునెలల గరిష్టానికి చేరింది. 99.5శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సైతం రూ.1300 పెరిగి రూ.89వేలకు చేరింది. ఫ్యూచర్ కమోడిటీ మార్కెట్‌లో ఏప్రిల్ డెలివరీ బంగారం కాంట్రాక్టు పదిగ్రాములకు రూ.184 పెరిగి రూ.85,993కి చేరి పెరుగుదలనమోదుచేసింది. ఇక అంతర్జాతీయంగా బంగారం ఔన్సుధర శుక్రవారం అత్యధికంగా 2960 డాలర్లకు చేరింది. వెండికూడా ఔన్స్ బంగారందర 34 డాలర్లకు చేరింది.

# 'స్వచ్ఛాంధ్ర'వైపు కదులుదాం..

>> వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు.

**జిల్లాలకు ర్యాంకులు:** మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రెస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాకు ర్యాంకులు ఇచ్చారు. పట్టాణాభివృద్ధి శాఖ పరిధిలో డోర్ టు డోర్ కలెక్షన్ కు 15 పాయింట్లు, సోర్స్ సెగ్రిగేషన్ కు 35 పాయింట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు, లెగసీ వేస్ట్ క్లియరెన్స్ కు 10 పాయింట్లు, లిక్విట్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 15 పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్స్ కు 10 పాయింట్లు, కమ్యునిటీ సోక్ పిట్స్ కు 10 పాయింట్లు, 100 శాతం డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ కు 10 పాయింట్లు, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ కు 20 పాయింట్లు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం 200 పాయింట్ల ఆధారంగా జిల్లాల ప్రోగ్రెస్ పై ర్యాంకులు ఇచ్చారు..మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా మొత్తం 200 పాయింట్లకు గాను 129 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 127పాయింట్లతో విశాఖ రెండో స్థానంలో, 125తో ఈస్ట్ గోదావరి 3వ స్థానం, 122తో అనంతపురం జిల్లా 4వస్థానం, 120 పాయింట్లతో అన్నమయ్య 5వ స్థానం, శ్రీకాకుళం 6వ స్థానంలో ఉన్నాయి. 118 పాయింట్లతో కడప 7వ స్థానం, 117 పాయింట్లతో గుంటూరు 8వ స్థానం, 115 పాయింట్లతో బాపట్ల 9వ స్థానం, 115 పాయింట్లతో నెల్లూరు 10వ స్థానం, 115 పాయింట్లతో వెస్ట్ గోదావరి 11వ స్థానం, 113 పాయింట్లతో అనకాపల్లి 12వ స్థానం, 111 పాయింట్లతో తిరుపతి 13వ స్థానంలో, 109 పాయింట్లతో కాకినాడ 14వ స్థానంలో ఉన్నాయి. 108 పాయింట్లతో ఏలూరు 15వ స్థానం, 108 పాయింట్లతో కృష్ణ 16వ స్థానం, 105 పాయింట్లతో కోనసీమ 17వ స్థానం, 105 పాయింట్లతో మన్యం పాడేరు 18వ స్థానం, 105 పాయింట్లతో సత్యసాయి 19వ స్థానం, 103 పాయింట్లతో పల్నాడు 20వ స్థానం, 99 పాయింట్లతో కర్నూలు 21వ స్థానం, 99 పాయింట్లతో ప్రకాశం 22వ స్థానం, 94 పాయింట్లతో నంద్యాల 23వ స్థానం, 93 పాయింట్లతో విజయనగరం 24వ స్థానం, 88 పాయింట్లతో చిత్తూరు 25వ స్థానం, 81 పాయింట్లతో అల్లూరి సీతారామరాజు 26వ స్థానంలో ఉన్నాయి.

# రవాణా సౌకర్యం కల్పిస్తా

>> ముద్దుల తనయుడు సుబ్రహ్మణ్యుడు భూమికి వచ్చారు. జ్ఞాన సముపార్జన కోసం వచ్చిన స్వామి పళని కొండపై వెలిశారు అని చెబుతారు. గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమే పళని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రం. దండాయుధపాణిగా, పళని స్వామిగా, మురుగన్‌గా పిలుచుకునే సుబ్రహ్మణ్యస్వామి సేవలో ఉప ముఖ్యమంత్రి పవన్ శుక్రవారం పాల్గొన్నారు.అర్ముళిగు దండాయుధపాణి స్వామి క్షేత్రంలో, ఉచ్ఛ కాల పూజలో పాల్గొన్నారు. రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. పవన్‌కళ్యాణ్‌తోపాటు ఆయన కుమారుడు అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యులు ఆనంద్ సాయి క్షేత్రాన్ని దర్శించారు. పళనిలోని మురుగన్ విగ్రహాన్ని ఆశీవాహం (ప్రాచీన తమిళ సంస్కృతి) యొక్క పద్దెనిమిది గొప్ప సిద్ధులలో ఒకరైన భోగర్ మహర్షి తొమ్మిదివిషాల లేదా నవపాషాణం మిశ్రమంతో సృష్టించి, ప్రతిష్టించారు. ఆలయ నైరుతి ముఖంలో భోగర్ మహర్షి వారికి ప్రత్యేక మందిరం ఉంది. పురాణాల ప్రకారం కొండ మధ్యలోని గుహలో భోగర్ మహర్షి వారు ధ్యానం చేస్తూ తన జాగరణను కొనసాగిస్తున్నారని, అక్కడ ఎనిమిది మురుగన్ విగ్రహాలు ఉన్నట్లు చెబుతారు. పళనిలో అత్యంత ముఖ్యమైన పండుగగా పరిగణించే థాయ్‌పూసం, తమిళ థాయ్ నెల (జనవరి 15- ఫిబ్రవరి 15) పౌర్ణమి రోజున జరుపుకుంటారు. కీలకమైన పండుగ పౌర్ణమి రోజుల్లోనే పవన్ కళ్యాణ్ శ్రీ మురుగన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.. పూజల అనంతరం పవన్ కళ్యాణ్ ఆలయ పండితులు దైవిక మిశ్రమంగా పిలిచే తేనె, ఖర్జూరం, అరటిపండు, ఎండుద్రాక్ష, బెల్లం కలిపిన పంచమిర్ధం అందించారు. దానిని మహా ప్రసాదంగా ఉప ముఖ్యమంత్రి స్వీకరించారు. అనంతరం ఆలయ ఆవరణలోనే ఉన్న శివాలయంలో పూజలు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం వెలుపల పవన్ కళ్యాణ్‌మీడియాతో మాట్లాడుతూ పళని సుబ్రమణ్య స్వామి క్షేత్రం నుంచి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సులభంగా వచ్చేలా రవాణా సౌకర్యాలు కల్పించడం పై దృష్టి పెడతాం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియచేస్తాను. అలాగే క్యాబినెట్ దృష్టికి తీసుకు వెళ్తాను. ఇటీవల మహారాష్ట్రలో పర్యటించినప్పుడు కూడా అక్కడి నుంచి తిరుపతి రావడానికి ప్రత్యేక రైలు వేయాలని అక్కడి ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరారు. దీనిపై ఇప్పటికే కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లాను. అలాగే పళని నుంచి కూడా తిరుమలకు కూడా తగిన రవాణా సౌకర్యం కల్పించడం పైన దృష్టి పెడతాం. తమిళనాడులో ఉన్న ఆరు ప్రసిద్ధి సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలను దర్శించాలని తలంపుతో ఇక్కడికి వచ్చాను. ఇతర రాజకీయాల అంశాల మీద స్పందించేందుకు ఇది సమయం కాదు అన్నారు.

# యువతిపై యాసిడ్ దాడి

>> తెలుసుకొన్న గణేష్ శుక్రవారం ఉదయం ఆమె స్వగృహానికి వెళ్ళి ఇంటిలో ఒంటరిగా ఉన్న యువతిపై యాసిడ్ పోసి, కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. యువతి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకొన్నారు. అక్కడ నుంచి గణేష్ పారిపోయారు. వెంటనే ఆమె కుటుంబసభ్యులు యాసిడ్‌దాడిలో గాయపడ్డ యువతిని మదనపల్లెజిల్లా ఆసుపత్రికి తరలించారు. మొఖం ఎక్కువుగా కాలిపోవడంతో మెరుగైనవైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. విషయం తెలుసుకొన్న జిల్లా ఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి వెంకటాద్రి, మదనపల్లె డిఎస్‌పి కొండయ్య, సిఐలు, ఎస్ఐలు ఆసుపత్రి వద్దకు చేరుకొన్నారు.

**వాంగ్మూలాన్ని రికార్డు చేసిన న్యాయమూర్తి :** యాసిడ్ దాడిలో గాయపడి మదనపల్లె ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న యువతి వాంగ్మూల్లాన్ని మదనపల్లె కోర్టు న్యాయమూర్తి రికార్డు చేశారు.

**యాసిడ్ ఘటనపై ముఖ్యమంత్రి ఆరా :** యాసిడ్ దాడి జరిగిన విషయం తెలుసుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీసి యువతికి మెరుగైన వైద్యం అందించాలని అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. రాష్ట్ర హోంమంత్రి అనిత ఆమె కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితున్ని కఠినంగా శిక్షిస్తామని సూచించారు. మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఆసుపత్రి వద్ద కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాసిడ్‌దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, దాడికి గురైన మహిళకు ప్రభుత్వం అరపున అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. యాసిడ్ దాడులను సహించేది లేదని కేవలం 15నిమిషాల్లో నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

# వల్లభనేని వంశీకి 27దాకా రిమాండ్

>> అనంతరం రాత్రి 10.15 గంటల సమయంలో ఆయనను 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయాధికారి రామ్మోహన్ ముందు హాజరు పరిచారు. ఇదే కేసులో అరెస్టు చేసిన ఏ7, ఏ8 ఎలినేని శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ లక్ష్మీపతిలను కూడా కోర్టుకు తీసుకొచ్చారు. మరో నిందితుడు, వంశీ వ్యక్తిగత సహాయకుడు వీర్రాజు కోర్టుకు వచ్చి స్వయంగా లొంగిపోయారు. నిందితుల తరఫున మాజీ అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, తానికొండ చిరంజీవి పోలీసుల తరఫున సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేంద్రప్రసాద్, పీపీ సమీర వాదనలు వినిపించారు. రిమాండ్‌పై శుక్రవారం తెల్లవారు జాము వరకు ఆర్గుమెంట్స్ జరిగాయి.వల్లభనేని వంశీ నొటోరియస్ క్రిమినల్. ఆయనకు చాలా నేర చరిత్ర ఉంది. చట్టం, న్యాయం అంటే లెక్కే లేదు. ఆయనపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి అని పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనపై సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు వంశీ తదిరులపై కేసు నమోదైంది. ఫిర్యాదు వాపస్ తీసుకోవాల్సిందిగా అప్పటి నుంచే ఆయనపై ఒత్తిళ్లు వస్తున్నాయని సత్యవర్ధన్ సోదరుడు కిరణ్ స్పష్టం చేశారు. కేసు వాపసు తీసుకుంటే డబ్బులు ఇస్తామని... ఒప్పుకోకుంటే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. 'పెద్దవాళ్లతో ఎందుకు పెట్టుకుంటార్రు అని వజ్ర కుమార్ అనే వ్యక్తి చాలాసార్లు పరోక్షంగా హెచ్చరించారని... కొమ్మా కోటి, రామకృష్ణ, వీర్రాజు తదితరులు తన సోదరుడిని, తల్లిదండ్రులనూ బెదిరించారని కిరణ్ తెలిపారు. ఈనెల 10వ తేదీన తన సోద రుడిని బలవంతంగా కారులో తీసుకెళ్లారని ఫిర్యాదు చేశారు. కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సత్యవర్ధన్‌ను రక్షించాం. ఆయనను విశాఖ పట్నం నుంచి విజయవాడకు తీసుకు వచ్చాం.అని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. వంశీతోపాటు మిగిలిన ఇద్దరు నిందితులను 15 రోజులు రిమాండ్‌కు పంపించాలని కోరారు.ఆయన తరపున దాఖలైన బెయిల్ పిటిషన్లు తిరస్కరించారు.

## బెస్ట్ సిఎంలలో చంద్రబాబు..4

>> త్రి పార్థసారధి మీడియాకు తెలిపారు.ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ప్రతిష్టాత్మక ఓ జాతీయ పత్రిక నిర్వహించిన సర్వేలో చంద్రబాబు నాయుడు నాలుగో స్థానంలో నిలవడం మాకు గర్వకారణం. కేవలం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే ఐదో స్థానం నుంచి ఆయన నాలుగో స్థానానికి చేరుకోవడం సంక్షేమం కోసం ఆయన పడుతున్న శ్రమ, ప్రగతి సాధించడానికి పట్టుదలతో పనిచేస్తున్న తీరుకు నిదర్శనంగా నిలుస్తుంది.



శుక్రవారం బెంగళూరులో అంతర్జాతీయ మహిళాసదస్సును ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్మ్ము. చిత్రంలో రవిశంకర్

### వల్లభనేని వంశీపై కేసు
## పకడ్బందీగా డీల్ చేస్తున్నాం: విజయవాడ సిపి

**విజయవాడ ఫిబ్రవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసు కస్టడీకి తీసుకుంటామని విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వల్లభనేనిపై కేసులు చట్టప్రకారం నమోదయ్యాయన్నారు. ఫిర్యాదుదారులు పూర్తి సాక్ష్యాధారాలు అందించారన్నారు. ఆయనను అన్ని అంశాలపై పోలీసు కస్టడీకి తీసుకుని విచారిస్తామన్నారు. దీని కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ కేసులో మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేస్తాం. కేసుకు సంబంధించిన పూర్తి ఆధారలు మా వద్ద ఉన్నాయి. నేరం ఎలా జరిగిందనే దాని విషయంలో సాంకేతిక అంశాలపైనా దృష్టి పెట్టాం. టెక్నాలజీ నుంచి ఎవరూ తప్పించుకోలేరు. కేసును పకడ్బందీగా డీల్ చేస్తున్నాం అని సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వల్లభనేని వంశీని విజయవాడ పోలీసులు గురువారం తెల్లవారు జామున హైదరాబాద్‌లో నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ వ్యవహారంలో వంశీతోపాటు మరికొందరిపై విజయవాడలోని పటమట పోలీస్‌స్టేషన్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో వంశీని అరెస్ట్ చేసి విజయవాడ తీసుకొచ్చారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో నగరంలోని జిల్లా జైలుకు తరలించారు.

# ఇ-స్పోర్ట్స్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు

>> ర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.. ఈ మౌలిక సదుపాయాలు కేవలం క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, యువత అభివృద్ధి సమాజంతో అనుసంధానం చేస్తూ అవకాశాలను అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పట్టణాలు/నగరాలలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాలు లేవని, ఈ నేపథ్యంలో మంత్రి వర్యులు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కొన్ని ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాల స్థాపన కోసం ప్రతిపాదన బడ్జెట్ ను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి 280.9 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు కు సహకారం అందించాలని, రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటి లో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిల్లీలోనీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఏప్రిల్ నెలలో ఏపీలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని, రాయచోటిలో రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రత్యేకంగా కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇస్పోర్ట్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో స్థిరమైన ఇ స్పోర్ట్స్ వ్యవస్థను నెలకొల్పడానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి 255 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి కోరారు. తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఇస్పోర్ట్స్‌కు కేంద్రంగా చేయాలనే లక్ష్యంగా పని చేయడానికి వెసులుబాటు ఉంటుందని తెలిపారు. క్రీడల జాబితాలో ఇస్పోర్ట్స్ చేర్చబడిందని, ఇ స్పోర్ట్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందుతున్నాయని తెలిపారు.

## పీలేరులో యువతిపై దాడిని ఖండించిన సిఎం చంద్రబాబు
### నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశం

**విజయవాడ, ఫిబ్రవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం పేరంపల్లి గ్రామంలో యువతిపై కామోన్మాది యాసిడ్ దాడిని సీఎం చంద్రబాబు ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

**దోషులను కఠినంగా శిక్షిస్తాం: హోంమంత్రి అనిత** పేరంపల్లి గ్రామ యువతిపై కామోన్మాది యాసిడ్ దాడి ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిందితులను వదిలేదన్నారు. ఘటనకు పాల్పడిన యువకుడిపై కఠిన చర్యలుంటాయన్నారు. తాను బాధితు రాలిని కుటుంబానికి కలుసు కుంటానని వివ రించారు. బాధితురాలు కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## ప్రత్యేక రక్షణ చట్టం

>> వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 201419 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5భవనాల నిర్మాణాలను ప్రారం భించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరిం చారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్ల కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.11.53
ఉత్తర రా.1.38
వర్జ్యం : ఉ.7.05-8.51
దు.ఉ.6.43-8.17
శుభసమయం : ఉ.8.30-9.00
సా.5.40-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులు సకాలంలో పూర్తి.

**వృషభం :** గృహం, వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రయాణాలు.

**మిథునం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ఉద్యోగాలలో ప్రమోషనులు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. స్వల్పధనలాభం.

**సింహం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. వాహన సౌఖ్యం.

**కన్య :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆరోగ్యం జాగ్రత్త.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో స్వల్పమార్పులు చోటు చేసుకొంటాయి. ప్రముఖుల కలయిక.

**ధనుస్సు:** మీ ఆశలు నెరవేరే సూచనలు కనబడుట లేదు. జాగ్రత్తలు అవసరం.

**మకరం:** శ్రమపడ్డా ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

**కుంభం:** నూతన ప్రయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

15-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 14 పేజీలు: 10+4 వెల: 6.50

వల్లభనేని వంశీపై కేసు పకడ్బందీగా డీల్ చేస్తున్నాం: విజయవాడ సిపి 2లో

మహాకుంభమేళాకు ప్రత్యేక రైళ్లు 5లో

## వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

### పలు ద్వైపాక్షిక అంశాలపై ఉభయుల మధ్య సుదీర్ఘ చర్చ

### భారత్‌ను మిత్రదేశం అంటూనే వడ్డింపులకు వెనుకాడని ట్రంప్

### రక్షణరంగ కొనుగోళ్ల ఒప్పందంపై సంతకాలు

### భారత్‌కు 5వ తరం యుద్ధవిమానాల సరఫరాకు అమెరికా అంగీకారం



శుక్రవారం వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# బంధం పటిష్టం

## అమెరికాలో భారత్ ఫార్మారంగ విస్తరణకు

# పరస్పరం అంగీకారం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** భారత్ అమెరికాలమధ్య ద్వైపాక్షిక బంధాన్ని మరింతముందుకు తీసుకుపోవడంతోపాటు వాణిజ్యం, రక్షణరంగం, పెట్టుబడులు, ఇంధనం, సృజనాత్మకత, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై రెండుదేశాల అధినేతలు కీలక అవగాహనకు వచ్చినట్లు ఇరుదేశాల అదినేతలు ప్రకటించారు. శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో భేటీ అయిన తర్వాత ప్రధాని మోడీ, ట్రంప్ ఇరువురూ కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా కాంపాక్ట్ కార్యాచరణ అమలుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అయితే సుంకాలపరంగా మాత్రం ట్రంప్ వెనక్కి తగ్గలేదు. తమపై ఎక్కువ సుంకాలు విధించేదేశాలకు ప్రతిగా సుంకాలు విధిస్తామని, తక్కువ సుంకాలు విధించే దేశాలకు తక్కువగానే పరస్పర సుంకాలు విధించడం జరుగుతుందని చెప్పారు. దీనితో ఇపుడు ఇరుదేశాల్లో దిగుమతయ్యే ఉత్పత్తులపై అదనపు సుంకాలు పడేపరిస్థితి ఏర్పడింది. ఎంత మిత్రదేశం అయినప్పటికీ కూడా పరస్పర పన్నులపరంగా తగ్గేది లేదని ట్రంప్ సున్నితంగా తేల్చిచెప్పేసారు. మా మిత్రదేశం ఎలా స్పందిస్తే అదేరీతిలో స్పందిస్తామని, భారత్ అయినా మరే దేశం అయినా సరే మాపై తక్కువ సుంకాలు విధిస్తే మేంకూడా అలాగే కొనసాగుతామని, ఎంతశాతం పన్నులు వేస్తే మేం కూడా అంతే స్థాయి సుంకాలు విదిస్తామని ట్రంప్ స్పష్టంచేసారు. ఇపుడుమాముందు ఐరోపా కూటమి సమస్యాత్మకంగా ఉందని, కనీవినీఎరుగని స్థాయిలో సుంకాలు వేస్తున్నారని చాలా >>2

మోడీకి ట్రంప్ అపురూప కానుక 2లో



శుక్రవారం పళనిలో మురుగన్ స్వామి ఆలయంలో వేదపండితుల ఆశీస్సులు స్వీకరిస్తున్న పవన్

## పళని నుంచి తిరుమలకు

# రవాణా సౌకర్యం కల్పిస్తా

### పళని మురుగన్ సన్నిధిలో డి.సిఎం పవన్

### కొనసాగుతున్న ఆధ్యాత్మిక యాత్ర

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శనలో భాగంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల షష్ట షణ్ముఖ క్షేత్రాల పర్యటనలో శుక్రవారం పళనిలోని సుబ్రహ్మణ్యస్వామి దర్శనానికి విచ్చేశారు. జ్ఞానం సర్వసిరుల మూలం. విశ్వాన్ని చుట్టి వచ్చే విషయంలో తన సోదరుడు విఘ్నేశ్వరుడి చేతిలో ఓడి జ్ఞాన సంపన్నత కోసం ఆది దంపతుల >>2

## బిసి వర్గాల సంక్షేమానికి

# ప్రత్యేక రక్షణ చట్టం

### విద్యార్థుల హాస్టళ్లలో సమస్యలు తలెత్తకూడదు..

### బిసిలపై దాడులు చేస్తే శిక్షపడేలా చర్యలు

### అవసరమైతే మరిన్ని దోభీఘాట్లు

### సమీక్షలో సిఎం చంద్రబాబు



శుక్రవారం బిసి సంక్షేమంపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి సవిత, అధికారులు

**విజయవాడ,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక సంరక్షణ చట్టం తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించలేదని, రూ.18కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవవారం నాటికి పూర్తవ్వాలన్నారు. ఈ సమావేశంలో ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛార్జెస్‌కు సంబంధించి రూ.185.27కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29కోట్లు చెల్లించాలని ఆదేశించారు. హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్‌బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మ కూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు**

బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 201419 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బడ్జెట్‌లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తిచేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. వైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ >>2

## యువతిపై యాసిడ్ దాడి



యాసిడ్ దాడికి పాల్పడిన గణేష్ (ఫైల్)

### అన్నమయ్య జిల్లాలో దారుణఘటన

### పోలీసుల అదుపులో నిందితుడు

### ఘటనపై ముఖ్యమంత్రి ఆరా

**మదనపల్లె/గుర్రంకొండ, ఫిబ్రవరి 14 ప్రభాత వార్త :** ప్రేమికుల దినోత్సవం రోజు అన్నమయ్యజిల్లా గుర్రంకొండలో అమానుషం ఘటన చోటు చేసుకొంది. మదనపల్లెకు చెందిన యువకుడు గణేష్ గుర్రంకొండకు చెందిన యువతిపై యాసిడ్ దాడికి పాల్పడి కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌లు స్పందించి నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. యాసిడ్ దాడిలో గాయపడ్డ యువతి (23) మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందుతుంటే శుక్రవారం రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు పరామర్శించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు గుర్రంకొండ మండలం నడింఖండ్రిగ పంచాయితీ ప్యారంపల్లెకు చెందిన జనార్ధన్, రెడ్డమ్మ దంపతుల కుమార్తె (23) డిగ్రీ పూర్తి చేసి మదనపల్లెలో ఓ ప్రైవేటు బ్యూటీపార్లర్‌లో పని చేస్తోంది. ఆమెకు పీలేరుకు చెందిన యువకుడితో ఈనెల 7న వివాహ నిశ్చితార్థం చేశారు. ఏప్రిల్ 29న వివాహం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. అయితే మదనపల్లె పట్టణం అమ్మచెరువుమిట్టకు చెందిన టిడిపి నాయకులు ఎస్.మురళీ కుమారుడు గణేష్ తనను ప్రేమించాలంటూ ఆమె వెంట ఏడాదన్నరగా తిరుగుతున్నట్లు వెల్లడించారు. దీనికి ఆమె అంగీకరించలేదు. ఈ క్రమంలో ఆమెకు వివాహం నిశ్చయం అయ్యిందని >>2

# 'స్వచ్ఛాంధ్ర'వైపు కదులుదాం..

### స్కూళ్లు, ఆఫీసులు, పరిశ్రమలు, పని ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణ

### 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంక్‌లు: సిఎం చంద్రబాబు

**విజయవాడ. ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.ఏ కార్యక్రమానికైె లక్ష్యంపెట్టుకోవడమే కాదన్నారు.వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా ఈ నెలలో సోర్స్ రీసోర్స్ అనే అంశాన్ని థీమ్‌గా తీసుకున్నారు. మన మూలాలు మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశించే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు, బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో, ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని, పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థినుంచి నాయకుల >>2



# ఇ-స్పోర్ట్స్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు

### రాష్ట్రంలో కొత్తగా 'ఖేలో ఇండియా సెంటర్'

### కేంద్రమంత్రి మాండవీయతో రాష్ట్ర క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో అడుగులు వేస్తున్నామని మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.ఇప్పటికే అత్యుత్తమ నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వం హయంలో జరిగాయన్నారు. రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా,యవజన,క్రీడా శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్రమంత్రి మాండవీయను కలిసి పూల బొకేతో సత్కరించారు. యువతకు కావాల్సిన మోలిక సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని కోరారు.

రాష్ట్రంలో క్రీడా సముదాయం ఏర్పాటు ద్వారా, 'మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్ బాల్ ఫీల్డ్, స్విమ్మింగ్ పూల్' వంటి సౌక >>2



# వల్లభనేని వంశీకి 27దాకా రిమాండ్

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌కు విజయవాడ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు కిడ్నాప్ కేసుపై 14 రోజులు రిమాండ్ విధించింది. దీంతో వంశీని పోలీసులు విజయవాడ హనుమాన్ పేటలోని జిల్లా కారాగారానికి తరలించారు. జిల్లా కారాగారంలో 14 రోజుల పాటు ఈనె ల 27 వరకురిమాండ్ ఖైదీగా ఉండనున్నారు. రిమాండ్‌ఖైదీగా నెంబర్ కేటాయించి అధికారులు జైలు గదిలోకి పంపారు. జైలుకు వచ్చే ముందు సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో పోలీసులు వంశీ వేలి ముద్రలు, ఐరిష్ తీసుకున్నారు. బెదిరింపులు, కిడ్నాప్ కేసులో వంశీ అరెస్టు కోసం అదనపు డీసీపీ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విజయవాడ నుంచి బుధవారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లింది. వీరు గురువారం ఉదయం 6.30 గంటలకు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. గచ్చిబౌలి మైహోం భుజాలో నివసిస్తున్న వల్లభనేని వంశీని అరెస్టు చేయాల్సి ఉందని, తమకు ఎస్కార్ట్ ఇవ్వాలని కోరారు. కేసు వివరాలను వారికి తెలిపారు. దీంతో రాయదుర్గం ఠాణా నుంచి ఒక ఎస్ఐతోపాటు మరో ఐదుగురు పోలీసులు విజయవాడ పోలీసులకు తోడుగా వచ్చారు. నేరుగా... మైహోమ్ భూజా డి బ్లాక్‌లో 11వ అంతస్తులో ఉంటున్న వంశీ ఫ్లాట్ వద్దకు చేరుకున్నారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించారనే ఆరోపణలతో మీపై పటమట పోలీసు స్టేషన్‌లో భారత న్యాయ సంహితలోని సెక్షన్లు 140 (1), 308, 351(3), రెడ్‌విత్3(5)తోపాటు సెక్షన్ 3(2) ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదైంది. క్రైమ్ నంబర్ 86/2025 కేసులో మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం అంటూ వంశీకి నోటీసు ఇచ్చారు. దాన్ని చదివిన తర్వాత పోలీసులతో వంశీ కొద్దిసేపు వాదనకు దిగారు. ఆ తర్వాత ఎక్కువ హడావుడి చేయకుండానే పోలీసుల వెంట వచ్చేందుకు అంగీకరించారు. గురువారం ఉదయం 7 గంటలకల్లా వంశీ అరెస్టు ప్రక్రియ ముగిసింది. మధ్యాహ్నం 12.40 గంటలకు భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ వంశీని మరో వాహనంలోకి మార్చారు. ఆయనను పటమట పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తారని కొంతసేపు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు తీసుకెళ్తారని మరికొంతసేపు ప్రచారం జరిగింది. అయితే..అనుహ్యాంగా వంశీని మధ్యాహ్నం 1.10 గంటలకు కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.

కృష్ణలంక పోలీసు స్టేషన్‌లో వంశీని నలుగురు అధికారులు ఎనిమిది గంటలపాటు సుదీర్ఘంగా విచారించారు. సత్యవర్ధన్ జోలికి ఎందుకు వెళ్లారు? అతడిని ఎలా ట్రాప్‌చేశారు? అంటూ పలు కోణాల్లో ప్రశ్నలు సంధించారు. వాటన్నింటికీ తెలియదు..తెలియదు అని ఆయన సమాధానం ఇచ్చినట్టుగా తెలుస్తోంది. అనంతరం రాత్రి 9.15 గంటలకు వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు ముగిసిన >>2



## బెస్ట్ సిఎంలలో 4 చంద్రబాబు..

### మంత్రి కె.పార్థసారథి

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు నాలుగవ స్థానంలో నిలిచారని ఏపీ సమాచార పౌరసంబంధాల మం >>2

> కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనపడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.
>
> -కె.స్టాన్‌స్లావిస్కి

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే


మాదక ద్రవ్యాల వ్యసనం వినాశానికి దారితీస్తుందని దానిని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు చెప్తున్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైయేళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాలసంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులోవారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతున్నారు. అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడంలేదు. ఇక్కడా అక్కడా అని కాదు. దేశమంతా విస్తరిస్తున్నది. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారం ఒక సవాలుగా మారిపోయింది. మాదకద్రవ్యాల ముఠా ప్రమాదకరంగా తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదకద్రవ్యాల అక్రమరవాణా వ్యాపారం లక్షల కోట్లల్లోకి చేరిందని అనధికార వర్గాలు చెబుతున్నాయి. ఇది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్ ఇతర గల్ఫ్‌దేశాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. భారత్‌లో కూడా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా లేదు. నార్కోటిక్ నియంత్రణ బ్యూరో పోలీసులు కలిపి గత యేడాది దాదాపు పదిహేడువేల కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను పట్టుకున్నాయి. భారతదేశ చరిత్రలో ఇదోక రికార్డు అనికేంద్ర హోంమంత్రి ఇటీవల బహిరంగంగానే ప్రకటించారు. 2004-14 మధ్య కాలంలో దేశీయంగా మూడు లక్షల అరవైమూడువేల కిలోల మత్తుమందు పట్టుకోగా 2014-24 మధ్య పదేళ్ల కాలంలో అది ఇరవైనాలుగు లక్షల కిలోలకు పెరిగిందని హోంమంత్రి వెల్లడించారు. కానీ పోలీసులకు, నార్కోటిక్ విభాగానికి పట్టుబడుతున్నది, వినియోగం అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. భారతదేశాన్ని 2047 నాటికల్లా మత్తుపదార్థాలరహితంగా మార్చడానికి అందరూ కృషి చేయాల్సిఉందని కేంద్ర పెద్దల లక్ష్యం కనుచూపుమేరలో నెరవేరే అవకాశాలు కన్పించడం లేదు. ఆన్‌లైన్ నిపుణులు, క్రిప్టోకరెన్సీ, చివరకు డ్రోన్ల ద్వారా, డార్క్ నెట్ ఉపయోగించి వీటి రవాణా పెంచుకుపోతున్నారు. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, అఫ్ఘాన్, టర్కీ దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. దేశంలో ప్రతి ఇరవై మందిలో ఒకరు ఆల్కాహాల్, ప్రతి నలభైమందిలో ఒకరు ఈ మత్తుపదార్థాలకు అలవాటుపడుతున్నారని అనేక అనర్థాలకు దారితీస్తున్నట్లు అధ్యయనాలు వివరిస్తున్నాయి. ఇవి మెదడు, గుండె, జీర్ణాశయం, కాలేయం వంటి శరీరభాగాలపై ప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులవుతున్నారు. అన్నింటికంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనంచేసుకుంటున్న యువత భారీగానే ఉన్నట్లు చెప్తున్నారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, కజికిస్థాన్ లాంటి దేశాల్లో నిషేధిత మందులను దాదాపు ముప్పైకోట్ల మంది వాడుతున్నట్లు అంచనా. ఇక థాయిలాండ్, కాంబోడియా, మయన్మార్, మాఫియా రాజ్యాత్రయంగా రూపాంతరం చెందాయి. ఆ దేశాల నుంచి అనేక రహస్యమార్గాల ద్వారా బంగ్లాదేశ్ చేరుకొని అక్కడ నుండి సరిహద్దులు దాటి భారత్‌లోకి చేరవేస్తున్నారు. నగరాల శివారులలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. పట్టణాలు, నగరాల్లోని పిల్లలను మాదక ద్రవ్యాల మాఫియా ముఠాలు లక్ష్యంగా చేసుకొని వాళ్లను ఒకవ్యూహం ప్రకారం ఉచ్చులోకి దించడంద్వారా వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నది. సూట్‌కేసులు, బ్యాగులు, కొరియర్ ప్యాకేజీలు, చివరకు ప్రయాణీకుల కడుపుల్లో దాచుకున్న ప్లాస్టిక్ సంచుల ద్వారా రవాణా చేయడానికి కూడా తెగబడుతున్నారు. ఇటీవల కాలంలో నిఘాను తప్పించుకోవడానికి బొగ్గుపొడి, ఐరన్ ఆక్సైడ్ తదితరాలు కలిపి నల్లకుకేన్ రవాణా చేయడం కూడా ఎక్కువైంది. గత డిసెంబరులో అండమాన్ దీవులకు సమీపంలో ఒక చేపల పడవ నుంచి భారత్ కోస్ట్‌గార్డు సిబ్బంది ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా విలువైన ఐదున్నర టన్నుల మెథామ్ ఫైటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ పోర్‌బందర్ సమీపంలో ఒక నౌక నుంచి ఏడువందల కిలోల మెథామ్ ఫైటమైన్ స్వాధీనం చేసుకున్నారు. ఇంత ప్రమాద కరంగా విస్తరిస్తున్న ఈ మాదకద్రవ్యాలను, రవాణాను, వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. దాడులు చేసి పట్టుకోవడమో, ఆకస్మిక తనిఖీల్లో బయటపడినప్పుడు కేసులుపెట్టి చేతులు దులుపు కుంటున్నారు. కేసుల్లో శిక్షలుపడినవారు జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ముఖ్యంగా నైజీరియన్లు పెద్దఎత్తున పట్టుబడుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నా పెద్ద ఎత్తున అరెస్టులు చేస్తున్నా ఈవ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఇందులో కొందరు సినీప్రముఖుల ప్రమేయం ఉన్నట్లు కూడా వార్తలువచ్చాయి. ఏదిఏమైనా యువత భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈమాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపినిర్మూలించాల్సిన సమయమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు, అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.

> ఓ మర్రిగింజ మహావృక్షమైనట్టే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలు ఇస్తుంది.



డ్రాయిడెన్

> ఉత్తముల్ని గౌరవించడం, సేవకుల్ని దయతల్చడం, శత్రువుల్ని క్షమించడం అభివృద్ధికి ఆధారాలు.



జీన్ ఫ్రాగనార్డ్

# నేర చరితులను తిరస్కరించలేమా?

**తాము చేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయనే అనుమానంతో, పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి, నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటకలిపిన కొన్ని పార్టీలకు చెందిన కొందరు నేతల అరాచకాలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగా నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలేకాదు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు, మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన తరుణమిది. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించలేకపోతే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లుగా నేర చరితులదే రాజ్యమవుతుంది. అరాచకం ప్రబలిపోతుంది.**

దామెర్ల సాయిబాబ

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు, కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకొని దేశప్రజలకు దిశ, దశ నిర్దేశించాల్సిన ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ఏనాటి నుంచో ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. దేశ అత్యున్నత న్యాయస్థానం మొన్న సోమవారం నాడు మరొకసారి ఈ విషయంలో ఆవేదన వ్యక్తంచేసింది. దేశ రాజకీయాలు నేరమయమైపోతున్నాయని, ఇది దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య అని వ్యాఖ్యానించింది. ప్రధానంగా క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వ్యక్తులు తిరిగి పార్లమెంటు, శాసన సభల్లోకి ప్రవేశిస్తుండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. నేరచరిత ఉన్న నేతలు పార్టీలు నడపకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపైఉందని స్పష్టం చేసింది. గత ప్రజాప్రతినిధులపై ఉన్న క్రిమినలను త్వరగా విచారించడంతోపాటు న్యాయస్థానాల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి జీవితకాలం నిషేధం విధించాలని న్యాయవ్యాధి అశ్వనీ ఉపాధ్యాయ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యంపై జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారించింది. ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని ఎనిమిది, తొమ్మిది సెక్షన్ల చెల్లుబాటుపై పిటిషనర్ వ్యక్తం చేసిన అభ్యంతరాలపై మూడువారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు కొన్ని కీలక ప్రశ్నలు సంధించారు. ఒకసారి దోషిగా తేలిన తర్వాతదాన్ని హైకోర్టు కూడా నిర్ధారించిన పిదప తిరిగి పార్లమెంటుకు, శాసనసభకు, రాజకీయ నేతలు ఎలా వస్తారనేది ప్రశ్నించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతి కేసుల్లో కానీ, విశ్వాస ఘాతకుడి కేసులో దోషిగా తేలితే సర్వీసులో కొనసాగడానికి పనికిరాడు, కానీ అతను మంత్రిగా కొనసాగవచ్చు అంటూ వ్యాఖ్యానించింది. ఇప్పుడే కాదు ఐదేళ్ల క్రితం కూడా సుప్రీంకోర్టు నేరమయ రాజకీయాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శక సూత్రాలు కూడా జారీ చేసింది. భారత దేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టంతెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీంకోర్టు ఆనాడే వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హత వేటు వేయాలని పబ్లిక్ ఇంట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ, మరొక బిజెపి నాయకుడు తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ఆనాడే ఈవ్యాఖ్యలుచేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్త చట్టం కోసం భారత ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారని ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగ బద్ధమైన పాలనలో జీవించాలన్న ఆకాంక్షను సమాజం వ్యక్తం చేస్తున్నదని ఐదుగురు సభ్యులతోకూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయాలు నేరమయం కావడం ప్రజాస్వామ్య వెన్నులో వణుకు పుట్టిస్తుందని, రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తున్నదని, చివరకు ప్రభుత్వమూలాలపై కూడా దాడి చేస్తున్నదని, నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్టవేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం, అన్నింటికంటే గొప్ప శక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందంటూ ఈ విషయంలో చట్టంచేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలు కూడా

## ఒక్క మాట

సుప్రీం జారీచేసింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సమర్పించే దరఖాస్తుల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసు వివరాలను పేర్కొనడమే కాక ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించింది. అయినా పరిస్థితుల్లో పెద్దగా మార్పు కన్పించడం లేదు. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారు కేసుల విచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులుగానే కొనసాగుతున్నారు. ప్రజాస్వామ్యవాదులు దీన్ని అడ్డుకొనేందుకుఎన్ని ప్రయత్నాలు చేసినా, న్యాయస్థానాలు మరెన్నిసార్లు మందలించినా రాజకీయాల్లో నేరచరితులు రానురాను పెరిగిపోతున్నారు. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాల నుండి నేరచరితులను దూరంచేయాలనే నినాదం చాలాకాలంగా వినిపిస్తున్నది. 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టుకోవడానికి ప్రజలు ఏమనుకుంటారో ననే జంకు, భయం ఆనాటి నేతల్లోఉండేది. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. నేరచరితులను నేరుగా రాజకీయాల్లోకి దింపే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇది ఎంతోకాలంగా గౌరవప్రదంగారాజకీయమే జీవనంగా సాగించే కొందరునేతలకు మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలు తెంచుకుంటూ బయటపడుతున్నది. నేరచరితులను దూరం పెట్టాలనే విషయంలో గతంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒక దశలో ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు వివిధరాజకీయ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను బయటపెట్టాయి. కానీఆయా పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. అప్పట్లోనేఒకసారి ఈ విషయం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారారాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమపార్టీ నిర్ణయించినట్లు బహిరంగంగానే ప్రకటించారు. ఆతర్వాత ఆదిలాబాద్ జిల్లాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారుకదా, అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నకు ఎన్టీఆర్ స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్నివజ్రంతోనే కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాల'ని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునోకాదో కానీ తమ పార్టీ తరపున పోటీ చేసేవారిలో కొందరు దుష్టులున్నారని ఎన్టీఆర్ తేల్చేశారు. ఇది ఆయన చుట్టూ వేదికమీద ఉన్న ఆనాటి కొందరు తెలుగుదేశం నేతలకు కొంతఇబ్బంది కలిగించింది. కానీ వాస్తవంగా చూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికి నూరుపాళ్ల నిజం. ఇలా ఒకరినిచూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు. నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతున్నదే తప్ప రాజకీయాల్లోకి వారిని రానీయకుండా నిరోధించలేకపోతున్నారు. కులం, డబ్బుతోపాటు నేరచరిత కలిగిన అభ్యర్థిత్వాలు పార్టీలు పరిశీలనలోకి తీసుకుంటున్నాయి. అలాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీలోకి స్వాగతం పలుకుతున్న సందర్భాలు కూడా లేకపోలేదు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బును తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ప్రజాస్వామాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలు సామాన్య కార్యకర్తలనే కాకుండా ఆదర్శవిధానాలు, నీతినిజాయితీలకు కూడా దూరంగా నెట్టబడుతున్నాయి. గెలుపుగుర్రాల కోసం పార్టీలు కూడా అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా మరెన్ని తప్పులకు పాల్పడైనా విజయం దక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుష్టసంప్రదాయానికి రాజకీయం దిగజారింది. తాము చేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి, నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటకలిపిన కొన్ని పార్టీలకు చెందిన కొందరు నేతల అరాచకాలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగా నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలే కాదు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు, మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన తరుణమిది. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించలేకపోతే ప్రజాస్వామ్యఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లుగా నేర చరితులదే రాజ్యమవుతుంది. అరాచకం ప్రబలిపోతుంది. ●

# అణుశక్తిని పెంచుకునే దిశగా ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

డొనాల్డ్ ట్రంప్ అధికారం స్వీకరించిన తరువాత ప్రపంచ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మెక్సికొ, కెనడా దేశాలపై సుంకాలు విధించడం, పనామా కాలువను స్వాధీనం చేసుకోవడం ఒక ఎత్తు అయితే మరోవైపు తమకు దక్షిణ కొరియా, జపాన్, అమెరికాలతో ముప్పు ఉందని, తమ దేశ భద్రతకు, సార్వభౌమాత్వాన్ని రక్షించుకొనుటకు మా అణుశక్తిని బలోపేతం చేసుకుంటామని కిమ్ తేల్చి చెప్పారు. ఆసియా దేశాలైనా జపాన్, దక్షిణ కొరియాలతో అమెరికా త్రైపాక్షిక సంబంధాలు కలిగి ఉండటం కిమ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఇది చాలా ప్రమాదకరమని, దక్షిణ కొరియాతో మాకు సంబంధాలు అంతంతమాత్రమేనని, దాడికి ప్రతి దాడి ఉంటుందని అందు నిమిత్తమే దశల వారీగా మా అణుశక్తిని బలోపేతం చేస్తామని కొరియన్ పీపుల్స్ ఆర్మీలో ప్రకటించారు. తమ సైనికులు రష్యాకు బాసటగా నిలుస్తున్నారని, రష్యా తన భద్రతను కాపాడుకోవటానికి శక్తి యుతంగా పోరాడుతుందని దాదాపు మూడు సంవత్సరాల నుంచి ఈ యుద్ధం ఎడతెరిపిలేకుండా కొనసాగుతోందని, ఉక్రైన్‌కు అమెరికా, దాని మిత్రదేశాలు ఆయుధాలు చేరవేయటమే ప్రధాన కారణం. అందుకు మేము కూడా ఇతోధికంగా రష్యాకు సహాయ పడవలసి వచ్చిందని కిమ్ చెప్పడం గమనార్హం. ఒక్క రోజులో యుద్ధాన్ని ముగిస్తాను అన్న వ్యక్తి ఆ దిశలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ట్రంప్ దృష్టి అంతా దేశాలపై సుంకాలు విధించటం, అమెరికాలో అక్రమ వలసలు వచ్చిన వారి



పైనే ఉంది. ముందు రష్యా, ఉక్రైన్ యుద్ధం ఆగాలి అందుకు ట్రంప్ చర్యలు తీసుకోవాలి. ఉత్తర కొరియాతో సంబంధాలు మెరుగుపరచుకోవాలి. అమెరికా వల్లనే మా ఆయుధ సామాగ్రిని పెంచుకోవాలనే, మేము అణుశక్తిని ధృడతరం చేస్తాం. ఇందుకు ఎవరికీ భయపడం. అణు నిరోధక సంధి (కంప్రెహెన్సివ్ టెస్ట్ బ్యాన్ ట్రీటి )అమలులో ఉన్నా మా దేశ రక్షణ కొసం మేము అణుధార్మిక శక్తిని వీడం అన్న దిశలో ఉత్తరకొరియా ఉంది. ఇటీవలే పలు డ్రోన్లు కూడా ఉత్తరకొరియా ప్రదర్శించింది. దానికి జడిసే దక్షిణ కొరియా అమెరికాతో స్నేహ హస్తం చాపింది అని భోగట్టా. దానితో పాటు జపాన్ కూడా చేయి కలపడంతో ఉత్తర కొరియా అప్రమత్తమైంది. ఆసియా దేశాలతోఅమెరికా చేయి కలపడం ఉత్తర కొరియాకు సహించడంలేదు. దేశాలు అణుశక్తిని కలిగి ఉండటం మాములే. అయితే మితి మీరి అణు ప్రయోగాలు కలిగి ఉండటం ప్రమాదకరమే. సఖ్యత, అభివృద్ధి, సుస్థిరత మా అభిమతం అని అమెరికా, జపాన్, దక్షిణ కొరియా ప్రకటించాయి. అందు నిమిత్తమే మూడు దేశాల కలయుక. మరి ఉత్తర కొరియా ఎందుకు జడుసుకుంటుందో, ఎందుకు అణుశక్తిని బలోపేతం చేయాలి అనుకుంటుందో అంతు పట్టని విషయం. ప్రపంచంలో అన్ని దేశాలు స్నేహ వాతావరణం కలిగి ఉండాలి. దేశాలపై ఆంక్షలు ఉండరాదు, బెదరింపు ధోరణి పనికి రాదు. సహాయ, సహకారాలతో, ఉద్రిక్తతలు వదిలి అభివృద్ధి, ప్రగతి పథంలో దేశాలు పయనించాలని, ఆ దిశ లోనే నేతలు తమ పాలన సాగిస్తారని ఆశిద్దాం. ●

# సిఎం రాజీనామాతో మంటలు తగ్గేనా?



ఎన్.సీతారామయ్య

మణిపూర్‌లో మైతేయిలు, కుకీల మధ్య సోదరభావం రావాలి అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి. దాదాపు రెండేళ్లనాడు హత్యలూ, అత్యాచారాలూ, గృహదహనాలతో అట్టుడికి ప్రపంచవ్యాప్తంగా మన దేశ పరువు ప్రతిష్ఠలను మంటగలిపిన ఆ రాష్ట్రం 650 రోజులైనా ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. రెండేళ్లుగా భయభ్రాంతులతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న ఆ రాష్ట్ర ప్రజల జీవితంలో ఈ పరిణామం ఇప్పటికిప్పుడు ఎలాంటి మార్పునూ తీసుకురాకపోవచ్చు. శాంతిభద్రతలు ఇప్పటికిప్పుడు గాడిన పడకపోవచ్చుకానీ, హింసాయుత వాతావరణం నెలకొన్నచోట ఓ శాంతి సుమం విచ్చుకునేందుకు దోహదపడవచ్చు. 2023 మే 3న రాష్ట్రంలో ప్రధాన తెగలైన మెయితీలకూ, కుకీలకూ మధ్య రాజుకున్న ఘర్షణలు చూస్తుండగానే కార్చిచ్చులా వ్యాపించగా అధికారిక లెక్కల ప్రకారమే 260 మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మంది ఇప్పటికీ తమ స్వస్థలాలకు వెళ్లలేక సహాయ శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. భద్రతా బలగాల పహారా కొనసాగుతున్నా మెయితీలు, కుకీలు ఒకరి ప్రాబల్య ప్రాంతాల్లోకి మరొకరు ప్రవేశించే సాహసం చేయటం లేదు. అందువల్ల నిరుపేదల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింది. మణిపూర్ హింసాకాండ సాధారణమైనది కాదు. అనేకచోట్ల మహిళలను వివస్త్రలను చేసి, వారిపై అత్యాచారాలకు పాల్పడిన ఉదంతాలు దిగ్భ్రాంతికి గురిచేశాయి. దేశానికి బలమైన రాజ్యాంగం ఉన్నా మణిపూర్లో కొనసాగుతున్న దారుణ హింసను అన్ని వ్యవస్థలూ చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయాయి. అది మన దేశంలో అంతర్భాగమని, అక్కడి ప్రజలు కూడా ఈ దేశ పౌరులేనని గుర్తించనట్టే ప్రవర్తించాయి. గవర్నర్ మొదలుకొని న్యాయవ్యవస్థ వరకూ అందరికందరూ మౌనంగా మిగిలారు. ఇలాంటి సమయాల్లో జోక్యం చేసుకోవాల్సిన కేంద్రం తన కర్తవ్యాన్ని మరిచింది. పోలీసు స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి తుపాకులు, మందుగుండు ఎత్తుకుపోయిన ఉదంతాలు కోకొల్లలు. రాష్ట్రంలోని రెండు జాతుల వారు కలహించుకుంటున్నప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారు ఒక వర్గాన్ని వెనకేసుకొస్తే ఎంతటి విపత్కర పరిస్థితి ఎదురవుతుందో మణిపూర్లో స్పష్టంగా రుజువైంది. ఆ రాష్ట్రంలో సాయుధదళాల ప్రత్యేక అధికారాల చట్టం అమలును ఉపసంహరించిన తరవాత మెయితీలు మరీ రెచ్చిపోయారు. మెయితీ దళాలు వాహనాలను కూడా వినియోగించడం ప్రభుత్వ పెద్దల ఆశీస్సులకు నిదర్శనం. ఇది అరాచకాన్ని ప్రోత్సహించడమే. రాష్ట్రంలోని కుకీల మీద కక్షకట్టినట్టు ప్రవర్తించడమే. సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్న టేపుల్లో బీరేన్ గొంతు93శాతం సరిపోలిందని ట్రూత్ ల్యాబ్స్ నిర్ధారించిన ఐదురోజుల్లోనే ఆయన




తప్పుకున్నారు. అది ప్రైవేటు సంస్థ కనుక, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ (సిఎఫ్ఎస్ఎల్)లో పరీక్షచేయించాలని సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు చెప్పుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరి కాస్తంత సమయం సంపాదించి పెట్టారు. కానీ, జస్టిస్ ఖన్నా ఇచ్చింది మూడువారాలగడువే కనుక, సదరు ప్రభుత్వ సంస్థనుంచి ఇందుకు పూర్తివిరుద్ధమైన నివేదిక వస్తే తప్ప సుప్రీంకోర్టు నుంచి బీరేన్‌ను కాపాడటం అసాధ్యం. ఆయన ఆదివాసీవ్యతిరేక, మైతీ అనుకూల వైఖరులు, విధానాలు పూర్తిగా ఆయన సొంతంకాదని, ఢిల్లీపెద్దల రక్షణల మధ్య ఆయన చెలరేగిపోయారని అందరికీ తెలుసు. పోలీసుల సహకారంతో, వారు అందించిన, వారినుంచి దోచుకున్న ఆయుధాలతో వారి వాహనాల్లోనే ప్రయాణిస్తూ మైతీ మిలిటెంట్ గ్రూపులు కుకీలపై అఘాయిత్యాలకు పాల్పడ్డాయన్న ఆరోపణలను ఈ ఆడియో టేపులు నిజమని నిర్ధారిస్తున్న నేపథ్యంలో, రేపు సర్వోన్నత న్యాయస్థానంలో బీరేన్ ఇరుక్కోవడం ఖాయం. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు, కమిటీలకు ఈ టేపులు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో, కుకీ హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ (కోహుర్) సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సివచ్చింది. మణిపూర్‌లో 21 నెలలుగా జరుగుతున్నదేమిటో ఈ టేపులు తేల్చేశాయి. బీరేన్ తప్పుకోవాలని ఆదివాసీ తెగలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నందున, ఇప్పుడు వాళ్లు కాస్తంత శాంతపడవచ్చు. కనీసం ఇప్పుడైనా అందరూ కదిలి క్షతగాత్రంగా మిగిలిన మణిపూర్లో ఉపశమన చర్యలు తీసుకుంటారా? మాయమైన మనుషులు, ధ్వంసమైన ఇళ్లు, ఛిద్రమైన బతుకులు, మానప్రాణాలు తీసే మృగాళ్లు, జీవికకోల్పోయి ఎలా బతకాలో తెలియక కుమిలిపోతున్న కుటుంబాలు మణిపూర్ వర్తమాన ముఖచిత్రం ఇది. అందుకే ఆయుధాలు సమకూర్చుకుని అధికారంలో ఉన్నవారి అండదండలతో ఇన్నాళ్లనుంచీ రెచ్చిపోతున్న ముఠాల ఆటకట్టించటం తక్షణావసరం. వారూ వీరూ తేడా లేకుండా ప్రతీ మిలిటెంట్ గ్రూపునుంచీ ఆయుధాల స్వాధీనం జరగాలి. గాలివార్తలకు గ్రామాలు తగలబడుతూ, అనుమానాలు, భయాల మధ్య పరస్పర అవిశ్వాసంతో ఎవరికివారుగా ఉంటున్న అన్ని తెగలూ, జాతులూ సొంతిళ్లకు చేరి, సయోధ్యతో జీవించగలగాలి. ఇప్పుడు ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది కీలకమైన ప్రశ్న. ముఖ్యమంత్రి పదవిని చేపట్టేవారెవరైనా ప్రస్తుత సంక్షోభానికి చరమగీతం పాడగలిగే సత్తా ఉన్న నాయకుడై ఉండాలి. అల్లర్లకు కారణమైన ప్రధానవర్గాల నేతలను చర్చలకు రప్పించడమే కాదు, రాజకీయ నేతలు, ప్రభుత్వాధికారులతోపాటు పౌరహక్కుల నేతలకూ చర్చలలో ప్రాతినిధ్యం కల్పించడం ముఖ్యం. అంతకంటే ముందు, ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ల నుంచి అపహరించిన, అక్రమంగా కూడగట్టుకున్న ఆయుధాలన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. మైతీలు, కుకీలమధ్య సోదరభావం పాదుగొని, ఇకపై కలసిమెలిసి జీవించేందుకు అవసరమైన చర్యలు చేపడితే, నిరాశ్రయులైన ప్రజలు ధైర్యంగా స్వస్థలాలకు చేరుకోగలుగుతారు. మణిపూర్‌లో శాంతిసుమాలు విరబూసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి. సంక్షుభిత మణిపూర్ మళ్లీచిగురిస్తుంది. బీరేన్ కారణంగా నిలువుగా చీలిపోయిన సమాజం ఒక్కటికావాలి. ●

# ప్రజావాక్కు



### నేటి ఉచితాలు రేపు డిమాండ్లు

ఎన్నికలవాగ్దానాలలో ఉచితాలనుప్రవేశపెట్టి ఓట్లు దండుకోవడం అన్ని పార్టీలకు ఆనవాయితీగా మారిపోయింది. తరువాతి ఎన్నికలలో మరిన్ని ఎక్కువ ఉచితాలను ఇస్తే తప్ప ఓట్లుపడవు. అప్పట్లో ఎవరో కోర్టుకెక్కితే ఉచితాలు మా పరిధిలోకి రావనిచెప్పింది. ఇంట్లో కూర్చుంటే డబ్బు వట్టి పుణ్యాన వచ్చి పడుతుంటే పనులకెవరు వెడతారు. వెళ్ళినా గతంలోయిచ్చే దానిమీద మూడింతలు అడుగుతున్నారు. సోమరులను తయారు చేయడానికే ఉచితాలు అని కోర్టులే అంటున్నాయి. రాష్ట్ర ఖజానాను ఉచితాలు ఖాళీ చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఉపాధి కల్పన చేయలేకపోతున్నాయి. దేశం మొత్తం మీద రాష్ట్రపతి పాలన ఒక ఏడాదిపాటు విధించి ఉచితాలను పూర్తిగా ఉపసంహరించాలి. పనిచేసే ఒపిక ఉన్న వారందరికి వయసుతో నిమిత్తం లేకుండా ఏదోఒక ఉద్యోగం చూపించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### రాజీనామానే సరైన పరిష్కారం

ముఖ్యమంత్రి బెరెన్ రాజీనామాతో మణిపూర్ మంటలు ఇకనైనా చల్లారుతాయ్ అనిపిస్తుంది. అయితే ఒక వ్యక్తి రాజీనామాతో అంత మారిపోతుంది. ముఖ్యమంత్రి స్థానంలోని వ్యక్తేసమాజం నిలువునా చిలడానికి కారణమైనప్పుడు వెనుక కేంద్రంఅండదండలు ఉన్నప్పుడు స్పీకర్ స్థానంలోని వ్యక్తి సహా సొంతపార్టీ నేతలే వెనుకఅడుగు వేసిన నేపథ్యం రాజకీయం బయట పడుతుందని లేదా బజారున పడుతుందని భావించిన అధిష్టానం ఇకనైనా బీరేన్ను తప్పించాలి.

-భారత అవినాష్, జనగామ

### పూర్తి రోజు కాంప్లెక్స్‌లను నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రతినెలా మూడవశనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు పాఠశాల విద్యా శాఖ ప్రకటించింది. అయితే ఆ రోజు మెడికల్ లీవ్ తప్ప ఎటువంటి సెలవులు ఉపాధ్యాయులు వినియోగించుకోరాదని నిబంధన విధించడం సరికాదు. సెలవులు అవసరమైన ఉపాధ్యాయులు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలి. అదే విధంగా ఉదయం పాఠశాల పూర్తి చేసి మధ్యాహ్నం పిల్లలకు భోజనాలు పెట్టించిన తర్వాత ఒంటి గంట లోపల క్లస్టర్ కు హాజరు కావాలని చెబుతున్నారు. కానీ ఇది సాధ్యం కాని పని.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### కృత్రిమ మేధోవిప్లవం

రానున్న కాలం కృత్రిమమేధదే. ప్రపంచాన్ని పాలించబోతోంది. అందుకు తగ్గట్టుగా సన్నద్ధత చూపని దేశం వెనకబడక తప్పదు. అదే సమయంలో దాన్ని విశ్వమానవ శ్రేయస్సుకి పూర్తిగా ఉపయోగపడేలా జాగ్రత్తవహించాలి. అందులో భాగంగా ఏభైకి పైగా దేశాలు కలిసి ఒక సదస్సు ఫ్రాన్స్‌లో నిర్వహించాయి. అందులో ముఖ్య భూమిక భారత్ తీసుకుంది. రెండో సమావేశం భారత్‌లో జరపబోతున్నట్లు ప్రకటించింది. ఎందుకీ సన్నద్ధత అంటే కృత్రిమమేధ సంబంధిత విజ్ఞానం ఏ ఒక్కరి దగ్గరో పోగుపడి వారి స్వార్థానికే ఉపయోగపడేలా కాకుండా అందరికీ అందడానికి. మేలైన పరిశోధనలు జరిగి, ఆ ఫలాలు ఉమ్మడిగా పొందడానికి. ఇంతవరకూ అమెరికా కృత్రిమ మేధ పరిశోధనల్లో ముందుంది. చాట్ జీపీటీ ద్వారా ప్రపంచానికి ఆ విజ్ఞాన ఫలాన్ని పరిచయం చేసినా, పరిశోధన కొనసాగేందుకు వీలైన సమాచారాన్ని, సాంకేతికతను మిగతా దేశాలకు దూరంగా ఉంచింది. లేదా బాగా ఖరీదైన వ్యవహారంగా ఉంచింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయి!

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దక్షిణ భారత తీర్థయాత్రలు పూర్తిగా వారి వ్యక్తిగతం! అయితే నలభై అయిదు రోజుల క్రితం ఇకపై నెలలో పద్నాలుగు రోజులు ప్రజల్లోనే ఉంటానని చెప్పారు. కానీ ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నవారు కొంత నిబద్ధత కలిగి ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారు! వారు ముఖ్యమంత్రికి కూడా అందుబాటులో లేదన్నది మరో వార్త. వారు తీవ్రమైన నడుం నొప్పితో ఉన్నారని, తనకు అందుబాటులో ఉన్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు! అయితే సోషల్ మీడియాలో కొంత మంది వారు సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారంటూ ప్రచారం చేశారు! సమాచార లోపం, సరైన వివరణలు లేకుంటే ప్రజలు తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం ఉంది?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### బిసిలకు న్యాయం చేయాలి

బిసి జనాభా లెక్కలను పునః పరిశీలిస్తామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పిస్తామని, బిసిలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానికసంస్థల ఎన్నికల నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో మాదిరిగా కాకుండా మాట నిలబెట్టుకోవాలి.

-బూర్గుపల్లి కృష్ణ యాదవ్, హైదరాబాద్

**మనవి** | **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకం

### సిఎం చంద్రబాబు



సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమని అన్నారు. ఆ మహానుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం తెలుగు జాతికి గర్వకారణమన్నారు. ఆయన దేశసేవను, దళిత జనోద్ధరణను స్మరించు కుందామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సంజీవయ్య పాలన విధానం స్ఫూర్తిదాయక మన్నారు. ఎన్డీఏ కూటమిలో దళితులకు పూర్తి స్థాయి న్యాయం అందించడం జరుగుతుంద న్నారు. వారికి,విద్యా, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యతను ఇస్తా మన్నారు.ప్రతి అంశంలోను వారికి ప్రాధాన్యతను అందిస్తామన్నారు.

## ఆర్థిక వృద్ధికి హస్తకళారంగమే బలమైన ఆధారం

### కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్



కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌కు స్వాగతం తెలుపుతున్న రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ ఆర్థిక వృద్ధిలో హస్తకళ రంగం కీలక భూమిక పోషిస్తోందని కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత్ టెక్స్ 2025లో ఆంధ్రప్రదేశ్ పావిలియన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యుత్తమమైన హస్తకళ సంప్రదాయాలకు నిలయంగా ఉందన్నారు. ఈ కేంద్రం మన కళాకారుల నైపుణ్యానికి అద్దం పడుతుందన్నారు పరిశ్రమ పునరుద్ధరణ, మార్కెట్ విస్తరణ, స్థిరమైన అభివృద్ధికి అనుగుణంగా, శిల్పకారులను మద్దతు ఇవ్వడంపై . ప్రభుత్వ దృష్టి సారించిందన్నారు. రేఖా రాణి మాట్లాడుతూ భరత్ టెక్స్ వేదిక ద్వారా ఆంధ్రప్రదేశ్ కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవ కాశం పొందు తార న్నారు. అంతర్జాతీయ మార్కెట్‌కి అను సంధానం కావడంతోపాటు, శిల్పకారుల స్థిరమైన అభివృద్ధికి ఈ ప్రదర్శన దోహదపడుతుందని వివరించారు. పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, హస్తకళలు కేవలం సంప్రదాయం మాత్రమే కాదని, వేలాది కుటుంబాలకు జీవనోపాధి మార్గమని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన ద్వారా కళాకారుల మార్కెట్ విస్తరించి వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. భరత్ టెక్స్ 2025లో ఆంధ్రప్రదేశ్ పావిలియన్ సందర్శకులకు అందుబాటులో ఉంటూ, నైపుణ్య కలిగిన శిల్పకారుల ప్రత్యక్ష ప్రదర్శనలు, రాష్ట్ర సంప్రదాయ వస్త్ర సంపదను పరిశీలిలన, ప్రామాణిక హస్తకళ వస్త్రాలను కొనుగోలు చేసే వీలును కల్పించనుంది. రాష్ట్రంలోని వెంకటగిరి, మంగళగిరి, ధర్మవరం, ఉప్పాడ, కలంకారి వంటి ప్రసిద్ధ హస్తకళ వస్త్ర సంపదను ఇక్కడ ప్రదర్శిస్తుండగా, దేశీయ, అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ హస్తకళ కళాకారులకు గుర్తింపు కల్పించడం, మార్కెట్ అవకాశాలను పెంచడం ఈ ప్రదర్శన ముఖ్య లక్ష్యంగా ఉంది. కార్యక్రమంలో ఎంఎస్ ఎంఇ కార్పొరేషన్ సిఇఒ, లేపాక్షి ఎండి ఎం. విశ్వ, చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు శ్రీకాంత్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్(అలహాబాద్)లో జరుగుతున్న మహా కుంభమేళాకు దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి-దానాపూర్-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 07121ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3.10గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి దానాపూర్‌కు మంగళవారం రాత్రి 11.55గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో దానాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు దానాపూర్ నుంచి బయలుదేరి గురువారం రాత్రి 11.45గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో కాజీపేట,పెద్దపల్లి రామగుండం, మంచిర్యాల,బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్,బల్హార్షా,చంద్రాపూర్, సేవగ్రామ్,ఇటార్సీ, పిపారియా, జాబల్‌పూర్, కత్ని, సత్నా,మాణిక్ పూర్, ప్రయాగరాజ్(అలహాబాద్), మిర్జాపూర్, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ(మొగల్ సరాయ్),బక్సర్,అరా స్టేషన్లలో నిలుస్తాయి.

## తిరుమల సమాచారం

### శ్రీవారిని దర్శించుకున్న కర్ణాటక జడ్జి జస్టిస్ వెంకటేశ్‌నాయక్



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటేశ్‌నాయక్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అమరావతి నిర్మాణంపై దుష్ప్రచారం తగదు

### - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి

**శాంతిపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ప్రజారాజధాని అమరావతి నగర నిర్మాణంపై వైకాపా దుష్ప్రచారం తగదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పతరువు అమరావతి నగరం అన్నారు. రాజధానిలో అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేస్తోందన్నారు. రైతుల మిగులు భూముల ద్వారా ప్రభుత్వానికి రెండు లక్షల కోట్లు వస్తాయన్నారు. రాజధాని నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అవసరం ఉండదన్నారు. రాజధాని పునర్నిర్మాణ పనులకు 48012కోట్లకు అనుమతులు మంజూరైనట్లు చెప్పారు. వైకాపా పాలనలో అమరావతి విధ్వం సానికి గురైందన్నారు.

ప్రభుత్వ భవనాలు, ప్రధాన రోడ్ల నిర్మాణాలు, మౌలిక వసతులకు టెండర్లు పిలుస్తు న్నారన్నారు. పదేళ్ల తర్వాత అమరావతిలో భూముల ధరలు సైతం ఎకరా 50కోట్లకు చేరుతుందన్నారు.



తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, చిరంజీవి, బాలకృష్ణలను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

## బెజవాడలో డిజిటల్ ఎవిడెన్స్‌పై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్

### - హాజరుకానున్న హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** నేటి ఉదయం 9.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు లబ్బీపేట, వైవి రావు ఆస్పత్రి రోడ్ లోని ఎస్ఎస్ కన్వెన్షన్ పక్కన ఉన్న జిఆర్‌టి హోటల్స్ లో డిజిటల్ ఎవిడెన్స్ ప్రాముఖ్యత గురించి రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వ హిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ వర్క్ షాపుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చనున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు గౌరవ అతిథిగా హాజ రవుతారని, సాయంత్రం ఈగిల్ డైరెక్టర్, ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవికృష్ణ కూడ ముగింపు వర్కు షాప్‌కి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ వర్క్ షాపుకు రాష్ట్రం నలుమూలల నుండి 150 మంది ప్రాసిక్యూటర్స్ హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ సిఎంకు శ్రీకాళహస్తి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

### పలువురు సినీనటులను స్వాగతించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అతిథుల స్వాగతాలను ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.వారం రోజులుగా ఆయన అతిథుల ఆహ్వానాల్లో తలమునకలై ఉన్నారు. రెండు రోజుల పాటు విజయవాడలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతో పాటు పరిపాలనలోని మంత్రులను ఆహ్వానించిన ఆయన నాలుగురోజుల పాటు ఢిల్లిలో తిష్టవేసి కేంద్రమంత్రులు, ఎంపిలను ఆహ్వానించారు.శుక్రవారం ఆయన తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కలంకారి కండువాతో సత్కరించి శివయ్య ఉత్సవాలకు సంబందించి ఆహ్వానపత్రికను అందించారు. అలాగే హైదరాబాదులోని సినీ నటులను ఆహ్వానించారు.ఈ నేపధ్యంలో జనంలో మంచి ఫాలోయింగ్ ఉన్న నందమూరి బాలకృష్ణ, చిరంజీవి, నితిన్‌లను ఆహ్వానించారు. బాలకృష్ణకు శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి అవగాహన ఉండటంతో చిరంజీవికి శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం ప్రాశస్త్యం గురించి వివరించారు.ఆలయం ప్రాధాన్యత గురించి వివరించారు. అతిధిగా రావాలని ఆహ్వానించారు. సుధీర్‌రెడ్డి వెళ్ళిన చోట ఆయనకు మంచి ఆదరణ లభిస్తుంది. ఇంకా ప్రభాస్‌ను ఆహ్వానించనున్నారు.ఎలాగైనా ఈ శివరాత్రి బ్రహ్మోత్సవాలను నభూతో అన్నట్లు నిర్వహించుటకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కంకణ బద్దులై పరుగులు తీస్తున్నారు.అంతేకాక ఆలయం అభివృద్దిలో మార్పు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. లైటింగ్ పూల అలంకరణలో ప్రత్యేకతను చాటుకోవాలని పరుగులు తీస్తున్నారు.

## రంజాన్ మాసం వస్తోంది: ఉపవాసదీక్షలకు సిద్ధం కండి

### హాఫీజే ఖుర్ ఆన్ మౌలానా రేహాన్ సాహెబ్ పిలుపు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా పవిత్రంగాను,భక్తి భావానికి నిదర్శనంగా భావించే రంజాన్ మాసం వస్తుందని ఉపవాసదీక్షలకు సిద్ధం కావాలని హాఫీజే ఖుర్ ఆన్ మౌలానా రేహాన్ సాహెబ్ పిలుపు నిచ్చారు. షబ్బెబరాత్ సందర్భంగా గురువారం రాత్రి శ్రీకాళహస్తిలోని 14 మసీదుల్లో భక్తి శ్రద్ధలతో నమాజులను ఆచరించారు. మసీదులు భక్తులతో కిట కిట లాడాయి. జామియామస్‌జిద్‌లో మౌలానా రేహాన్,నూర్ఏ మస్‌జిద్‌లో హాఫీజే ఖుర్ ఆన్ మౌలాన మహమ్మద్ ఆలి సాహెబ్‌లు షబ్బె బరాత్ సందర్భంగా ప్రార్థన్యతను వివరిస్తూ ఈ రాత్రి అల్లాహ్ ఆ ఏడాదిలో ప్రతి ఒక్కరికి ఏడాదిలో ఇచ్చే వరాలను నిర్ధారిస్తారన్నారు. వ్యాపారాల్లో లాభాలు,కుటుంబానికి సంబం ధించిన అంశాలు,ఆయుషుకు సంబంధించి అల్లాహ్ దైవ దూతలకు సూచిస్తారని వివ రించారు. అంతేకాక ఈ రాత్రి ఎంతో మహోన్నతమైనదన్నారు, భక్తి శ్రద్ధలతో అల్లాహ్ వద్ద కన్నీరుమున్నీరుగా తాము తెలిసి తెలియక చేసిన తప్పులను మరో సారి చేయనంటూ వేడుకుంటే క్షమించే రాత్రిగా వివరించారు. అయి తే ఈ రాత్రి కూడా ఇద్దరి ప్రార్థనలను అల్లాహ్ ఆమోదించరని వివరిస్తూ విగ్రహారాధన, ఇతరులకు సంబందించి చెడుగా ఆలోచించే వారి ప్రార్థనలను ఆమోదించరని వివరించారు. కాబట్టి నిత్యం దేవుడు ఒక్కడే అని ఆతనే సర్వం నడుపుతున్న శక్తి అని ఆతనితో సమానంగా మరొకరు లేదని ఆరాధనకు ఆతనొక్కడే అర్హుడని నమ్మాలన్నారు. అంతేకాక పరనిందతో దూరంగా ఉండాలన్నారు. ఈ రాత్రి వరాల జల్లు, పాపవిమోచనానికి సంబంధించి ప్రార్థించే సుదినంగా వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థనలకు మసీదులు కిట కిట లాడాయి. ఈ సందర్భంగా హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ జామియా మస్‌జిద్‌లో ప్రార్థిస్తూ మనిషి తన జీవిత రహస్యాన్ని తెలుసుకోలేక తల్లడిల్లుతున్నా డన్నారు. ఈ ప్రపంచం మనిషికి ' ఓ మజిలీ' అని మరచిపోరాదన్నారు.మానవుని జీవితం, శరీరం ఆశాశ్వతమైనదనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. మనకు మరణం తథ్యమని మరణం తరువాతిదే శాశ్వత జీవితం అని ఆ జీవితం స్వర్గధామం కావాలని అల్లాహ్‌ను ప్రార్థించాలని సూచించారు.షాబాన్ తరువాత వచ్చే రంజాన్ మాసం క్రమశిక్షణకు నిదర్శనం అన్నారు. నమాజు,ఉపవాసదీక్షలు త్రికరణశుద్ధిగా ఆచరించాలని.ఎవరైతే అల్లాహ్ గురించి భయపడతారో వారు మంచివారిగా మారి ఉపవసిస్తారన్నారు. మంచిపనులే చేస్తారన్నారు. రోజంతా ఉపవాస దీక్షతో పాటు ఐదుపూటల నమాజులను ఆచరిస్తారన్నారు. ఇలాంటి మాసం మరొకటి లేదన్నారు.

## రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలకు రూ.2906 కోట్ల వ్యయంతో ఎడిసిఎల్ టెండర్లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నా టెండర్ పిల్చేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా శుక్రవారం 2906.06 కోట్లరూపాయల వ్యయంతో టెండర్లు పిలిచింది. ఈ మేరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం 202526 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. రాజధాని నిర్మాణంలో భాగంగా మిగిలిన పనులకు టెండర్లు పిల్చే ప్రక్రియను తాజాగా మరల ప్రారంభించింది. ఇప్పటికే 38 వేల కోట్ల పైబడి నిధులతో టెండర్లు పిలిచారు. రాజధానిలో ఇప్పటికే పిలిచిన వివిధ పనులకు సంబంధించిన టెండర్లు గడువు కూడా దాదాపు పూర్తికా వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో భాగంగా మిగిలిన వాటికి కూడా టెండర్ల ప్రక్రియను చేపట్టింది. తాజాగా పిలిచిన పనుల్లో ఈ2 రోడ్డుకు 151.27 కోట్లు, ఈ4 రోడ్డుకు 496.18 కోట్లు, ఈ7 రోడ్డుకు 354.84 కోట్లు, ఈ 11 రోడ్డుకు 15.38 కోట్లు, ఈ 13 రోడ్డుకు 199.29 కోట్లు, ఈ 15 రోడ్డుకు 186.18 కోట్లు, ఎన్ 8 రోడ్డుకు 581.55 కోట్లు, ఎన్ 13 రోడ్డుకు 245.50 కోట్లు కేటాయించి టెండర్లు పిలిచారు. దాదాపు ఈ టెండర్ పనుల్లో ఉన్నవన్నీ రోడ్లు, డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ ,సైకిల్ ట్రాక్, అవెన్యూ ప్లాంటేషన్ తదితర మౌలిక సదుపాయాలు ఉన్నాయి. 2906 కోట్ల అంచనా వ్యయంతో పిలిచిన ఈ టెండర్ పనులు టెండర్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది.టెండర్ లో పాల్గొనేందుకు మార్చి 3 చివరి గడువు. ఇదే రోజున టెక్నికల్ బిడ్లు కూడా ఓపెన్ చేసి టెండర్లను ఖరారు చేస్తారు.

## ఇకపై పర్యాటక శాఖ ద్వారా తిరుమల శ్రీ వారి దర్శన భాగ్యం..

### టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వినతికి స్పందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి దర్శన సౌకర్యాలను గతంలో మాదిరిగా పర్యాటక శాఖ పరిధిలో పునరుద్ధరించేందుకు ఆ శాఖ నిర్ణయించింది,ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో జరిగిన పర్యాటక శాఖ సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శన సౌకర్యాల విషయమై ముఖ్యమైన చర్చ జరిగింది గత కాలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన ప్యాకేజీలను అందించడం జరిగేది. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు మరియు అవకతవకల కారణంగా ఈ సదుపాయాన్ని రద్దు చేయవలసి వచ్చింది. దీని వలన పర్యాటక శాఖకు గణనీయమైన ఆదాయ నష్టం వాటిల్లింది. ఈ పరిస్థితిని సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ , ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో సమన్వయం చేసుకొని దర్శన ప్యాకేజీలను పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంతో భక్తులకు మరింత సులభంగా శ్రీవారి దర్శనం లభించడమే కాకుండా, పర్యాటక శాఖకు కూడా అదనపు ఆదాయం లభించనుంది. దీనివల్ల రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా: ప్రత్యేక దర్శన ప్యాకేజీల ప్రణాళిక రూపకల్పన భక్తుల సౌకర్యార్థం అదనపు సేవల కల్పన పారదర్శక నిర్వహణ విధానాల అమలు ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ ఏర్పాటు.

## విజయవాడలో నాబార్డ్ గ్రామీణ భారత మహోత్సవం ఆంధ్రప్రదేశ్ 2025 ఘనంగా ప్రారంభం



విజయవాడలో నాబార్డ్ గ్రామీణ భారత మహోత్సవం ప్రారంభిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధిం** నైపుణ్యం కలిగిన కళాకారులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడమే ఆశయంగా గ్రామీణ్ భారత్ మహోత్సవ్ - ఆంధ్రప్రదేశ్ 2025" ను ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. విజయవాడ లోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన గ్రామీణ్ భారత్ మహోత్సవ్ - ఆంధ్రప్రదేశ్ 2025" ను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ జ్యోతి ప్రజ్వలనతో శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాబార్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం విజయవాడ వారు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లే ఈ ఏడాది కూడా గ్రామీణ్ భారత్ మహోత్సవ్ - ఆంధ్రప్రదేశ్ 2025" లో భాగంగా రాష్ట్ర స్థాయి చేనేత మరియు హస్త కళల ప్రదర్శనను ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. కళాకారుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయన్నారు. సాంప్రదాయ చేనేత, హస్తకళలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఆఫ్‌ఫార్మ్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి, నాబార్డ్ మార్కెటింగ్ చేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. నాబార్డు గ్రామీణాభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను ప్రశంసిస్తూ, రైతులు, స్వయం సహాయక బృందాలు, మరియు సూక్ష్మవ్యా పారులు తమ ఉత్పత్తులను విస్తృత మార్కెట్లకు తీసుకెళ్లేందుకు ఇలాంటి ప్రదర్శనలను వినియోగించుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 14 నుండి 23 వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన గ్రామీణ కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అరుదైన అవకాశం పొందు తారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ కాటన్ చీరలు, అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై వీసీశివీ పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. నాబార్డు సీజీఎం ఎం. ఆర్. గోపాల్ (ఏపీ) మాట్లాడుతూ గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని వివరించారు. గ్రామీణ రైతులు, మత్స్యకారులు, చేనేత కళాకారులు, మరియు చిరు వ్యాపారస్తుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచేందుకు సహకారం అందిస్తూ, కొత్త ఆర్థిక నమూనాలను, సహకార సంస్థల బలోపేతాన్ని, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిని నాబార్డు ముందుకు తీసుకెళ్తోందన్నారు.

నాబార్డు (ఏపీ) జనరల్ మేనేజర్, డా. కె.వి.ఎస్. ప్రసాద్ హాజరైన అతిథులకు మరియు కళాకారులకు స్వాగతం పలుకుతూ.. ఈ మహోత్సవం గ్రామీణ కళాకారులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించే వేదికగా నిలుస్తుందన్నారు.

## బకాయిల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్: మంత్రి సవిత

**సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485హాస్టళ్ళలో 2024మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02కోట్ల బకాయిలు, విడుదల చేసినందుకు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35కోట్లు చెల్లించాలి ్స ఉందని అధికారులుసీఎం దృష్టికి తీసుకురాగా,వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు.డైట్ చార్జెస్‌కు సంబంధించి రూ.185.27కోటు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52కోట్ల చెల్లింపుకు సీఎం అంగీకారం తెలిపారు.అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29కోట్లు చెల్లించాలని ఆదేశించారు.హాస్టళ్ళ విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బిసి సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బిసి గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తంచేశారు. కుప్పంలోనూ బిసి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఈ విషయంపై రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం నాయకులు కేశాని శంకరరావు బిసి ఉద్యోగ సంఘం నాయకులు దాసరి దయానందరాజు బిసి సంక్షేమ శాఖమంత్రిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్

**విజయవాడ, ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రవేశపెడుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కోసం ముందస్తుగా అపాయింట్‌మెంట్ తీసుకునేలా డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆన్‌లైన్ డేటా ఎంట్రీ సిస్టమ్ ద్వారా ప్రజలు వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ఆన్ లైన్ డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా డిజిటల్‌గా రిజిస్ట్రేషన్ కోసం టోకెన్ తీసుకునే అవకాశం ఉంది. తద్వారా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌లు, లేదా వివాహ రిజిస్ట్రేషన్ లాంటి వివిధ సేవలను ఎంపిక చేసుకునే వీలు ఉంటుంది. ఈ వ్యవస్థ ద్వారా టోకెన్ తీసుకోగానే సబ్ రిజిస్ట్రార్‌కు ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ జనరేట్ అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. స్లాట్ బుకింగ్ సేవలను ఉచితంగానే అందించనున్నట్లు తెలిపింది. డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా నమోదు అయిన స్లాట్‌ను రద్దు చేసుకుంటే రూ.100, సమయం మార్పు చేస్తే రూ.200 చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకున్న ముందు రోజే ఆన్‌లైన్ ద్వారా డాక్యుమెంట్‌లను అప్లోడ్ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫీజులు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొంది. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ ప్రాతిపదికన ఈ సిస్టమ్ ద్వారా అప్లోడ్ చేసిన డాక్యుమెంట్లను పరిశీలించి ఆమోదం తెలియజేయాలన్నారు.

## విజయవాడలో సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు చేయాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (సీఏటీ) నిర్ణయించింది. ఈ మేరకు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్ శుక్రవారం ప్రకటించారు. హైదరాబాద్ బెంచ్‌కు చెందిన సర్క్యూట్ బెంచ్‌ను విజయవాడలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 17వ తేదీ ఉదయం 11.00 గంటలకు వర్చువల్ విధానంలో ఈ సర్క్యూట్ బెంచ్‌ను ప్రారంభించాలని ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోసం హైదరాబాద్ కేంద్రంగా అఖిల భారత సర్వీసు అధికారులు తరచు వెళ్లేవారు.

ఇక విజయవాడలో సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు కావడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతోన్నాయి. అఖిల భారత స్థాయి అధికారులు..

ప్రభుత్వ బదిలీలు తదితర అంశాలపై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఎంత ఎదిగినా పేదల మనసెరిగిన మా..రాజు - ఆర్డీవో దాసిరాజు



నరసాపురం **ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** : వాలెంటైన్స్ డే.... అది కేవలం ప్రేమికులకు మాత్రమే కాదు. ఎవరినైనా ప్రేమతో హత్తుకునే వారందరిదీ. మదర్ థెరీసా చెప్పిన గొప్ప వాక్యమదే. 15 ఏళ్లుగా అదే పాటిస్తున్నారు ఆర్డిఓ దాసిరాజు. ఇప్పుడు ఆయన ఆర్డిఓ. ఓ డివిజన్ కు పెద్ద అధికారి. 15 ఏళ్ల క్రితం ఓ సామాన్య వ్యక్తి. అయినా ఓ గొప్ప ఆశయాన్ని ఆయన తనలో నింపుకున్నారు. అది ప్రేమికుల రోజున పేద సాధలను ఆదుకోవడం . గురువారం ఆయన అదే కార్యక్రమానికి నదుంబిగించారు. పేదల మధ్య ప్రేమికుల దినోత్సవాన్ని జరిపారు. కేక్ కట్ చేయించారు. ప్రేమికుల దినోత్సవం అనేది యువతీయువకులు జరుపుకునేది మాత్రమే కాదని, సమాజంలో అట్టడుగువర్గాల వారు, పేదలతో కూడా జరుపుకోవచ్చునని నరసాపురం ఆర్డీవో దాసి రాజు అన్నారు. శుక్రవారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిక్షా వర్కర్స్ సమక్షంలో ఆర్డీవో దాసి రాజు వినూత్నంగా ప్రపంచ ప్రేమికులు దినోత్సవాన్ని నిర్వహించారు. కేకును వృద్ధుల చేతుల మీదుగా ఆర్డీవో రాజు కట్ చేయించి అందరికీ పంచారు. అదేవిదంగా వారికి అల్పాహారంతో పాటు వస్త్రాలు, పండ్లు, నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజు మాట్లాడుతూ 2015 నుంచి కూడా తాను సమాజంలో పేదలకు తనవంతు సేవలు చేయాలని ఉద్దేశ్యంతో వినూత్న రీతిలో పేదలతో ప్రేమికుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. గతంలో పాలకొల్లులో పేదలు సమక్షంలో, నర్సాపురం లో లెప్రసి వాసుల సమక్షంలో పేదలతో ప్రేమికుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించానని అన్నారు. తాను ఉద్యోగ విధులను నిర్వహిస్తున్న సమయంలో రిక్షా వర్కర్స్ జీవన పరిస్థితుల గురించి ఆలోచించి వారికి ఏదో విధంగా సహాయ పడాలనే అనుకునే వాడిననీ, నేడు ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో తహశీల్దార్ రాజేశ్వరి సూచన మేరకు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా పేదలతో ప్రేమికుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి రిక్షా వర్కర్స్ సమస్యలను, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నామని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆర్డీవో రాజు



తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉంటూ తోటి వారిని ప్రేమించాలని అన్నారు. అపుడే సమాజంలో సోదరభావం, ఐక్యమత్యం పెంపొందుతుందన్నారు. స్థోమత కలిగిన వారి తోటి వారికి సహాయ పడాలన్నారు. ఇటువంటి సేవలు చేయడంలో ఉన్న తృప్తి మరెందులోను లేదన్నారు. తహశీల్దార్ రాజేశ్వరి మాట్లాడుతూ ఇటువంటి వినూత్నమైన కార్యక్రమాల ద్వారా పేదలకు సహాయ పడటం గొప్ప విషయమన్నారు. ఈ సేవలో తనను బాగస్వామినీ చేయడం పట్ల ఆర్డీవో రాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీనారాయణ, ఆదరణ ట్రస్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్, సచివాలయ ఉద్యోగులు మాధురీ, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. పేదల కళ్ళల్లో చీకటిలో చిరు దీపం అంటే ఇదే కదా. అది గొప్ప కార్యక్రమమే అయి ఉండనవసరం లేదు. ఓ మనసున్న మారాజు వారి చెంత నిలిచాడు అంటే ఎంత ఆనందం ఉంటుందో ఈ కార్యక్రమంలో పేదల కళ్ళల్లో కనబడింది.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలి..


ఏలూరు, **ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** :ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి గురువారం ఏలూరు కలెక్టరేట్ లో ఎన్నికల పరిశీలకురాలు కె. సునీత సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో నిలిచిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి తు.చ. తప్పకుండా పాటించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థుల ప్రచారంకోసం అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను అభ్యర్థులకు ఆమె వివరించారు. ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చన్నారు. టి.వి., ఇతర సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచారం నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ మోనాటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి, 27వ తేదీ గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులు అందరూ సహకరించాలన్నారు. ఈనెల 27వ తేదీ ఉదయం 8 గం. నుంచి సాయంత్రం 4 గం. వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 3,14,984 మంది తమ ఓటుహక్కును వినియోగించుకుంటారన్నారు.



ఇందుకోసం 456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 1,83,347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జండర్ లు ఓటుహక్కు కలిగియున్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయడానికి తాము అందుబాటులో ఉంటామన్నారు. అదే విధంగా టోల్ ఫ్రీ నెం. 1950 కు ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో ఉన్న పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో బర్డ్ ఫ్లూ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా యంత్రాగాన్ని ఆదేశించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు, **ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** : ఏలూరు జిల్లాలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాప్తి చెందకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్లు చనిపోతున్నాయన్న అంశం, వ్యాధి నియంత్రణకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను మంత్రి పార్థసారథి గురువారం సంబంధిత శాఖల అధికారులను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సంబంధిత శాఖల అధికారులు మంత్రి పార్థసారథికి తెలియజేశారు. జిల్లాలోని అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి అప్రమత్తం చేశామన్నారు. ఎక్కడైనా పౌల్ట్రీ ఫారాల్లో కోళ్ళు మృత్యువాత పడుతూ ఉంటే వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులకు తెలియచేయాలంటూ 9966779943 టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన 24/7 కమాండ్ కంట్రోల్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేశామని, బాదంపూడి లోని పౌల్ట్రీ ఫారంలో కోళ్లల్లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిందో అక్కడి నుంచి కిలో మీటరు మేర ఇన్ఫెక్టెడ్ జోన్ గా పరిగణించడం జరిగిందన్నారు. 10 కిలోమీటర్ల వరకు సర్వేలైన్స్ జోన్ గా పరిగణించడమైనదని, ఇన్ఫెక్టెడ్ జోన్ లో ఉన్న కోళ్లఫారంలోని కోళ్లను పూర్తిగా ఖననం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఒకొక్క టీం లో 5గురు సభ్యులతో కూడిన 20 రాపిడ్ రెస్పాన్స్ టీం లను ఏర్పాటు చేశామని,. వీరికి అవసరమైన పిపిఈ కిట్లు, తదితరాలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా బర్డ్ ఫ్లూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ప్రజలకు వివరించేలాగా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా 10 కిలోమీటర్ల పరిధిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎవరికైనా వైరస్ లక్షణాలు కనిపిస్తే వారికి యాంటీవైరస్ మందులు అందించేందుకు సిద్ధం చేశామని అధికారులు మంత్రి పార్థసారథికి తెలియజేసారు. . . ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందకుండా బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులను అప్రమత్తం చేసి ఇతర ప్రాంతాలలోని కోళ్లకు వ్యాప్తి వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని, బర్డ్ ఫ్లూ గుర్తించిన ప్రాంతాలలో వైద్య కేంద్రాలు ఏర్పాటుచేయాలనీ మంత్రి అధికారులకు సూచించారు.

# 'పోషన్ బీ పడాయి బీ' పై శిక్షణ

వేలేరుపాడు, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ తరగతులను ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.మయూరి ప్రారంభించడం జరిగింది.మండలంలోని 70 సెంటర్ల లోని అంగన్వాడి కార్యకర్తలకు పోషన్ బీ పడాయి బీ అంశంపై తరగతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీరో నుంచి మూడు ఏళ్ల ప్రారంభ బాల్య సంరక్షణ విద్యను ప్రోత్సహించాలని ఆమె తెలిపారు. మానసిక వికాసం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పోషణ ట్రాకర్, ఆహార పద్ధతులు, ఎంఏఎం నిర్వహణ,సూక్ష్మ పోషకాల లోపాలు తదితరు వాటిలో అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించడానికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 15 వరకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.మయూరి అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను అధికమించడంపై దృష్టిసారించాల్సి ఉంది.

**ఏలూరు టౌన్ , ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:** ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను అధికమించడంపై దృష్టి సారించాల్సి ఉందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భారత పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పెట్రోలియం ఇండస్ట్రీ (FIPI), DMG ఈవెంట్స్ సంయుక్తంగా ఆధ్వర్యంలో భారత ఇంధన వారోత్సవం ఢిల్లీలో ఫిబ్రవరి 11 నుంచి 14 వరకు జరిగే భారత ఇంధన వారోత్సవాల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఇంధన రంగంలో కొత్త ఆవిష్కరణల ద్వారా ఇంధన రంగం భవిష్యత్తును రూపుదిద్దే అవకాశాన్ని ఇది కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఇండియా ఎనర్జీ వీక్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల నిర్వాహకులు, ఔత్సాహికులు, నిపుణులను ఏకం చేసే అతి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎనర్జీ ఈవెంట్ గా నిలుస్తుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల డైనమిక్ వేదికలో ఉన్నత స్థాయి చర్చలు, వ్యాపార నెట్వర్కింగ్, వంటివి ఎనర్జీ రంగంలో సహకారాన్ని ప్రోత్సహిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు. ఇండియా ఎనర్జీ వీక్ కాన్ఫరెన్స్లు ప్రపంచ స్థాయి ఎనర్జీ ప్రతినిధులు, విధాన నిర్ణయకర్తలు, నిపుణులు నడిపించే ఆలోచనాత్మక సమావేశాలను అందిస్తాయని, ఇందులో ఎనర్జీ భద్రత, సుసంస్కరణ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, తక్కువ కార్బన్ భవిష్యత్తుకు మార్పు వంటి కీలక అంశాలు ఈ వార్షికోత్సవాల్లో చర్చించారని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. 700 కంటే ఎక్కువ గ్లోబల్ ఎగ్జిబిటర్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించగా, 70 వేలకు పైగా ప్రతినిధులు హాజరై తాజా ఆవిష్కరణలను అన్వేషించేందుకు, వ్యూహాత్మక భాగస్వామ్యాలను



ఏర్పరచుకునేందుకు ప్రపంచ స్థాయిలో ఎనర్జీ భవిష్యత్తును రూపుదిద్దేందుకు అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

# త్వరలో రూ,700 కోట్లతో శుద్ధ జలాలు

**నూజివీడు: ప్రభాత వార్త :** నూజివీడు మంత్రివర్యుల క్యాంపు ఆఫీసు నందు పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా నూజివీడు నియోజకవర్గ కూటమి నాయకులు,బూత్,క్లస్టర్, యూనిట్,కమిటీ నాయకులతో ఎన్నికల ప్రక్రియ పై అవగహన సదస్సు నిర్వహించిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి,మాట్లాడుతూ విద్యావేత్త, విద్యాదాత, అనుభజ్ఞులైన, రాజేంద్రప్రసాద్ ను చట్ట సభలోకి పంపడానికి మన మందరం కలసి కట్టుగా దృఢ సంకల్పంతో పని చేయాలన్నారు,రాజేంద్రప్రసాద్ ను ఎందుకు గెలిపించాలంటే కూటమి ప్రభుత్వం యొక్క అభివృద్ధి సంక్షేమం,చూసి విదేశీ సంస్థలు ఆంధ్ర రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతున్నారన్నారు, గత ప్రభుత్వం తుంగలో తొక్కిన జల్జీవన్ కేంద్ర నిధులను మరలా పునరుద్ధరించి రాష్ట్రానికి రూ,40 వేల కోట్ల నిధుల కోసం కేంద్రానికి ప్రతి పాధనలు పంపామని త్వరలో నిధులు మంజూరు అయిన వెంటనే శాస్వతంగా నియోజకవర్గ ప్రజలందరకూ శుద్ధ జలాలు అందిస్తామని అన్నారు, కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి నాయకత్వం పై నమ్మకంతో ప్రపంచ దిగ్గజ సంస్థలైన, గూగుల్, రిలీయన్స్, లక్ష్మీ మిట్టర్ సంస్థలు ఆంధ్ర రాష్ట్రానికి సుమారు రూ,6,లక్షల కోట్లు పెట్టుబడులకు గాను ఎమ్, ఓ, యూ, పై ఒప్పందం కుదిరిందని తద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు,త్వరలో 16,500 మందికి ఉపధ్యాయ ఉగ్యోగాలు భర్తీ చేస్తామన్నారు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,యువ నాయకుడు నారా లోకేష్, ఆశీస్సులతో నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అండ దండలతో నూజివీడు నియోజక వర్గానికి అడుగు పెట్టి 1 సంవత్సరం పూర్తి అయింది అని అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు,గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక నిర్వీర్యం చేసిందని రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టడానికి విద్యా వంతులు, మేధావులను చట్ట సభల్లోకి పంపాలని,రాష్ట్ర



ముఖ్యమంత్రి నాయకత్వాన్ని బలపర్చాలన్నారు ,విద్యావేత్త, సౌమ్యుడు,రాజకీయ అనుభవం కలిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు 1 పై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు,నూజివీడు నియోజకవర్గములో గత ప్రభుత్వంలో మూత పడిన ఫ్యాక్టరీలు పునప్రారంభించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు, చిత్త శుద్ధితో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు వారి సంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం కుటుంబ సభ్యులంతా అండగా ఉండాలని,రానున్న ఎమ్, ఎల్, సి, ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజేంద్రప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించి బహుమతిగా ఇవ్వాలని అన్నారు భావి తరాల అభివృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు

# మెరుగైన కంటిచూపు తోనే ఏకాగ్రత సాధ్యం :కలెక్టర్ నాగరాణి

**భీమవరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మెరుగైన కంటిచూపుతోనే చదువుపై ఏకాగ్రత సాధ్యమని, ఆకుకూరలు తప్పక తినాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులకు స్పష్టం చేశారు.శుక్రవారం స్థానిక చినఅమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని దృష్టిలోపం కలిగిన 38 మంది విద్యార్థులకు కళ్ళజోళ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సరైన కంటి చూపుతోనే ఏకాగ్రత ఉంటుందని, లేకపోతే చదువులో కూడా రాణించలేరన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల కంటిచూపుపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతోపాటు, ఆహారంలో ఆకుకూరలను తప్పకుండా తీసుకునేలా చూడాలన్నారు. అలాగే విద్యార్థులు టీవీ, సెల్ ఫోన్ చూడడం తగ్గించడంతోపాటు ఆకుకూరలను, బొప్పాయి తరచుగా తినాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్ నెస్ (ఎన్.పీ.సి.బి) కార్యక్రమం కింద జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ముందస్తు కంటి పరీక్షలు నిర్వహించి అంధత్వ నిరోధకానికి కృషి చేయడం జరుగుచున్నదన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ పాఠశాలల్లో చదువుచున్న ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షలను ఆగస్టు 2024 నుండి ప్రారంభించడం జరిగిందని, తదుపరి పట్టణ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 14 మండలాలలోని 212 పాఠశాలల్లో 35,332 మంది విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించడం జరిగిందని, వారిలో 2,695 మంది దృష్టిలోపం కలిగిన వారిని గుర్తించి, 2,045 ఉచిత కళ్ళజోళ్లను పొందడం జరిగిందన్నారు. శుక్రవారం నుండి ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈరోజు చినమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కళ్ళజోడు ధరించడం తొలుత కొంత ఇబ్బందిగా ఉన్నను, రెండు మూడు రోజుల్లో అలవాటు అవుతుందని, కళ్ళజోళ్లను తప్పక వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. "జంక్ ఫుడ్



తినం", "టీవీ, సెల్ ఫోన్ చూడటం తగ్గిస్తాం" "ఆకుకూరలు తింటాం" అనే స్లోగన్స్ ను విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ఒక్కొక్కటి మూడుసార్లు చొప్పున చెప్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, ఎస్ఎస్ఎ పి.ఓ పి వై శ్యామ్ సుందర్, డిఎంహెచ్ఓ డా.భాను నాయక్, జిల్లా అందత్వ నివారణ సంస్థ నోడల్ అధికారి డాక్టర్ చందన ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేగేశన అనురాధ, ఎంఈఓ లు ఎన్.శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ సంజీవరెడ్డి, మెడికల్ అధికారి డాక్టర్ అరుణ్, ఆప్తాలమిస్ట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి

చింతలపూడి ప్రభాత వార్త : చింతలపూడి టిడిపి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం, రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. మారుమూడి థామస్ మాట్లాడుతూ సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో కార్మిక చట్టాలు అమలు చేసి ఉమ్మడి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా ఉండేలా చట్టాలను తీర్చిదిద్దారని సీఎం గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్, దళిత నాయకులు కలకుర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ కర్నూలులో ఉన్న విమానాశ్రయానికి దామోదరం సంజీవయ్య పేరుని గత వైసీపి ప్రభుత్వం మార్చి దళితులకు విలువ లేకుండా చేసిందని ,తీసివేసిన పేరును యధావిధిగా సంజీవయ్య విమానాశ్రయంగా పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేస్తున్నామని, అదేవిధంగా దామోదరం సంజీవయ్య భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి



విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు నరం లెనిన్, నర్సింగ రామారావు అక్షర రిపోర్టర్ కృపావరం, కందికొండ రాజు, బోడ సాగర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# తలసరి ఆదాయం పెరిగేలా కూటమి ప్రభుత్వం కృషి



తణుకు, ఫిబ్రవరి 14(ప్రభాతవార్త): రాష్ట్రంలో తలసరి ఆదాయం పెంచే విధంగా వ్యవస్థలను గాడిలో ఉంచి రాష్ట్ర ఆదాయం పెంచే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం బలపరచిన ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోరుతూ శుక్రవారం అత్తిలి మండలం గుమ్మంపాడు, బల్లిపాడు గ్రామాలతోపాటు తణుకు పట్టణంలోని 28వ వార్డులో మాజీ మంత్రి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రవణ్కుమార్తో కలిసి ఎమ్మెల్యే రాధాకృష్ణ పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఎందుకు మద్దతు ఇవ్వాలి... రాజశేఖరానికి ఎందుకు ఓట్లు వేయాలని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా పట్టభద్రులు కూటమి అభ్యర్థికి ఓటు వేస్తామని చెప్పడం ప్రభుత్వం పట్ల సానుకూల ధృక్పథానికి నిదర్శనం అర్థమవుతోందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో రాష్ట్రానికి రూ. 11 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి జగన్మోహన్రెడ్డి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రప్రజలపై ఎంతో భారం మోపినప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి అంశాన్ని దూరదృష్టితో ఆలోచిస్తూ అన్ని వ్యవస్థలను సమీక్షించి లోపాలను సరిదిద్దే క్రమంలో ముందుకు వెళుతున్నారని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో అప్పులను అధిగమించి తిరిగి రాష్ట్రానికి ఆదాయం సమకూరే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. యువత భవిష్యత్తు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్లు అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమాన్ని అమలు చేస్తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా రాబోయే బడ్జెట్లో నిధులు కేటాయించి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తుందని పేర్కొన్నారు.

# తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 35 మంది పోటీ..

**ఏలూరు, ఫిబ్రవరి, 13:**

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల్లో గురువారం 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించి 54 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వివిధ కారణాలతో 11 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించగా, మరో 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో 35మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈనెల 27వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహించబడుతుంది.

నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు..

1. గద్దే విజయలక్ష్మి (స్వతంత్ర అభ్యర్థి), 2. డా. కవల నాగేశ్వరరావు(స్వతంత్ర అభ్యర్థి),3.దుర్గారావు పచ్చిగొళ్ల (స్వతంత్ర అభ్యర్థి), 4. పేరాబత్తుల సత్యవాణి(స్వతంత్ర అభ్యర్థి), 5. బాలాజీ గుండుమోలు(స్వతంత్ర అభ్యర్థి), 6. పిల్లంగోళ్ల లీలా నగేష్(స్వతంత్ర అభ్యర్థి), 7. సత్తిరాజు స్వామి(స్వతంత్ర అభ్యర్థి), 8. చక్రపాణి కోండ్రు(స్వతంత్ర అభ్యర్థి),

పోటీలో ఉన్న అభ్యర్థులు..

1. పేరాబత్తుల రాజశేఖరం(తెలుగుదేశం), 2. కాట్రు నాగబాబు(తెలుగు నవగర్జన), 3. షేక్ హుస్సేన్(రిఫార్మ్ పార్టీ ఆఫి ఇండియా), 4. కట్టా వేణుగోపాలకృష్ణ(స్వతంత్ర అభ్యర్థి), 5. కాండ్రేగుల నరసింహం(స్వతంత్ర అభ్యర్థి),6. కాళ్లూరి కృష్ణమోహన్(స్వతంత్ర అభ్యర్థి), 7. కుక్కుల గోవిందరాజు(స్వతంత్ర అభ్యర్థి),8. కునుకు హేమాకుమారి(స్వతంత్ర అభ్యర్థి), 9. కైలా లావణ్య(స్వతంత్ర అభ్యర్థి) 10.గౌతం బాబు కొల్లు(స్వతంత్ర అభ్యర్థి), 11. చిక్కాల దుర్గారావు(స్వతంత్ర అభ్యర్థి), 12. తాళ్లూరి రమేష్(స్వతంత్ర అభ్యర్థి), 13. దత్తాత్రేయ నోరి(స్వతంత్ర అభ్యర్థి), 14. దిడ్ల వీరరాఘవులు(డివి రాఘవులు) (స్వతంత్ర అభ్యర్థి), 15. దొరబాబు యాళ్ల (స్వతంత్ర అభ్యర్థి), 16. నీతిపూడి సత్యనారాయణ(స్వతంత్ర అభ్యర్థి), 17. పినిపే నాగభూషణవర్మ (స్వతంత్ర అభ్యర్థి), 18. పిప్పళ్ల సుప్రజ(స్వతంత్ర అభ్యర్థి), 19. పేపకాయల రాజేంద్ర(శుభ) (స్వతంత్ర అభ్యర్థి), 20. బొడ్డు శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి),21. బొమ్మనబోయిన వివిఎస్ఆర్ మూర్తి(స్వతంత్ర అభ్యర్థి), 22. బొమ్మిడి సన్నిరాజ్(స్వతంత్ర అభ్యర్థి), 23. బందారు రామమోహన్ రావు(స్వతంత్ర అభ్యర్థి), 24. భీమేశ్వరరావు చిక్కా(స్వతంత్ర అభ్యర్థి), 25. మాకే దేవిప్రసాద్(స్వతంత్ర అభ్యర్థి), 26. మెర్ల శాస్త్రులు(స్వతంత్ర అభ్యర్థి), 27. మోకన అంబేద్కర్(స్వతంత్ర అభ్యర్థి), 28. రాజపూడి(స్వతంత్ర అభ్యర్థి), 29. జెటి రామారావు(స్వతంత్ర అభ్యర్థి), 30. రేవులగడ్డ మహేష్ బాబు(స్వతంత్ర అభ్యర్థి), 31. వానపల్లి శివగణేష్(స్వతంత్ర అభ్యర్థి), 32. యం.శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి), 33. శ్రీనివాస్ విష్ణువర్ధుల(స్వతంత్ర అభ్యర్థి), 34. జి.వి. సుందర్(స్వతంత్ర అభ్యర్థి), 35. హాసన్ షరీఫ్. అభ్యర్థులు తుది పోటీలో ఉన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**కైకలూరు ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):** విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా క్రీడల్లో కూడా రాణించి అన్ని రంగాలలో ముందుండాలని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆకాంక్షించారు.శుక్రవారం కైకలూరు భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో భాష్యం వెస్ట్ జోన్ విద్యాసంస్థలలోని బాలికలకు "ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్" ను ఘనంగా ఆరంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కామినేని. శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలందరూ శారీరకమైన వికాసంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందించుకొని అన్ని రంగాలలో ముందుండడానికి ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, ఆ విధమైన ప్రయత్నం చేస్తున్న భాష్యం విద్యాసంస్థల యాజమాన్యం అభినందనీయులని ప్రశంసించారు. ఈ విధమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తెలిపారు. వెస్ట్ జోన్ భాష్యం విద్యా సంస్థల జెడ్ఈవో శ్రీమన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ



విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి భాష్యం విద్యాసంస్థలు ఎప్పుడూ వారి వెన్నంటి ఉంటాయని, చరిత్రను మార్చే శక్తి కేవలం తరగతి గదిలోనే ఉంటుందని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలి

నూజివీడు, ఫిబ్రవరి14 ప్రభాతవార్త: వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఫిబ్రవరి 27న ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా, శుక్రవారం నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ గురించి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ఎమ్మెల్సీ బూత్ ఇంచార్జీలకు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన నూజివీడు పట్టణంలో పలువురుని కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యావంతులు, మేధావులు కూటమి అభ్యర్థులను బలపరిచి వారికి విజయం చేకూర్చాలని అన్నారు.ఎమ్మెల్సీ డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి పార్థసారథి నూజివీడు బార్ అసోసియేషన్ కు వెళ్లి అక్కడి న్యాయవాదులు తో ముచ్చటించి, రానున్న శాసనమండలి ఎన్నికలలో కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులు అందరూ కలిసి మంత్రి పార్థసారథి నీ ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని న్యాయవాదులు ఆయనకు తెలియజేశారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కే . విక్రమ్ కుమార్ న్యాయవాదులు గోళ్ళ ప్రసాద్, నక్కన బోయిన మురళీకృష్ణ, మల్లవల్లి కాసులు, పరస నాగరాజు, ఇతర న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా ఆంజనేయులు



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 14 :నూతనంగా కొయ్యలగూడెం మండల సిపిఐ పార్టీ కార్యదర్శిగా తాడిగడప ఆంజనేయరాజు . ఈ సందర్భంగా ఆంజనేయరాజు మాట్లాడుతూ మండలంలో అనేక భూ పోరాటాలకు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతూ, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలలో టీడీపి పార్టీ ఆఫీస్ లో ప్రచార ప్రణాళిక సమావేశం అనంతరం మండలంలోని విద్యా రోహిణి డిజిటల్ స్కూల్ లో ప్రచారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ,AP ట్రైకర్ చైర్మన్– పోలవరం టిడిపి కన్వీనర్ బోరగం శ్రీనివాసులు, ఎమ్మెల్సీ అబ్జర్వర్ పుచ్చకాయల విజయ్ ప్రారంభించారు.ఎమ్మెల్యే బాలరాజు స్కూల్ అధ్యాపకులతో మాట్లాడుతూ మీరు అత్యంత మేధస్సు కలిగిన గ్రాడ్యుయేట్లు, మీకు ఒకరు చెప్పాల్సిన అవసరం లేదు. గత ప్రభుత్వం మిమ్మల్ని ఎంత ఇబ్బంది పెట్టింది, ఏవిధమైన సిపిఎస్ రద్దు లాంటి ప్రచారాలు చేసింది చూసారు. ఈ 6 నెలల్లో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఎంత నిబద్ధతతో అభివృద్ధి చేస్తుంది చూశారు. కాబట్టి మన ప్రభుత్వం నిర్ణయం చేసిన ఉమ్మడి గోదావరి జిల్లాల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ని 1వ నెంబర్ వారి పేరు ముందు వ్రాసి మీ అమూల్యమైన ఓటు ను వినియోగించి, అత్యంత ఓటు మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని గెలిపించాలి

### - ఎమ్మెల్యే నాయకర్,కొత్తపల్లి, పొత్తూరి





నరసాపురం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి, పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరుతూ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా, శుక్రవారం ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం నర్సాపురం పట్టణంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సన్ షైన్ స్కూల్, మున్సిపల్ ఆఫీస్, ఆర్. డి. ఒ ఆఫీస్, నర్సాపురం ఎం. పి. డి. ఒ ఆఫీస్, చిన్నమామిడిపల్లి నిష్కలేటి హైమవతి హై స్కూల్, నర్సాపురం కోర్టు లలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లు ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1.వ ప్రాధాన్యత ఓటు పేరా బత్తుల రాజశేఖరం కు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ అధ్యక్షులు జక్కం బాబ్జి,నర్సాపురం పట్టణ జనసేన, టిడిపి అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ,కొల్లు పెద్దిరాజు, టిడిపి నర్సాపురం మండల అధ్యక్షులు వాజాడ ఉమ, వలవల నాని, బందెల రవీంద్ర,జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పైల వసంతరావు, వాటర్ డిస్ట్రిబ్యూటరి కమిటీ ఉపాధ్యక్షులు గుబ్బల మార్రాజు,ఒడుగు ఏసుబాబు, గణేష్ శ్రీరామ్,గంటా కృష్ణ, శంకు భాస్కర్ నాయుడు, పాలూరు బాబ్జి, బల్ల వెంకటేశ్వరరావు, వర్క్‌షాప్ నవీన్, అంబటి అరుణ, టిడిపి మహిళా పట్టణ అధ్యక్షురాలు వాకా ఉమ, గుడాల సునీత, జనసేన వీర మహిళలు తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా ఆధ్వర్యంలో ఇంటింటి కి ప్రచారం



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 14 :రాజవరం గ్రామంలో తెదేపా కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా నిలబడినటువంటి పేరా బత్తుల రాజశేఖర్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెదేపా నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సుధిని సత్యనారాయణ ,కాకర్లమూడి రాజేశ్వరరావు, గర్భికూటి శ్రీనివాసరావు జనసేన నాయకులు కోన రాజకుమార్, అనంతల సత్యనారాయణ, పాల్గొన్నారు

## చింతలపూడి శాసనసభ్యులకు తాడువాయి మహాశివరాత్రికి ఆలయ కమిటీ ఆహ్వానం

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : మండలంలోని తాడువాయిలో జరగనున్న మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను శుక్రవారం చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత విశ్వేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవమునకు ఆలయ కమిటీ వారు శాసనసభ్యులు రోషన్ కుమార్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు పిన్నమనేని నాని, ఎస్ ఎస్ ఇస్మాయిల్ ,పొన్నగంటి అనిల్ ,రూపా సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.




## నూకాలమ్మ అమ్మవారికి వెండి చీర తయారీకి వెండి బహుకరణ

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి వెండి చీర తయారీకి రొంగల వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు 11 తులాల వెండిని,మంగళ్లి సత్యనారాయణ, భారతి దంపతులు ఐదు తులాల వెండిని శుక్రవారం సమర్పించినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



## ముత్యాలపల్లి మోడీ గ్రామంలో భారీగా లీకైన ప్రధాన కుళాయి పైప్

మొగల్తూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త. మొగల్తూరు మండలం ముత్యాలపల్లి మోడీ మరియు కొత్త కాయల తిప్ప గ్రామాలను కలుపుతూ ఉన్న రహదారిలో భారీగా లీకైన ప్రధాన పైప్లైన్ శుక్రవారం దీనివలన పలు గ్రామాలకు నీరు సప్లై జరుగుతుంది దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి దీనికి సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు



## సోలార్ పలకలు ఏర్పాటుపై అవగాహనా కార్యక్రమం

అత్తిలి – ఫిబ్రవరి 14 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల విద్యుత్ వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్ మార్చుకుని విద్యుత్ బిల్లు తగ్గించు కోవాలని ట్రాన్స్ కో అధికారులు సూచించారు.సోలార్ పలకలు అమర్చుకున్న వారికి ప్రభుత్వం రాయితీ ఒక కిలోవాటికి 30 వేలు,రెండు కిలోవాట్లకి 60 వేలు మూడు కిలో వాట్లకి 78 వేల రూపాయలు ప్రభుత్వం రాయితీ ఇస్తున్నద ని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకై అత్తిలి గ్రామంలో సాదికాన కళ్యాణ మండపం నందు శనివారం ఉదయం 10 గంటలనుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీరు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడే సోలార్ వండర్స్ కూడా అందుబాటులో ఉంటారని నచ్చిన వారితో సోలార్ పలకలు వేయించుకో వచ్చని తెలిపారు. మరిన్ని వివరాలు కోసం లైన్మెన్ గాని, అత్తిలి ఏఈ ని కాని సంప్రదించాలని కోరారు.

## చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేస్తాం

నూజివీడు, ఫిబ్రవరి14 ప్రభాతవార్త: చింతలపూడి ప్రాజెక్ట్ ను పూర్తి చేసి, నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తామని రాష్ట్ర మంత్రి పార్థసారథి అన్నారు. శుక్రవారం ఆయన నూజివీడులో మాట్లాడుతూ .అలాగే గొప్ప విజన్ ఉన్న యువ నాయకుడు మన నారా లోకేష్ బాబు అన్నారు.ఎంతో అనుభవం చిత్త శుద్ధి ఉన్న మన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని పేర్కొన్నారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది అన్నారు, రూ. 20 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నూజివీడు నియోజకవర్గంలో త్వరలో పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము కూటమి ప్రభుత్వం అని తెలియ జేశారు. ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు.రాష్ట్రంలో రూ. 16 వందల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేదలకు పెన్షన్ ను రూ. 3 వేల నుండి రూ. 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. వికలాంగులకు రూ. 6 వేలు పెన్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని మంత్రి పేర్కొన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.త్వరలో తల్లికి వందనం అందిస్తామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా ఇళ్లు కట్టించే భాధ్యత కూటమి ప్రభుత్వానిదని అన్నారు, కూటమి ప్రభుత్వంలో యువతకు లక్షల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు,రానున్న 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని అన్నారు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు.ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళినుండి అందించామని , రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో,అబ్జర్వర్ మల్లెల రాజశేఖర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్, పి,సత్యన్నారాయణ, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు, జగదీష్, తెలుగుదేశం, , నాయకులు, కార్యకర్తలు,తెలుగుదేశం సభ్యులు , ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## మంచిలి లో ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారం.

అత్తిలి – ఫిబ్రవరి 14 ( ప్రభాత వార్త ): తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు ఆరిమిల్లి మంచిలి లో ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారం. అత్తిలి – ఫిబ్రవరి 14 ( ప్రభాత వార్త ): రాధాకృష్ణ ఆదేశాల మేరకు ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టబద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం అత్తిలి మండలం మంచిలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు శిరగాని నాగేశ్వరరావు ( నాగు) ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల తో కలిసి మొదటి విడత ప్రచారాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అత్తిలి – ఫిబ్రవరి 14 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం పాలూరు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అత్తిలి కి చెందిన యండమూరి నవీన్ కుమార్ అనే యువకుడు మృతి చెందినట్లు అత్తిలి ఏ ఎస్ ఐ మూర్తి తెలిపారు. మృతుడు నవీన్ కుమార్ మరో స్నేహితుడు జక్కంశెట్టి హరిన్ ఒక మోటారు సైకిల్ పైన మరో ఇద్దరు స్నేహితులు వేరొక మోటార్ సైకిల్ పైన ఈ నెల 12 న భీమవరం నుండి అత్తిలి వస్తుండగా పాలూరు వద్ద ట్రక్ ఆటో ఢీ కొట్టటంతో నవీన్ కుమార్ , హరిన్ గాయపడ్డారు .నవీన్ కుమార్ ను చికిత్స నిమిత్తం ఏలూరు ఆశ్రమ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ 13 వ తేదీ రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. నవీన్ తండ్రి దుర్గారావు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .


## పట్టభద్రుని నియోజక అభ్యర్థి ని గెలిపించండి



అత్తిలి – ఫిబ్రవరి 14 ( ప్రభాత వార్త ):ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కొరకు తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండలం గుమ్మంపాడు గ్రామంలో నందు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్,కూటమి నాయకులు మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు , ఆల్తి సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు , దాసం బాబ్జి , ముత్యాల నాగేశ్వరరావు , పూతి నీ డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

## బాధిత విద్యార్థి కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక సాయం

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :చెరువులో పడి మృతి చెందిన సీతంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థి గణేష్ కుటుంబానికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు తోట ఎడ్వాడా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు చేయి చేయి కలిపారు 33 వేల రూపాయలు నగదును సమకూర్చి శుక్రవారం బాధ్యత కుటుంబానికి వెళ్లి ఎంఈఓ ఏవిఎన్వి ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తోట ఎడ్వర్డ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థి చెరువులో పడి మృతి చెందటం నేటికి తాము జీర్ణించుకోలేకపోతున్నామన్నారు తమ వంతు కర్తవ్యం గా మానవతా దృక్పథంతో ఈ విషయం తెలిపిన వెంటనే ఉపాధ్యాయులందరూ స్పందించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ నగదును ఈరోజు అంతసేపు జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత రాజ్యలక్ష్మి విజయకుమార్ రామకృష్ణ ఉపాధ్యాయులు ఉన్నారు.



## పురుగుమందులు వినియోగం పై రైతులకు అవగాహన సదస్సు

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 14,ప్రభాత వార్త : ఏలూరు లోని స్థానిక కొవ్వలి గ్రామంలో సింజంట ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో వరి పంటకు ఉపయోగించే కలుపు మందు, పురుగుల మందు, దోమల మందు వినియోగంపై సింజంట ఎరువుల కంపెనీ టెరిటరీ మేనేజర్ ఎమ్. నరేంద్ర రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింజంట ఎరువుల కంపెనీకి సంబంధించిన వెస్టోరియా మందును వరిలో దోమ తెగులు రాకుండా ఉపయోగపడుతుందని తెలియజేశారు. విస్టోరియా దోమ తెగులు సంబంధించిన మందును ఎకరానికి 50 గ్రాములు చొప్పున కలిపి ఉపయోగించాలని తెలియజేశారు. సింజంట కంపెనీకి చెందిన ఆల్టీసీమా అను కలుపుమందును ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా కొవ్వలి గ్రామంలో డెమో చేశామని టెరిటరీ మేనేజర్ ఎమ్.నరేంద్ర తెలియజేశారు. దొడ్డపనేని శివరామకృష్ణ అనే రైతు పొలంలో అల్టిసీమా కలుపు మందును డెమో చేశాక వరి పంట లో కలుపు మొత్తం పోయి మంచి ఫలితాలు వచ్చాయని రైతు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కలుపు మందు వాడడం వలన చేను పచ్చదనం పోకుండా ఉంటుందని తెలియజేశారు.




ఈ కలుపు ముందును అత్యాధునిక టెక్నాలజీతో, అన్ని సిగ్మెంట్లలో తుంగ, ఆకు, గడ్డి జాతికి సంబందించిన మందులు అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింజంటా కంపెనీ టెరిటరీ మేనేజర్ ఎమ్. నరేంద్ర, ఎండిఓ ఎన్. నాగబాబు, ఎండిఓ కే. నాగబాబు, టిఎండిఈ ఎన్. శ్రీనివాస్ మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య 104వ జయంతి

లింగపాలెం జనవరి 14 ప్రభాతవార్త..... ఈ సందర్భంగా చింతలపూడి టిడిపి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం, రాజీవ్ థామస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. మారుమూడి థామస్ మాట్లాడుతూలి సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో కార్మిక చట్టాలు అమలు చేసి ఉమ్మడి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా ఉండేలా చట్టాలను తీర్చిదిద్దారని సీఎం గా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్, దళిత నాయకులు కలకుర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూలి కర్నూలులో ఉన్న విమానాశ్రయానికి దామోదరం సంజీవయ్య గారు పేరుని గత వైసీపి ప్రభుత్వం మార్చి దళితులకు విలువ లేకుండా చేసిందని , తీసివేసిన పేరును యధావిధిగా సంజీవయ్య విమానాశ్రయంగా పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేస్తున్నామని, అదేవిధంగా దామోదరం సంజీవయ్య గారికి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు నరం లెనిన్, నర్సింగ రామారావు అక్షర రిపోర్టర్ కృపావరం, కందికొండ రాజు, బోడ సాగర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## అత్తిలి లో అంగన్వాడీలకు శిక్షణ



అత్తిలి– ఫిబ్రవరి 14 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో పోషణ బీ పడాయి బీ కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఐసిడిఎస్ పర్యవేక్షకురాళ్లు ఎం.శ్రీదేవి, పి మహాలక్ష్మి, కె . కుమారి పోషకాహార ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్యం, తల్లితండ్రులు , కమ్యూనిటీ మొబలైజేషన్ ,పోషణ ట్రాకర్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. బీపీసీ ఆర్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ వార్షిక సమావేశం

ఏలూరు టౌన్, ఫిబ్రవరి 14,ప్రభాత వార్త : పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం వార్షిక సమావేశం మరియు 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సంఘ సభ్యులు సత్కార సభను శుక్రవారం ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందుల వీరభద్రరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా వై నరసింహారావు విశ్రాంత సూపరింటెండెంట్, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఎం శేఖర్ బాబు విచ్చేశారు. 75 వసంతాలు పూర్తయిన సభ్యులకు ఆత్మీయ సత్కార వేడుక. వేదిక పై నిర్వహించారు. సన్మాన గ్రహీతలు వై నరసింహారావు, వై వేళాంగిణి, ఎన్ ప్రజారాజ్యం, ఎస్ వి వి సూర్యనారాయణ, ఎంఎ రజాక్ ,ఎస్ శకుంతలమ్మ, వెలగా వీరయ్య ,ఏ ఆశీర్వాదం తో 75 వసంతాలు పూర్తి చేసుకున్న 15 మందికి సభ్యులకు శాలువాలు కప్పి, పూలదండలువేసి జ్ఞాపకాలు అందజేశారు. వారికి తోటి సంఘ సభ్యులు, ఆత్మీయులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో సంఘ ప్రధాన కార్యదర్శి తానేటి భాస్కర్ కుమార్ ఉపాధ్యక్షులు ఎన్ వి రామారావు కోశాధికారి కొఠరు మల్లికార్జునరావు మరియు సభ్యులు దండు వెంకట సుబ్బారాజు, గద్దె సత్యనారాయణ,కె సూర్యచంద్రం, కె వెంకటరావు, మంతెన సుబ్బరాజు, డిప్యూటీ లైబ్రేరియన్ ఎ నారాయణ తదితర విశ్రాంత సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు..

ఏలూరు,ఫిబ్రవరి 14 ( ప్రభాత వార్త ):పదో తరగతి పరీక్షల నిర్వహణకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 17 నుంచి మొదలయ్యే పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా పత్రాలు భద్రపర్చే కేంద్రంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ , 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 133 కేంద్రాల్లో 25,179 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ నుండి 793 , మంది విద్యార్థులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. . విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని, సంబంధిత సమయాలను ముందుగా పత్రికా ముఖంగా తెలియజేయాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 6 ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని కేంద్రాల వద్ద 163–బి సిఆర్ పిసి సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. 11 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలతోపాటు స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమీషనర్లకు, డి.పి.ఓ కు ఆదేశించారు పరీక్షా కేంద్రాల వద్ద, స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ కు సూచించారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, డి.ఆర్.ఓ వి. విశ్వేశ్వరరావు, డి.ఈ.ఓ వెంకటలక్ష్మమ్మ, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఉప రవాణా కమీషనరు షేక్ కరీమ్, జిల్లా ఖజానా అధికారి టి. కృష్ణ, డి.ఎం.హెచ్.ఓ డా. ఆర్. మాలిని, ఆర్.టి.సి. డిఎం. బి. వాణి, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు, ఆర్.ఐ.ఓ , పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐ టి డి ఐ ఏ కె ఆర్ పురం కార్యాలయంలో మాజీ సీఎం దామోదరం వర్ధంతి కార్యక్రమం



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త ఐ. టి. డి. ఏ. కె. ఆర్. పురం కార్యాలయంలో కె. రాములు నాయక్, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ. టి. డి. ఏ., కె. ఆర్. పురం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య 104 జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నందు వివిధ అదికారులు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుల్వామా దాడిని స్మరించుకున్న ఎన్సిసి విద్యార్థులు

చింతలపూడి ప్రభాత వార్త : చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి విద్యార్థి లు పుల్వామా దాడిని స్మరించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు అనుమతితో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారిని లెఫ్టినెంట్ జి జీవన్ మౌనిక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా 2019 చూపించారు. ఈ దాడిలో అమరులైన 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.ఇలాంటి దాడులు వలన జరిగే నష్టాల గురించి క్లుప్తంగా వివరించారు. చివరిగా మౌనం పాటించడం ద్వారా ఈ కార్యక్రమా న్ని ముగించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ విభాగ అధ్యాపకులు సురేష్ , 70 మంది విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు



# ఆడియన్స్‌కి 'తండేల్' థాంక్స్

## అక్కినేని నాగచైతన్య

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి మ్యూజికల్ బ్లాక్ బస్టర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలతో ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈ చిత్రం అన్ని చోట్ల దుల్లగొట్టే రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని సొంతం చేసుకుంది. ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకులు సినిమాపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన 'తండేల్' హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా 'తండేల్' టీం బ్లాక్ బస్టర్



లవ్ సునామీ థాంక్ యూ మీట్ నిర్వహించారు. శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో జరిగిన ఈ వేడుకకు భారీ సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఈ వేడుకలో నాగాచైతన్య, సాయిపల్లవి స్టేజ్ పై డ్యాన్స్ చేయడం ప్రేక్షకులని విశేషంగా అలరించింది. థాంక్ యూ మీట్ లో హీరో అక్కినేని నాగ చైతన్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. 'తండేల్' సినిమా ప్రయాణం శ్రీకాకుళంతోనే మొదలైయింది. ఇక్కడికి రావడం చాలా ఆనందంగా వుంది. చందు, కార్తిక్ ఐడియా చెప్పినప్పుడు మొదట ఇక్కడికే వచ్చాను. మీతో మాట్లాడిన తర్వాత తండేల్ రాజు క్యారెక్టర్‌కి ఒక డిజైన్ దొరికింది. ఈ రోజు ఆ క్యారెక్టర్‌కి అందరూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారంటే అది మీ వల్లే. మీ అందరికీ థాంక్. శ్రీకాకుళం ఓ అద్భుతం. నాకు శ్రీకాకుళం యాస చాలా ఇష్టం. దద్దా చెప్పాను కదా ఈపాలి యేట దుల్లగొట్టేద్దామని. మన తండేల్ సినిమా ఇక రాజులమ్మ జాతరే. సాయి పల్లవికి థాంక్ యూ. వాసు, అరవింద్ లేకపోతే ఈ జర్నీ వుండేది కాదు. ఈ ఈవెంట్‌ని జాగ్రత్తగా ఆర్గనైజ్ చేసిన పోలీసువారికి, సహకరించిన అందరికీ థాంక్ యూ సో మచ్. థాంక్ యూ శ్రీకాకుళం. లవ్ యూ ఆల్ అన్నారు. హీరోయిన్‌సాయిపల్లవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరినీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఈకథ ఇక్కడే మొదలైయింది. సక్సెస్ మీట్ మీ అందరినీ కలవడం ఆనందంగా వుంది. మీ లైఫ్‌ని స్క్రీన్‌పై తీసుకురావడానికి పర్మిషన్ ఇచ్చిన మీ అందరికి థాంక్ యూ. ఇది చాలా స్ఫూర్తివంతమైన కథ. ఈ సినిమా చేయడం నాకు ఓ భాగ్యం. ఇలాంటి కథ నేనుచేస్తానని నమ్మినందుకు దర్శక నిర్మాతలు థాంక్‌యూ. ఈ సినిమా మీ అందరికీ నచ్చడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. చైతు చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమాపై ఆయన చాలా నమ్మకం పెట్టారు. మా టీం అందరూ చాలా నమ్మకం పెట్టుకున్నాం. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, థాంక్ యూ శ్రీకాకుళం. ఈ జనం చూసి షాక్ అవుతున్నాను. ఈ కథ ఒక్కడే పుట్టింది. డి మత్స్యలేశ్యం ప్రజలందరికీ థాంక్ యూ. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, సిక్కోలు జనాలు దుల్లగొడతారని విన్నాను. ఇప్పుడు చూస్తున్నాను. కథ ఇక్కడే ఆజ్యం పోసుకుంది. ఉత్తరాంధ్ర మీద సినిమా తీస్తే అన్ని దిక్కులు దద్దరిల్లిపోతాయని ఇప్పుడు నాకు అర్థమైంది.

# 'అరి వీర భయంకర' ప్రారంభం

యూనివర్సల్ క్రియేటివ్ స్టూడియోస్, శ్రీకర్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై శేషు బాబు. సీహెచ్, కాసుల రామకృష్ణ నిర్మిస్తున్న సినిమా "అరి వీర భయంకర". ఈ చిత్రానికి కిషన్ ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్సా ఖాన్, వైదిక, ఐశ్వర్య, కనిక మోంగ్యా, అర్చనా రాయ్, డెబొర, అమిత శ్రీ, శృతి రాజ్, సోమదత్త, నాగ మహేశ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో "అరి వీర భయంకర" సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభ మైంది. ఈ కార్యక్రమంలో నిర్మాత శేషు బాబు. సీహెచ్. మాట్లాడుతూ, పూజా కార్యక్రమాలతో మా అరి వీర భయంకర సినిమా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. మా యూనివర్సల్ క్రియేట్ స్టూడియోస్, రామకృష్ణ శ్రీకర్ మూవీ మేకర్స్‌తో కలిసి సినిమాను నిర్మిస్తున్నాం. దర్శకత్వ శాఖలో అపార అనుభవం ఉన్న కిషన్ దర్శకత్వంలో మూవీ నిర్మించడం సంతోషంగా ఉంది. రెండేళ్లుగా ఈ ప్రాజెక్ట్ మీద వర్క్ చేస్తున్నాం. మీ అందరి సపోర్ట్‌తో త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అన్నారు. నటుడు నాగ మహేశ్ మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమాలో ఓ మంచి పాత్రలో నటిస్తున్నాను. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకులు కిషన్‌కి థ్యాంక్స్. డెడికేషన్ ఉన్న మంచి టీమ్ ఈ మూవీకి పనిచేస్తున్నారు. ప్రేక్షకులకు నచ్చే అన్ని ఎలిమెంట్స్ ఈ మూవీలో ఉన్నాయి. ఒక మంచి చిత్రంతో త్వరలోనే మీ ముందుకు వస్తాం అన్నారు. హీరోయిన్ డెబొర మాట్లాడుతూ, నేను మోడలింగ్ చేస్తుంటాను. ఈ చిత్రంతో హీరోయిన్‌గా మీకు పరిచయం కావడం సంతోషంగా ఉంది. అరి వీర భయంకర మూవీలో అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్. ఒక డెడికేటెడ్ టీమ్‌తో వర్క్ చేస్తున్నాను. మా మూవీ మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా అన్నారు. హీరోయిన్ వైదిక మాట్లాడుతూ, నేను తెలుగులో నటిస్తున్న మూడో చిత్రమిది. డైరెక్టర్ కిషన్ అరి వీర భయంకర సినిమా స్క్రిప్ట్ చెప్పినప్పుడు ఈ మూవీలో తప్పకుండా నటించాలని అనుకున్నాను. వెంటనే ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పాను. లవ్, ఎమోషన్, ఎంటర్ టైన్‌మెంట్ అన్నీ ఉన్న చిత్రమిది. మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకునే చిత్రమవుతుంది అన్నారు. డైలాగ్ రైటర్ పోలూరు ఘటికాచలం మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమా టైటిల్ చూసి యూత్ ఫుల్ మూవీ అనుకుంటున్నారు కానీ ఇది అన్ని వర్గాల ఆడియెన్స్‌కు నచ్చేలా ఉంటుంది. లవ్, ఎంటర్ టైన్‌మెంట్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చే సెంటిమెంట్ ఉంటుంది. ఒక కొత్త కాన్సెప్ట్‌తో ఈ ఏడాది మీ ముందుకురాబోతున్న సినిమా ఇది. మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ అర్చనా రాయ్ మాట్లాడుతూ, నేను చాలా మూవీస్ చేశాను. అరి వీర భయంకర సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో ప్రతి క్యారెక్టర్ యూనిక్‌గా ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు గూస్ బంప్స్ వస్తాయి. టాలెంటెడ్ కాస్ట్ అండ్ క్రూ పని చేస్తున్నారు. అరి వీర భయంకర సినిమా సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నా అన్నారు. హీరోయిన్ అమిత శ్రీ మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమాలో ఇంపార్టెంట్ క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. ఇది నాకు తెలుగులో రెండో మూవీ. వండర్ ఫుల్ టీమ్ ఈ సినిమాకు వర్క్ చేస్తోంది. నాకు ఈ మూవీలో ఆఫర్ ఇచ్చిన దర్శక నిర్మాతలు థ్యాంక్స్. మీ అందరికీ హ్యాపీ వాలెంటైన్స్ డే. అన్నారు. హీరోయిన్ కనిక మోంగ్యా మాట్లాడుతూ, మా అరి వీర భయంకర సినిమా ప్రారంభోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కిషన్‌కి ప్రొడ్యూసర్స్ శేషు బాబు, రామకృష్ణకి థ్యాంక్స్. మిమ్మల్ని ఇంప్రెస్ చేసే మంచి స్క్రిప్ట్‌తో ఈ సినిమా చేస్తున్నారు మా డైరెక్టర్. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య మాట్లాడుతూ, మా అరి వీర భయంకర మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన మీ అందరికీ థ్యాంక్స్. ఒక సక్సెస్ ఫుల్ సినిమాలో పార్ట్ అవుతున్నందుకు సంతోషంగా ఉంది. న్యూ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తప్పకుండా విజయాన్ని సాధిస్తుంది అన్నారు.



# 'జగన్నాథ్' టీజర్ లాంచ్

భరత్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై భరత్, సంతోష్ దర్శకత్వంలో, పీలం పురుషోత్తం నిర్మాణంలో తెరకెక్కుతున్న మూవీ జగన్నాథ్. రాయలసీమ భరత్, ప్రీతి జంటగా నటిస్తున్న ఈ మూవీ టీజర్‌ను, పోస్టర్‌ను ముఖ్య అతిథిగా పాల్గొన్న రాక్‌స్టార్ మంచు మనోజ్ రిలీజ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఘనంగా జరిగిన జగన్నాథ్ మూవీ టీజర్ లాంచ్ వేడుకలో జబర్దస్త్ కామెడియన్స్ అప్పరావు, వినోదిని, గడ్డం నవీన్ పాల్గొని వినోదం పంచారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ, జగన్నాథ్ మూవీ టీజర్ చాలా అద్భుతంగా ఉంది. తమ్ముడు ఖిరాయలసీమఖి భరత్ చేసిన ఫస్ట్ మూవీ అయినప్పటికీ ఎంతో ప్రొఫెషనల్‌గా చేశాడు. చిత్రయూనిట్‌లో ప్రతిఒక్కరి కష్టం కనిపిస్తోంది. భరత్ ఫ్రెండ్స్ అంతా ముందుకు వచ్చి ఈ సినిమా నిర్మాణంలో పాలుపంచుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ రోజుల్లో సినిమా తీయడం అంత ఈజీ కాదు. అలాంటి పరిస్థితుల్లో ఎంతో ఫ్యాషన్‌తో ఈ సినిమా తీశారు. కోటి రూపాయలతో తీసిన సినిమా చిన్నది, వెయ్యి కోట్లతో తీసింది పెద్ద సినిమా అనడానికి లేదు. ఏదైనా సినిమానే. కాక పోతే, బాగుందా? బాగా లేదా? అనేదే ఉంటుంది. ఈ సినిమా జగన్నాథ్ మూవీ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్ మూవీ టీం అని అన్నారు. హీరో రాయలసీమ భరత్ మాట్లాడుతూ, మంచు మనోజ్ అన్న మంచి మనసున్న వ్యక్తి. జగన్నాథ్ మూవీ వేడుక కోసం ఆయన స్వచ్ఛందంగా వచ్చారు. నిజంగా గ్రేట్ పర్సన్. సినిమాల మీద ఇష్టంతో ఎంతో కష్టపడి ఇండస్ట్రీకి వచ్చాను అన్నారు.



# 'ప్రొడక్షన్ నం 1' సెకండ్ షెడ్యూల్ పూర్తి

తన తొలి మూవీ 'మేం ఫేమస్'తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీతో రాబోతున్నారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం సెకండ్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ షెడ్యూల్‌లో హైఎనర్జీ సన్నివేశాలు చిత్రీకరించారు. వీటిలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కింద్ ఆటో రేస్ సీక్వెన్స్, ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లు ఉన్నాయి, ఇవి థ్రిల్లింగ్ సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తాయి. అలాగే సుమంత్ ప్రభాస్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, సుదర్శన్, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మలతో కూడిన కామెడీ ట్రాక్‌లను చిత్రీకరించారు. రేలంగి, భీమవరం, సకినేటిపల్లి లంక, అంతర్వేది ఆలయ ప్రాంగణంతో సహా అందమైన లోకేషన్స్‌లో షూటింగ్ జరిగింది. ఈ షెడ్యూల్‌లో అనేక కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, లైలా, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్ షూటింగ్‌లో పాల్గొన్నారు. ఇప్పుడు టీం మూడవ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది, ఫిబ్రవరి చివరి వారంలో ప్రారంభమై మార్చి మిడ్ టైం వరకు కొనసాగనుంది. ఇందులో పాటలు, ఇతర కీలకమైన సన్నివేశాల చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంతో నిధి ప్రదీప్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను అండ్ రోహిత్ కృష్ణ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.



ఈ చిత్రానికి సాయి సంతోష్ సినిమాటో గ్రఫీని, నాగ వంశీ కృష్ణ సంగీతం అందిస్తున్నారు, ప్రొడక్షన్ డిజైనర్ ప్రవల్య, ఎడిటర్ అనిల్ కుమార్ పి., నటీనటులు: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను, రోహిత్ కృష్ణ తదితరులు. సాంకేతిక సిబ్బంది:
దర్శకత్వం – సుభాష్ చంద్ర, బ్యానర్ – రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్
డీవోపీ – సాయి సంతోష్, సంగీతం – నాగ వంశీ కృష్ణ
ఎడిటర్ – అనిల్ కుమార్ పి, ప్రొడక్షన్ డిజైనర్ – ప్రవల్య, సౌండ్ డిజైనర్ – నాగార్జున తాళ్లపల్లి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – మధులిక సంచన లంక, పీఆర్వో – వంశీ శేఖర్
మార్కెటింగ్– ఫస్ట్ షో.

# 'డార్క్ నైట్' టీజర్ రిలీజ్

పూర్ణ ప్రధాన పాత్రలో పి19 ట్రాన్స్ మీడియా స్టూడియోస్ పతాకంపై పటోళ్ళ వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం "డార్క్ నైట్". ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన కథ, వీకెండ్ లవ్, పి వి ఎస్ గరుడవేగా, 24 కిస్సెస్, కథ కంచికి మనం ఇంటికి, ప్రేమదేశం, మనమే వంటి చిత్రాలలో నటించిన త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), నటించగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ప్రస్తుతం సెన్సార్‌కి సిధమైంది. కాగా దర్శకుడు వి వి వినాయక్ చేతుల మీదుగా చిత్రానికి చెందిన రిలీజ్ ను సోనీ మ్యూజిక్ ద్వార విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైనమిక్ డైరెక్టర్ వి వి వినాయక్ మాట్లాడుతూ, సురేష్ రెడ్డి మా ప్రాంతం నుండి వచ్చి నిర్మాతగా తెలుగు సినీ పరిశ్రమకు డార్క్ నైట్ చిత్రంతో పరిచయం అయ్యారు చాలా సంతోషం. ప్రస్తుతం థ్రిల్లర్ కథ చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యూత్, పి19 ట్రాన్స్ మీడియా స్టూడియోస్ బ్యానర్‌లో తొలి చిత్రంగా పూర్ణ, త్రిగుణ్ మెయిన్ లీడ్‌గా వస్తున్న డార్క్ నైట్ తప్పక విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ చిత్రం విజయంతో ఆయన మరిన్ని చిత్రాలు తీసి తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నాను" అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, "మా సినిమా టీజర్ విడుదల చేసినందుకు డైనమిక్ డైరెక్టర్ వి వి వినాయక్ గారికి ధన్యవాదాలు. తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్‌గా వచ్చిన అవును 1, అండ్ అవును 2 చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది, ఆ చిత్రాలతోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా డార్క్ నైట్‌లో ఆమె నటన హైలెట్‌గా నిలుస్తుంది.



# 'నా లవ్ స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్

మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్లపై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న నా లవ్ స్టోరీ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను "ఆర్ఎక్స్ 100 చిత్ర దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేశారు. ఈ నా లవ్ స్టోరీ చిత్రానికి వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా అజయ్ భూపతి మాట్లాడుతూ, ఈ చిత్ర దర్శకుడు "వినయ్ గోను, నేను ఆర్జీవీ దగ్గర అసిస్టెంట్స్‌గా వర్క్ చేశాం. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా పోస్టర్‌ను లాంచ్ చేయడం నాకు చాలా హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా యూనిక్‌గా ఉంది. స్టూడెంట్స్ హాస్టల్ బ్యాక్ డ్రాప్‌లో జరిగే ఒక కొత్త తరహా ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. దర్శకుడు వినయ్ గోను ఈ సినిమా ద్వారా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అని దర్శక నిర్మాతలకు, చిత్ర యూనిట్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ చిత్ర దర్శకుడు వినయ్ గోను మాట్లాడుతూ, "మా పోస్టర్ లాంచ్ చేసిన నా దర్శక మిత్రులు అజయ్ భూపతి గారికి ధన్యవాదాలు" అని చెప్పారు. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ మాట్లాడుతూ, ఏం మాయ చేసావే లాంటి మ్యూజిక్ లవ్ స్టోరీకి సంగీతం అందించాలని ఎప్పటినుంచో అనుకుంటున్న నాకు డైరెక్టర్ వినయ్ అలాంటి అవకాశం దక్కింది ఈ అందమైన ప్రేమ కథకు అద్భుతమైన సంగీతాన్ని అందిస్తానని, మళ్లీ వచ్చే ప్రేమికుల రోజున ఇందులోని పాటలు అందరూ రింగ్ టోన్ పెట్టుకునేలా ఉంటాయన్న నమ్మకం ఉందని అన్నారు. ఈ చిత్రంలో లీడ్ రోల్‌లో నటిస్తున్న మోహిత్ పెద్దాడ మాట్లాడుతూ, ఒక మంచి లవ్ స్టోరీలో నటించే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని. మా టీమ్‌ని సపోర్ట్ చేసిన అజయ్ భూపతికి కృతజ్ఞతలు తెలియచేసారు.






# బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల

టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి



సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటివరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యి షూటింగ్ ప్రారంభం అయిందనే వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీని ఎంపిక చేయడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆమె చేసిన పాత్రలన్నీ బోల్డ్ పాత్రలే కావడంతో ఆషికి 3కి ఆ ఇమేజ్ తప్పుగా వెళ్తుందేమో అనే ఉద్దేశ్యంతో తప్పని సరి పరిస్థితుల్లో త్రిప్తి డిమ్రీని తొలగించారని సమాచారం.

# 'డ్యాన్స్ ఐకాన్2-వైల్డ్ ఫైర్' సీక్రెట్ స్క్రీనింగ్

డ్యాన్స్ లవర్స్ ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్" ఈనెల 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ షోకు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్‌లో డ్యాన్స్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. పంచభూతాల్లాంటి ఐదుగురు కంటెస్టెంట్స్ తమ పర్ ఫార్మెన్స్ లతో మెస్మరైజ్ చేయబోతున్నారు. ఈ రోజు మీడియా మిత్రులకు "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" 20 నిమిషాల సీక్రెట్ స్క్రీనింగ్ చేశారు. సాధారణంగా మూవీస్‌కు ప్రివ్యూ, ప్రీమియర్స్ వేస్తుంటారు. అలాంటిది ఫస్ట్ టైమ్ ఒక డ్యాన్స్ రియాల్టీ షోకు సీక్రెట్ స్క్రీనింగ్ చేసి ట్రెండ్ క్రియేట్ చేసింది ఆహా ఓటీటీ. సీక్రెట్ స్క్రీనింగ్ అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ, "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" సీక్రెట్ స్క్రీనింగ్ ద్వారా షో ఎలా ఉండబోతుంది అనేది మీ అందరికీ తెలిసి ఉంటుంది. సాధారణంగా తెలుగు నుంచి కంటెస్టెంట్స్‌ను సెలెక్ట్ చేస్తుంటాం. కానీ ఈసారి దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ ఆడిషన్ చేసి అందులో నుంచి పంచభూతాల్లాంటి ఐదుగురు వండర్ ఫుల్ కంటెస్టెంట్స్‌ను తీసుకున్నాం. వారికి పోటీ ఇచ్చే సత్తా ఉన్న తెలుగు కంటెస్టెంట్స్‌ను ఇప్పుడు సెలెక్ట్ చేయబోతున్నాం. "డ్యాన్స్ ఐకాన్ 1" విన్నర్ మన తెలుగు వాళ్లే. మరింత టఫ్ కాంపిటేషన్‌లో మన వాళ్ల టాలెంట్ చూపించాలనే ఇలా చేస్తున్నాం. మీరు చేసిన 60 సెకన్ల డ్యాన్స్ వీడియో మాకు పంపిస్తే అది చూసి ఎంట్రీలను తీసుకుంటాం. మూడు నెలల పాటు "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" షోను ప్రేక్షకులను ఎంజాయ్ చేయబోతున్నారు. ఎవ్రీ సెకండ్ వీక్ ఒక్కొక్కరు ఎలిమినేట్ అవుతుంటారు. కంటెస్టెంట్స్ తో పాటు మెంటార్స్ కూడా ఎలిమినేట్ అవుతారు. అలాగే వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ ఉంటాయి. వారు ఎవరు అనేది సస్పెన్స్ క్రియేట్ చేస్తుంది. ప్రతి శుక్రవారం 7 గంటలకు షో స్టార్ట్ అవుతుంది. షో కంప్లీట్ అయ్యాక ప్రేక్షకుల నుంచి పోల్ నిర్వహిస్తాం. 100 పాయింట్స్ లోపు ప్రేక్షకులు తమకు నచ్చినన్ని పాయింట్స్ ఇవ్వొచ్చు. ఆదివారం వరకు ఈ ఓటింగ్ కొనసాగుతుంది.



# కొత్త ఇసి నియామకానికి కమిటీ భేటీ!

## వచ్చేవారం రాజీవ్ కుమార్ పదవీకాలం పూర్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ మంగళవారం తన బాధ్యతలనుంచి వైదొలుగుతుండటంతో కొత్త ఎన్నికల కమిషనర్ నియామకానికి సెర్చ్‌కమిటీ సమావేశం అవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీలు సభ్యులుగా ఉన్న కమిటీ కొత్త ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను ఎంపికచేస్తుంది. సుప్రీం కోర్టులో ఇప్పటికే ఈ నియామకాలకు సంబంధించి పిటిషన్లు దాఖలయ్యాయి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాలపై వచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వమే అత్యధిక ఆధిపత్యంతో ఉంటుందని దీనివల్ల పారదర్శకత కొరవడుతుందని చెపుతూ ఈ పిటిషన్లు దాఖలు చేసారు. ఎన్నికల సంఘంలో నియామకాలపై దాఖలయిన ఈ పిటిషన్లను సుప్రీంకోర్టు ఈనెల 19న విచారణచేపట్టనున్నది. ప్రస్తుత ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ మంగళవారం పదవినుంచి దిగిపోతున్నారు. దీనితో రానున్న ఎన్నికల కొత్త ఛీఫ్ బీహార్ అసెంబ్లీ, వచ్చే ఏడాదిజరిగే బెంగాల్, తమిళనాడు ఆ తర్వాత వచ్చే అస్సాం, కేరళ అసెంబ్లీల ఎన్నికలను పర్యవేక్షిస్తారు. సెలక్షన్‌కమిటీ ఇప్పటికే ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు సమాచారం. రాజీవ్ కుమార్ 2022 మేనెలలో నియమితుల య్యారు. అప్పటినుంచి అనేక అసెంబ్లీ, పార్ల మెంటుఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసారు. జమ్ముకాశ్మీర్ తొలి అసెంబ్లీ ఎన్నికలను కూడా గత ఏడాది ఏప్రిల్ జూన్‌లో పూర్తిచేసారు. అలాగే రాష్ట్రపతి ఎన్నికను కూడా 2022, 2023లో నిర్వహించారు. కర్ణాటక, తెలంగాణెన్నికలతోపాటు మధ్యప్రదేశ్; రాజస్థాన్ ఎన్నికలు కూడా ఆయన ఆధ్వర్యంలోనే పూర్తి అయ్యాయి. గతవారంలోజరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఆయన పదవీకాలంపూర్తయింది. జనవరిలోనే ఢిల్లీ ఎన్నికల తేదీలు ప్రకటిసూనత రాజీవ్‌కుమార్ పదవినుంచి వెళ్లిన తర్వాత హిమాలయాల్లో కొంతకాలం విశ్రాంతి తీసుకోవా




లనిపిస్తోందని అన్నారు. రాజీవ్‌కుమార్ హయాం లో ఆయనపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఎక్కువగా కాంగ్రెస్‌పరంగానే వచ్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ కూడా భారీ ఎత్తున విమర్శలు చేసింది. విపక్షాలు నిరంతరం సిఇసి అధికార బిజెపివైపే సానుకూలంగా వ్యవహరిస్తున్నారని, అలాగే ఈవిఎంల పని తీరుపైనా విమర్శలు చేసారు. వీటిని హ్యాక్‌చేసే అవకాశం కూడా ఉందని ఆరోపణలు వచ్చాయి. అలాగే ఓటింగ్‌రోజువిడుదలచేసిన పోలింగ్ డేటాపైనా విమర్శలు వచ్చాయి. హర్యాన ఎన్నికల పరంగా గత ఏడాది ఈ విమర్శలు వచ్చాయి. ఓట్ల లెక్కింపులో వివరాలను ప్రకటించడంలో కావాలనే జాప్యం చేసారని ఆరోపించారు. రాజీవ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వం మధ్య క్విడ్‌ప్రోకో ఉందని కేజ్రీవాల్ భారీగానే ఆరోపించారు. వీటన్నింటినీ రాజీవ్‌కుమార్ నిర్ద్వందంగా కొట్టిపారేసారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించి పోల్‌డేటాను ఎవ్వరూ తారుమారుచేయలేరని ఎన్నికల్లో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోలేదన్నారు. ఎవరైనా చేయాలని చూసినాసిస్టమ్ అంగీకరించదని అన్నారు. ఈవీఎంలు హ్యాక్ చేయడానికి వీలులేనివని, వీటిపై వచ్చిన ప్రతి ఆరోపణ, ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించామని ఈ టెక్నాలజీ హ్యాక్‌చేయడం ఎవరితరం కాదని స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకే తాము కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేసారు.



## ఎలాన్ మస్క్ పిల్లలకు ప్రధాని మోడీ బహుమతులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా పర్యటనలో భాగంగా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బ్లెయిర్ హౌస్‌లో ప్రపంచ కుబేరుడు, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌తోనూ మోడీ భేటీ అయ్యారు. బ్లెయిర్ హౌస్‌లో మస్క్ తన సహజీవన భాగస్వామి షివోన్ జిలిస్ ముగ్గురు పిల్లలతో మోడని కలిశారు. ఈ సందర్భంగా టెస్లా అధినేత పిల్లలకు ప్రధాని కొన్ని పుస్తకాలను బహుమతులుగా ఇచ్చారు. వీటిలో నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ టాగూర్ రచించిన 'ది క్రెసెంట్ మూన్', విష్ణుశర్మ రచించిన పంచతంత్ర, ఆర్‌కె నారాయణ్ పుస్తకాలు ఉన్నాయి. దీనికి సంబంధించిన చిత్రాలను మోడీ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ మస్క్ కుటుంబాన్ని కలవడం సంతోషంగా ఉందని అన్నారు. అందులో మస్క్ పిల్లలు ఈ పుస్తకాలు చదువుతున్నట్లు కనిపించారు. మస్క్‌తో జరిగిన సమావేశంలో స్పేస్, మొబిలిటీ, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్థిరమైన అభివృద్ధి మొదలైన విషయాల్లో భారత్ యుఎస్‌కు చెందిన సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం గురించి చర్చించినట్లు ప్రధాని వెల్లడించారు. కాగా వీరి సమావేశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ మస్క్ భారత్‌లో వ్యాపారం చేయాలనుకుంటున్నారని అన్నారు. అయితే అధిక సుంకాల కారణంగా భారత్‌లో వ్యాపారాలు చేయడం కష్టమని పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంలో ప్రపంచ కుబేరుడు కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డిఒజిఇ) శాఖ సారథిగా ట్రంప్ పాలక వర్గంలో కీలక బాధ్యతలు చేపట్టారు. డోజ్ విభాగానికి వివిధ ప్రత్యేక అధికారాలిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడు తాజాగా సంతకం చేశారు. ఇటీవల కాలంలో ట్రంప్ పాల్గొంటున్న పలు కీలక భేటీల వేళ మస్క్ ఆయన వెంటే కనిపిస్తున్నారు. అయితే, ట్రంప్ ప్రభుత్వంలో మస్క్ జోక్యం ఎక్కువగా ఉంటుందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

# నేనూ ప్రేమలో పడ్డా..

## వాలెంటైన్స్‌డే సందర్భంగా తన ప్రేయసిని పరిచయం చేసిన లలిత్ మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ మరోసారి ప్రేమలో పడ్డారు. వాలంటైన్స్ డే సందర్భంగా తన ప్రేయసిని పరిచయం చేస్తూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఎన్నో ఏళ్ల తమ స్నేహ బంధం ప్రేమగా మారినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదృష్టం ఒక్కసారే వరిస్తుందని అంటారు. నిజమే కానీ నేను మాత్రం రెండుసార్లు అదృష్టవంతుడిని అయ్యా. 25 ఏళ్ల స్నేహం ప్రేమగా మారడమే అందుకు కారణం. మీరు కూడా ఈ అనుభూతిని పొందాలని కోరుకుం టున్నా. మీ అందరికీ ప్రేమికుల దినోత్సవ శుభాకాంక్షలు అని ఆయన పేర్కొన్నారు. స్నేహం నుంచి ప్రేమ వరకూ తమకు సంబంధించిన అపురూప క్షణాలతో రూపొందించిన ఓ స్పెషల్ వీడియోను ఆయన పంచుకున్నారు. అయితే తన ప్రేయసికి సంబంధించిన వివరాలను మాత్రం బయటపెట్టలేదు. పన్ను ఎగవేత, మనీలాండరింగ్ కేసులో దేశం విడిచి పారిపోయిన లలిత్ మోడీ 2010 నుంచి లండన్‌లో ఉంటున్నారు. మాజీ విశ్వసుందరి, బాలీవుడ్ నటి సుస్మితాసేన్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు 2022 జులైలో ఆయన ప్రకటించడం సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమెను పెళ్లి చేసుకోలేదని, భవిష్యత్‌లో చేసుకునే అవకాశముందంటూ అప్పట్లో వ్యాఖ్యానించారు. ఆమెతో దిగిన ఫొటోలు కూడా పంచుకున్నారు. సుస్మితాసేన్ మాత్రం ఈ ప్రేమ వ్యవహారం గురించి ఎక్కడా క్లారిటీ ఇవ్వలేదు. లలిత్ మోడీ ప్రకటన తర్వాత తనపై వచ్చిన విమర్శల గురించి మాత్రమే ఆమె ఓ సందర్భంలో మాట్లాడారు. విమర్శలను నేను పెద్దగా పట్టించుకోను. ఎందుకంటే, ఇది నా జీవితం. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలు అందరితో చెప్పాల్సిన అవసరం లేదు అని ఆమె బదులిచ్చారు. 61 ఏళ్ల లలిత్ మోడీకి గతంలో వివాహమైన విషయం తెలిసిందే. ఆయన సతీమణి మిలాన్ మోదీ 2018లో క్యాన్సర్‌తో కన్నుమూశారు.

## ప్రేమికుల రోజున అభ్యంతరకంగా కనిపించొద్దు

### పాట్నాలో హిందూశివభవాని కార్యకర్తల హెచ్చరికలు

**పాట్నా, ఫిబ్రవరి 14:** ప్రేమికులరోజు సందర్భంగా పాట్నానగరంలోని పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో అభ్యంతరకరరీతిలో కనిపించవద్దని హిందూ శివభవాని సేవ కార్యకర్తలు కర్రలు రాడ్లు చేతబట్టి వివిధ స్థలాల్లో తిరుగుతూ కనిపించారు. వలండేన్స్‌డేను పార్కుల్లోను, బహిరంగ ప్రాంతాల్లో నిర్వహించవద్దంటూ వారు హెచ్చరించారు. నగరంలోని వివిధ పార్కుల్లో తిరుగుతూ బహిరంగ ప్రాంతాల్లో అభ్యంతరకర అశ్లీలతను ప్రదర్శించవద్దని వ్యాప్తిచేయవద్దని హెచ్చరికలుజారీచేసారు. యువకులు, యువతులవద్దకు వెళ్లి పదేపదే హెచ్చరికలుచేయడం కనిపించింది. వలంటైన్స్‌డే అనేది పాశ్చాత్య సంస్కృతి అని హిందూదేశంలో ఎంతమాత్రం కొనసాగనీయబోమని వారు స్పష్టంచేసినట్లు సమాచారం. జైషేమహ్మద్ ఆత్మాహుతి బాంబర్ కారణంగా సిఆర్‌పిఎఫ్ కాన్వాయ్‌లోని 40 మంది సజీవదహనం అయ్యారని వారి స్మృతి వనాన్ని సందర్శించాలని సూచించారు. మేం ప్రేమికులకు వ్యతిరేకం కాదని, అశ్లీలతకు వ్యతిరేకమని, ప్రేమపేరుతో అశ్లీలతను ఎంతమాత్రం సహించేదిలేదని వారు చెపుతుండటం కనిపించింది. యుపిలోని మొరాదాబాద్‌లోకూడా భజరంగ్‌దళ్, భారతీయ సూఫీ ఫౌండేషన్‌లు కూడా వలంటేన్‌డే పాశ్చాత్య సంస్కృతికి నిదర్శనమని భారత్‌లో ఇలాంటి వాటికి తావు లేదని ఖండించాయి. వాటిని అమలుచేయనీయమని ఖరాఖండిగా చెప్పాయి. భజరంగ్‌దళ్ నాయకులు 12 బృందాలను ఏర్పాటుచేసి నగరంలో పెట్రోలింగ్ నిర్వహించాయి. 20 అదనపు బృందాలు కూడా ఇరుగుపొరుగు జిల్లాల్లో తనిఖీలు చేయడం ప్రారంభించాయి. భారతీయ సూఫీ ఫౌండేషన్ వలైంటేన్స్‌డే వేడుకలను వ్యతిరేకించింది. ఇలాంటి వాటివల్ల పిల్లలు పాడవుతారని పేర్కొంది.

## నేరస్తులతో అంటకాగిన ఆర్జేడీ సర్కార్

### లాలూ ప్రసాద్ యాదవ్‌పై బావమరిది ఆరోపణలు

**పాట్నా, ఫిబ్రవరి 14:** ఆర్జేడి అధినేత లల్లూప్రసాద్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నేరస్తులకు ఆశ్రయం ఇచ్చారని ఆయన స్వీయ బావమరిది సుభాష్ యాదవ్ సంచలన ఆరోపణలు చేసారు. కిడ్నాపర్లు, నేరస్తులతో సీఎం అధికార నివాసంలో ఒప్పందాలు చేసుకునేవారని ఆరోపించారు. వచ్చే అక్టోబరు నవంబరులో అసెంబ్లీ ఎన్నికలకు వెళుతున్న తరుణంలో సాక్షాత్తూ తన బావ, ఆర్జేడి అధినేత అయిన లాల్లూప్రసాద్‌పై సుభాష్‌యాదవ్ ఆరోపణలు చేయడాన్ని రాజకీయపార్టీలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి. బీహార్‌లో వచ్చే ఎన్నికల తర్వాత తాము ఎట్టి పరిస్థితుల్లోను బిజెపిని ప్రభుత్వం ఏర్పాటు చేయనీయబోమని లాల్లూ యాదవ్ ప్రకటించిన తర్వాత ఆయన బావమరిది ఈ వ్యాఖ్యలు చేయడం పార్టీవర్గాల్లో చర్చనీయాంశం అయింది. రబ్రీదేవి ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేసిన తన సమీప బంధువు శంకర్‌ప్రసాద్ టేక్రివాల్‌ను కిడ్నాప్‌చేసిన సంఘటనను ఈసందర్భంగా సుభాష్‌యాదవ్‌ప్రస్తావించారు. 2001లో కతిహార్‌నుంచి ఆయన్ను కిడ్నాప్ చేసారని, లాలూ విధేయుడు ప్రేమ్‌చంద్‌గుప్తా ఇందుకు సంబంధించి కిడ్నాపర్లతో డీల్ కుదిర్చి కిడ్నాపర్ల చెరనుంచి నాటి ఆర్థికమంత్రిని విడిపించారని గుర్తు చేసారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన టేక్రీవాల్ ఈ ఉదంతంతో రాజీనామాచేసారని అన్నారు. అవినీతి, కిడ్నాపు




లతోనే లాలూ, రబ్రీల హయాం నడిచిందని మాజీ ఎంపి కూడా అయిన సుభాష్ ఆరోపించారు. మాజీ సివాన్ ఎంపి మహ్మద్ షాబుద్దీన్ ఆనాటి ఫోర్బ్స్‌గంజ్ ఎమ్మెల్యే జకీర్ హుస్సేన్‌ఖాన్‌ను ఎంతో వత్తిడితెచ్చారని టేక్రీవాల్ బంధువును కిడ్నాపర్లనుంచి విడిపించేందుకు ఎంతో శ్రమపడ్డారన్నారు. లల్లూజీ ఇందులో మధ్యవర్తిగా వ్యవహరించారని, ప్రేమ్‌చంద్‌గుప్తా కిడ్నాపర్లతో డీల్ ఖరారు చేసారని ఆరోపించారు. వ్యక్తిగత కక్షతోనే సుభాష్ ఇలా ఆరోపణలు చేస్తున్నారని ఆర్జేడి ప్రతినిధి మృత్యుంజయ్ తివారి ఈ ఆరోపణలను కొట్టిపారేసారు. సుభాష్ ఏంచేసారనేది అందరికీ తెలిసిందేనని, సుభాష్‌తోపాటు ఆయన పెద్దన్న అనిరుద్ధప్రసాద్ యాదవ్ అలియాస్ సాధు యాదవ్‌లు అనేక అవకతవకలకు పాల్పడి నేరస్తులతో అంటకాగారని ఆరోపించారు. రానున్న ఎన్నికలకు సుభాష్ కుమారుడు చిరాగ్ పాస్వాన్ పార్టీనుంచి టికెట్ ఆశిస్తున్నారని అందుకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

# కేంద్ర మంత్రి నేతృత్వంలో రైతునేతలతో చర్చలు

### వేదిక ఛండీఘర్‌లోని ఎంజి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

**ఛండీఘర్, ఫిబ్రవరి 14:** పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించాలని, కనీస మద్దతుధరలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నిరవధిక నిరసన తెలుపుతున్న రైతు సంఘాల నాయకులతో కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి చర్చలు జరపనున్నారు. ఇందుకు సంబంధించి ఈరోజే వారిని సంప్రదించే ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. 28 మంది ప్రతినిధులున్న రైతునాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ప్రహ్లాద్‌జోషితో పాటు పంజాబ్ వ్యవసాయ మంత్రి గుర్మీత్‌సింగ్ ఖుద్దియాన్ కూడా ఈ చర్చల్లో పాల్గొంటారు. ఛండీఘర్‌లోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సంస్థలో ఈ చర్చలు జరుగుతాయి. ఏడాదికాలంగా నిరవధిక నిరసన తెలుపుతున్న రైతులు తమ పంటలకు కనీస మద్దతుధరను ఇవ్వాలని, అందుకుచట్టబద్ధత కల్పించాలని కోరుతూ వస్తున్నారు. సంయుకనత కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సంఘాలకు సంబంధించిన 28 మంది సభ్యుల ప్రతినిధిబృందం ఈచర్చల్లో పాల్గొంటున్నది. రైతునేత జగ్‌జీత్‌సింగ్ ధల్లేవాల్ నిరవధికదీక్షను కొనసాగించిన సంగతి తెలిసిందే. తాను కూడా ఈ చర్చల్లో పాల్గొంటానని, ఖన్నౌరి సరిహద్దునుంచి ఆయన్నుకూడా చర్చల వేదికకు అంబులెన్స్‌లో తీసుకువెళతామని నాయకులు చెప్పారు. గత ఏడాది నవంబరు 26వ తేదీనుంచి కూడా కన్నౌరి సరిహద్దులో దల్లేవాల్ నిరవధిక నిరాహారదీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. రైతునాయకులు సర్వన్‌సింగ్ పందేర్, అభిమన్యు కోహర్; కాకాసింగ్ కోట్రా, సుఖ్‌జీత్ సింగ్;పిఆర్ పాండియన్, అరుణ్‌సిన్హా, లఖ్వీందర్ సింగ్, జస్వీందర్ లాంగోవాల్, ఎంఎస్ రాయ్, నందకుమార్, బల్వంత్‌సింగ్ బెహ్రాంకే, ఇందర్‌జీత్‌సింగ్ కోట్‌బుద్దాలు పాల్గొంటున్నట్లు తెలిపారు. గతనెల 18వ తేదీ కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ కార్యదర్శి ప్రియారంజన్ ఆద్వర్యంలోని ప్రతినిధిబృందం రైతు నాయకులను చర్చలకు ఆహ్వానించింది. కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పియూష్ గోయల్; నిత్యానంద్‌రాయ్‌లు గత ఏడాది ఫిబ్రవరి 18వ తేదీ రైతునేతలతో చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. ఐదేళ్లపాటు ప్రభుత్వ



ఏజెన్సీలు పత్తి, పప్పుదినుసులు, మొక్కజొన్న వంటి పంటలను కొనుగోలు చేస్తాయన్న ఆఫర్‌ను రైతులు తిరస్కరించారు. పంటలకు కనీస మద్దతుధరను చట్టబద్ధం చేయాలని రుణమాఫీ, రైతులు, వ్యవసాయ కూలీలకు పింఛన్ ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు వ్యవసాయానికి పెంచవద్దని, 2021 లఖింపూర్‌ఖేరిహింసలోని బాధితులకు న్యాయం చేయాలని, ఆందోళన చేసిన వారిపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ప్రధాన డిమాండ్లుగా రైతునేతలు చెపుతున్నారు. 2013 భూసేకరణచట్టాన్ని పునరుద్ధరించి ఆందోలనలో చనిపోయిన రైతులు, రైతు కార్మిక కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## ర్యాగింగ్ సీనియర్లపై బహిష్కరణవేటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** కేరళ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు రాగింగ్‌కు పాల్పడిన ఉదంతంపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ప్రస్తుతం ఈ సంఘటనపై విచారణ జరుగుతోంది. ఈలోపు కళాశాల యాజమాన్యం ఈ ఐదుగురు విద్యార్థులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే జాతీయ మానవహక్కుల కమిషన్ రాష్ట్రపోలీస్ నుంచి పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరింది. ఐదుగురు మూడో సంవత్సరం విద్యార్థులను ఇప్పటికే పోలీసులు అరెస్టుచేసారు. మొదటి సంవత్సరం విద్యార్థులను తీవ్ర స్థాయిలో ర్యాగింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై వీరిని అరెస్టు చేసారు. రాహుల్ రాజ్, ఎన్ఎస్‌జీవ, ఎన్‌పి వివేక్, రిగిల్ జీత్, సామ్యూల్ జాన్సన్‌లు జూనియర్లపై ర్యాగింగ్‌కు పాల్పడినట్లురుజువు కావడంతో వీరిని అరెస్టు చేసారు. జూనియర్లను మంచాలకు కట్టివేసి వారి మర్మావయవాలపై డంబెల్స్ వేలాడదీసి పైశాచికానందం పొందే వారని, కంపాస్ సాయంతో వారికి గాట్లుపెట్టి ఆనందించేవారని జూనియర్లు వాపోయారు. మూడునెలలనుంచి ఈ అకృత్యాలు కొనసాగుతున్నట్లు వారు ఆరోపించారు. సీనియర్లు రెగ్యులర్‌గా జూనియర్లనుంచి సొమ్ములు గుంజుతూ వస్తున్నారని కూడా పోలీసులకు సమాచారం అందింది. కేరళ ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్ బిందు మాట్లాడుతూ నిందితులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేసారు. నిందితులతో తమకు ఎలాంటిసంబంధాలు లేవని తమపై వచ్చిన ఆరోపణలు అర్థరహితమని విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ స్పష్టంచేసింది. అరెస్టుచేసిన విద్యార్థులపై ర్యాగింగ్ నిషేధ చట్టం, భారతీయ న్యాయసంహిత బిఎన్ఎస్ 2023 పరిధిలో వివిధ సెక్షన్లకింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### భారత్-యుఎస్ సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదం

## అది పూర్తిగా ఏకపక్షం : పాక్ గగ్గోలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 1'4:** సీమాంతర ఉగ్రవాదంపై భారత్-అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ దాయాది దేశం పాకిస్థాన్ గగ్గోలు మొదలుపెట్టింది. ట్రంప్-మోడీ విడుదలు చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటనతో పొరుగు దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆ దేశ విదేశాంగ శాఖ స్పందిస్తూ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది. ముంబయి దాడుల కుట్రదారు తహవూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో అతడు కూడా ఒకడు. భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో పాక్ ఉగ్రవాదాన్ని తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. 'ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పట్టించేది. దౌత్య నిబంధనలకు పూర్తి విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండా దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు' అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో రక్షణపరంగా భారత్‌కు టెక్నాలజీ, ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. భారత్‌కు ఎఫ్-35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు శుక్రవారం ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే.

## రాకెట్ల ఘన ఇంధన దశల కోసం ఇస్రో ముందడుగు

### 10 టన్నుల సాలిడ్ ప్రొపల్లెంట్ మిక్సర్ అభివృద్ధి

### స్వదేశీ పరిజ్ఞానంలో సత్తాచాటిన శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాకెట్ల తయారీలో ఘన ఇంధన దశల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 10 టన్నుల ఇంధన సామర్ధ్యంతో మిక్సర్ ప్లాంట్‌ను అభివృద్ధి చేసింది. రాకెట్ జీరో దశలోని స్ట్రాపాన్లు, మొదటి దశలోని ఘన ఇంధన మోటార్లకు ఇంధనం సరఫరా చేసేందుకు ఈ భారీ ప్రొపల్లెంట్ మిక్సర్ ఉపయోగపడనుంది. ఒకేసారి ఎక్కువ రాకెట్ల తయారీ సమయంలో ఈ ఘట్టం కీలకం కానుంది. అంతరిక్షంలో ఆత్మ నిర్భరతలో భాగంగా భారత అంతరిక్ష శాఖ బెంగళూరులోని సెంట్రల్ మానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఎంటిఐ) భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఒక ప్రధాన పరిశోధన మరియు అభివృద్ధి సంస్థతో కలిసి ఈ ఘన ఇంధన ఎర్తికల్ ప్లానిటరీ మిక్సర్‌ను అభివృద్ధి చేసింది. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ దీన్ని శ్రీహరికోటలోని సతీష్‌ధవన్



ఇస్రో అభివృద్ధి చేసిన 10 టన్నుల సామర్ధ్యం కలిగిన సాలిడ్ ప్రొపల్లెంట్ మిక్సర్, ఇస్రో ఛైర్మన్ నారాయణన్ చేతులు మీదుగా మోడల్ అందుకుంటున్న షార్ డైరెక్టర్ రాజరాజన్

స్పేస్ సెంటర్‌కు డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ద్వారా అందజేశారు. 10 టన్నుల నిలువు మిక్సర్ 5.4 మీటర్లు కాగా, వెడల్పు 3.3 మీటర్లు, ఎత్తు 8.7 మీటర్లతో సుమారు 150 టన్నుల బరువు కలిగి ఉంటుంది. రాకెట్ల తయారీ, ప్రయోగాలలో ఇది శాస్త్రవేత్తలకు బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సాలిడ్ మోటార్ ఉత్పత్తిలో ఎర్తికల్ మిక్సర్ కీలకమైన పరికరాల్లో ఒకటిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. రాకెట్‌లోని మోటార్లకు ఈ ఘన ఇంధన దశ వెన్నుముకగా ఉంటుందని వారు తెలిపారు. దీని ఉత్పత్తికి అత్యంత సున్నితమైన మరియు ప్రమాదకరమైన పదార్థాలను కలపడం అవసరమని తెలిపారు. దీనికి సంబంధించి పరిశ్రమల సహకారం, ఫ్యాక్టరీ స్థాయి అంగీకార పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశామని, ఈ అధిక సామర్ధ్య మిక్సర్ భారీ సాలిడ్ మోటార్ల ఉత్పత్తికి ఉత్పాదకత, నాణ్యత, మెరుగుదలకు ఇది కారణమవుతుందన్నారు. దీనివలన ఒకే బ్యాచ్‌లో సాలిడ్ ప్రొపల్లెంట్ పదార్థాలను అధిక సామర్థ్యంతో కలపడం, నాణ్యత స్థిరత్వం పని తీరు కోసం ఖచ్చితత్వం మరియు నియంత్రణ, అత్యంత ప్రమాదకరమైన పదార్థాలను నిర్వహించడానికి భద్రత, విశ్వసనీయతలను ఇస్రో మెరుగుపరిచిందని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను పలువురు అభినందించారు.


## చెర్నోబిల్ అణుప్లాంట్‌పై రష్యా దాడి: ఉక్రెయిన్ ఆరోపణ

**కీవ్, ఫిబ్రవరి 14:** ఒకప్పుడు అణు సంక్షోభానికి కారణమైన చెర్నోబిల్ న్యూక్లియర్ ప్లాంట్‌పై రష్యా డ్రోన్లతో దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మేరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. కాకపోతే అక్కడ రేడియేషన్ స్థాయిలో పెద్దగా మార్పు లేదని స్టేట్ ఎమర్జెన్సీ సర్వీస్ పేర్కొన్నట్లు వెల్లడించారు. 'చెర్నోబిల్‌లో దెబ్బతిన్న నాలుగో రియాక్టర్ నుంచి వెలువడే రేడియేషన్ వ్యాపించకుండా ప్రపంచాన్ని కాపాడుతున్న షెల్టర్‌పై డ్రోన్‌తో రష్యా దాడిచేసింది. ఈ ఘటనలో కాంక్రీట్ షెల్టర్ కొద్దిగా దెబ్బతిన్నది. మంటలను ఆర్పేశారు. రేడియేషన్ స్థాయి పెరగలేదు. అక్కడి పరిస్థితిని నిరంతరం గమనిస్తున్నాం. అంచనాల ప్రకారం ఆ షెల్టర్ చెప్పుకోదగ్గ స్థాయిలోనే దెబ్బతిన్నది' అని ఆ పోస్టులో జెలెన్‌స్కీ వెల్లడించారు. పుతిన్ చర్చలకు సిద్ధం కాలేదనడానికి ఈ దాడులే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మరోవైపు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కూడా ఎక్స్ వేదికగా స్పందించింది. నాలుగో రియాక్టర్ ఉన్న న్యూ సేఫ్ కన్‌ఫైన్ మెంట్‌పై పేలుడు చోటు చేసుకున్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్‌లోని బెలారస్ సరిహద్దుల్లో ఈ రియాక్టర్ ఉంది. దీనిలో 1986లో భారీ పేలుడు జరిగింది. ఇక్కడి రేడియేషన్‌తో కూడిన అణుమేఘాలు సోవియట్ యూనియన్, ఐరోపాలోని పలు ప్రాంతాల్లో వ్యాపించాయి. ఆ తర్వాత ఎంతో శ్రమించి స్టీల్, కాంక్రీట్‌తో దీనిని మూసివేశారు. ఉక్రెయిన్ సంక్షోభంపై జర్మనీలో మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ మొదలు కావడానికి కొన్ని గంటల ముందు ఈ దాడి చోటు చేసుకోవడం గమనార్హం.

## డ్రాప్‌బాక్స్ నిబంధనలు కఠినతరం చేసిన అమెరికా

### 12 నెలల్లో గడువు తీరిన వీసాలు మాత్రమే ఇంటర్వ్యూలేకుండా రెన్యువల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** అమెరికా వీసా రెన్యువల్ చేయాలనుకునే వారికి చేదు వార్త. వీసాల పునరుద్ధరణ కోసం తీసుకొచ్చిన డ్రాప్‌బాక్స్ నిబంధనలు అగ్రరాజ్యం కఠినతరం చేసినట్లు తెలుస్తోంది. ఇకపై ఈ విధానం కింద గత 12 నెలల్లో గడువుతీరిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్ చేసుకునే అవకాశం ఉంటుంది. అంతకుముందు 48 నెలల కాలానికి ఈ సదుపాయం అందుబాటులో ఉండేది. తాజా నిబంధనలను తక్షణమే అమల్లోకి తెచ్చినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ ఇప్పటికే వీసా అప్లికేషన్ కేంద్రాల్లో కొత్త రూల్స్‌ను అమలు చేస్తున్నట్లు పలు మీడియా కథనాలు వెలువడ్డాయి. తాజా నిబంధనలతో హెచ్1 బి సహా బి/2వంటి నాన్‌ఇమిగ్రెంట్ వీసాదారుల దరఖాస్తులపై తీవ్ర ప్రభావం పడనుంది. వీరు వీసా రెన్యువల్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఉన్న నిబంధన ప్రకారం గత 48 నెలల్లో వీసా గడువు ముగిసిన వారు రెన్యువల్ కోసం డ్రాప్ బాక్స్ విధానంలో దరఖాస్తు చేసుకునే వీలుండేది. అలాంటి వారికి ఇంటర్వ్యూఎలాంటి ఇంటర్వ్యూ ఉండదు. ఇప్పుడీ నిబంధనను మారుస్తూ గత 12 నెలల్లో వీసా గడువు ముగిసిన వారికి మాత్రమే డ్రాప్‌బాక్స్‌లో రెన్యువల్ చేసేందుకు అనుమతి కల్పిస్తున్నారు. అంటే వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెన్యువల్ కోసం



మళ్లీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజరవ్వాల్సిందే! వాస్తవానికి కొవిడ్ ముందు వరకు ఇంటర్వ్యూ లేకుండా వీసా పునరుద్ధరణ కోసం ఈ 12 నెలల నిబంధనే అమల్లో ఉండేది. ఆ తర్వాత వీసా మంజూరు, రెన్యువల్‌కు పడుతున్న సమయాన్ని దృష్టిలో పెట్టుకుని 2022లో ఈ డ్రాప్‌బాక్స్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. అప్పటి నుండి గత 48 నెలల్లో గడువు పూర్తయిన వారు కూడా ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. ఇప్పుడు ట్రంప్ సర్కార్ దీన్ని మళ్లీ పాత పద్ధతికి తీసుకొచ్చింది. తాజా మార్పులతో భారత దరఖాస్తుదారులకు వీసా రెన్యువల్ మరింత ఆలస్యం కానుంది.

# ఛాంపియన్‌షిప్ కోసం.. టీమిండియాలో
# హై రిస్క్ స్పిన్నర్లు




## డేంజరస్ ఫాస్ట్ బౌలర్ బుమ్రా దూరం
## సెలెక్టర్ల వివాదాస్పద నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ జట్టు కూర్పులో వివాదాస్పద నిర్ణయాలు చోటు చేసుకున్నాయి. ప్రకటించిన జట్టులో ఐదుగురు స్పిన్నర్లు ఉండటం, జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం చర్చనీయాంశమైంది. దుబాయ్ పిచ్‌లకు అనుగుణంగా ఫాస్ట్ బౌలర్లను ఎంచుకోవడం సాధారణం అయినప్పటికీ, ఈ నిర్ణయం భారత జట్టుకు ఉపయోగపడుతుందా అనేది ప్రశ్నార్థకం. హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్ల ఎంపిక కూడా విమర్శలకు దారితీసింది. రిస్క్ ఎంత ఎక్కువగా ఉంటే ఫలితం అంత బాగుంటుందనేది కోచ్ గౌతమ్ గంభీర్ తత్వం. కానీ, డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకిదూరమైన తర్వాత ఈ వ్యూహం భారత్‌కు ఏమేరకు ఉపయోగపడుతుందనేది సందేహమే. ఎందుకంటే భారత స్క్వాడ్‌లో 15 మందిని ఎంపిక చేసేటప్పుడు చాలా రిస్క్ తీసుకున్నారు. దుబాయ్ వెళ్లే జట్టులో ఐదుగురు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిఉన్నారు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా జట్టులోకి రాగా, అనుభవ జ్ఞుడైన మహ్మద్ సిరాజ్‌తో పాటు, యువ బ్యాట్స్ మన్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ శివందుబేకు జట్టులో చోటుదక్కింది. భారత మ్యాచ్‌లు దుబాయ్‌లో జరగనున్నాయి. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లు సాధారణంగా వన్డే క్రికెట్‌లో ఎక్కువ విజయాలు సాధించారు. 2009 నుంచి దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 58 వన్డేలు జరిగాయి. వీటిలో ఫాస్ట్ బౌలర్లు ఐదు కంటే తక్కువ ఎకానమీ రేటుతో 466 వికెట్లు పడగొట్టారు. స్పిన్నర్లు 334 వికెట్లు పడగొట్టారు. వీరి ఎకానమీ రేటు 4.2గా నిలిచింది. దుబాయ్‌లోని పిచ్ షార్జా కంటే బౌలర్లకు ఎక్కువగా సహాయపడుతుంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లు విజయం సాధిస్తున్నారు. అందుకే పాకిస్తాన్ జట్టులో ఎక్కువ మంది ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేసుకుంది. అయినప్పటికీ ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదు.

ఐదుగురు స్పిన్నర్లను తీసుకునే వ్యూహం కూడా అర్థం చేసుకోలేనిదిగా ఉందని అంటున్నారు. అయితే, చక్రవర్తి అద్భుతమైన ఫామ్ కారణంగా ఎంపికయ్యాడు. అతను 2021 టీ20 ప్రపంచ కప్‌లో ఇదే మైదానంలో విఫలమైన సంగతి గమనంలో ఉంచుకోకపోవడం విశేషం. ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ దశలో భారత్ బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లతో ఆడనుంది. చక్రవర్తి ఇంతకు ముందు ఈ జట్లతో ఆడలేదు. జడేజా, అక్షర్ ఆడటం దాదాపు ఖాయం. చక్రవర్తి ఆడితే కుల్దీప్ జట్టుకు దూరంగా ఉండాల్సి రావొచ్చు.

జస్ప్రీత్ బుమ్రా ఔట్ అయినప్పుడు మహ్మద్ సిరాజ్ స్థానంలో హర్షిత్ రాణాను ఎంచుకోవడానికి గల కారణం కూడా అర్థం చేసుకోలేనిది. సిరాజ్ పాత బంతితో అంత ప్రభావవంతంగా ఆడకపోవడంతో అతడిని పక్కన పెట్టామని కెప్టెన్ రోహిత్ శర్మ చెబుతున్నాడు. యశస్వి జైస్వాల్‌ను ఎందుకు దూరంగా ఉంచారో కూడా స్పష్టంగా లేదు. విరాట్ కోహ్లి తిరిగి వచ్చిన తర్వాత, యశస్వి జైస్వాల్ రెండవ మ్యాచ్ నుంచి తప్పుకున్నాడు.



## జాతీయ క్రీడల్లో.. తెలంగాణకు
# 2 కాంస్య పతకాలు
## రాష్ట్ర ఖాతాలో 18 పతకాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో గురువారం తెలంగాణ రాష్ట్రానికి రెండు పతకాలు లభించాయి. నెట్బాల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో తెలంగాణ జట్టుకు కాంస్య పతకం దక్కగా, షూటింగ్ మిక్స్డ్ స్కీట్ టీమ్ ఈవెంట్లో బత్తుల మునేక్-రష్మీ రాథోడ్ జోడీకాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. డెహ్రాడూన్‌లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో భాగంగా నెట్‌బాల్‌లో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ జట్ల మధ్య జరిగిన కాంస్య పతకం మ్యాచ్ 31-31 పాయింట్లతో డ్రాగా ముగిసింది. దాంతో రెండు జట్లకు కాంస్య పతకాలు ఖరారయ్యాయి. తెలంగాణ నెట్‌బాల్ జట్టు తరఫున బోడ విక్రమ్ రెడ్డి, అబ్దుల్ ఖాన్, అబ్దుల్ షరీఫ్, మొహమ్మద్ ఖాజాయుద్దీన్, శ్రవణ్ కుమార్, రఘునందన్, పులి రితికరెడ్డి, గేయశ్రీ, శ్రుతి, గోపీ చంద్రిక, ముద్దం కీర్తన, సంహిత ప్రాతినిధ్యం వహించారు. అలాగే షూటింగ్ మిక్స్డ్ స్కీట్ ఫైనల్లో ఆరు జోడీలు పోటీపడ్డాయి. 138 పాయింట్లతో ఇషాన్ సింగ్-రైజా ధిల్లాన్ (హరియాణా) జంట స్వర్ణం దక్కించుకోగా, భవతేజ్ సింగ్-గనీమత్ సెఖో న్ (పంజాబ్) ద్వయం రజతం సంపాదించింది. 133 పాయింట్లతో మునేక్-రష్మీ జంటకు కాంస్యం లభించింది. కాగా ఇప్పటి వరకూ తెలంగాణ 18 పతకాలతో (3 స్వర్ణాలు, 3 రజతాలు, 12 కాంస్యాలు) 26వ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ 14 పతకాలతో (7 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో కొనసాగుతోంది.

## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో ..
## క్వార్టర్ ఫైనల్లోకి రిత్విక్ జోడీ



**న్యూఢిల్లీ:** డెల్‌రే బీచ్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన బొల్లిపల్లి రిత్విక్ పురుషుల డబుల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఈ టోర్నీ తొలి రౌండ్లో రిత్విక్ చౌదరీ (భారత్)-నికోలస్ బారింటోస్ (కొలంబియా) ద్వయం 7-6 (7/4),7-6 (7/5)తో రొంబోలి- జొర్మాన్ (బ్రెజిల్) జంటపై గెలిచింది.

1 గంట 40 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిత్విక్-బారింటోస్ జోడీ మూడు ఏస్లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. రెండు సెట్లలో టైబ్రేక్‌లో రిత్విక్-బారింటోస్ ద్వయం పైచేయి సాధించింది. ఇదే టోర్నీలో ఆడుతున్న శ్రీరామ్ బాలాజీ (భారత్)- మిగెల్ రేయస్ వరేలా (మెక్సికో) జంట కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రశించింది.

## వన్డే సిరీస్‌లో... ఆస్ట్రేలియాకు ఘోర అవమానం




### శ్రీలంక చేతిలో 2-0తో చిత్తు

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వరల్డ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియాకు ఘోర అవమానం జరిగింది. శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆసీస్ 0-2 తేడాతో చిత్తుగా ఓడింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 174 పరుగుల భారీ తేడాతో పరాజయంపాలైంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు గాయాలతో సతమతమవుతున్న ఆసీస్‌ను ఈ పరాజయం మరింత కృంగదీసింది. కొలొంబోవేదికగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంక టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంక (6) వికెట్ కోల్పోయింది. అయితేనిషాన్ మధుష్క (51), కుసాల్ మెండిస్ (101) రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించి లంక ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. మధుష్క ఔటైన అనంతరం కుసాల్ మెండిస్, కెప్టెన్ అసలంక (78 నాటౌట్) సహకారంతో ఇన్నింగ్‌ను నిర్మించాడు. మెండిస్, అసలంక నాలుగో వికెట్‌కు 94 పరుగులు జోడించి తమ జట్టును భారీస్కోర్ దిశగా తీసుకెళ్లారు. ఇన్నింగ్స్ చివర్లో అసలంకతో కలిసి జనిత్ లియనాగే (32 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఫలితంగా శ్రీలంక నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో డ్వార్షుయిష్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, ఆడమ్ జంపా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి ఆదిలోనే ఓటమిని ఖరారు చేసుకుంది. తొలుత ఆసీస్‌ను అశిత ఫెర్నాండో (4-0-23-3) ఇబ్బందిపెట్టాడు. ఆతర్వాత దునిత్ వెల్లలగే (7.2-0-35-4), వనిందు హసరంగ (7-2-23-3) ఆసీస్ భరతం పట్టారు. లంక బౌలర్ల ధాటికి ఆసీస్ 100 పరుగులు చేయడం కూడా అసాధ్యమనిపించింది. మొత్తానికి ఆసీస్ 24.2 ఓవర్లలో 107 పరుగులు చేసి ఆలౌటైంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ (29) టాప్ స్కోరర్ కాగా, జోస్ ఇంగ్లిస్ (22), ట్రవిట్రస్ హెడ్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో..
# సెమీఫైనల్ బెర్త్ కోసం పోరు




**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్‌డ్‌టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని నిలబెట్టు కునేందుకు విజయం దూరంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్లో జపాన్ జట్టుతో భారత్ తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సెమీ ఫైనల్లోకి ప్రవేశించి కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంటుంది. కింగ్డావో (చైనా)లో జరిగిన గ్రూప్ డి చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 2-3తో దక్షిణ కొరియా జట్టు చేతిలో పోరాడి ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టోద్వయం 21-11, 12-21, 15-21తో కిడాంగ్ జు-జియోంగ్ నా యున్ (కొరియా) జంట చేతిలో పరాజయం పాలయింది. రెండో మ్యాచ్‌లో మాళవిక బన్సోద్ 9-21, 10-21తో సిమ్ యు జిన్ చేతిలో పరాజయం పాలైంది. దాంతో భారత్ 0-2తో వెనుకబడింది. మూడో మ్యాచ్‌ల సతీశ్ కుమార్ కరుణాకరన్ 17-21, 21-18, 21-19తో చో జియోన్‌యోప్‌పై గెలుపొందాడు. ఇక నాలుగో మ్యాచ్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 19-21, 21-16, 21-11తో కిమ్ ఇన్ జి-కిమ్ యు జుంగ్ జంటను ఓడించడంతో స్కోరు 2-2తో సమమైంది. నిర్ణాయక ఐదో మ్యాచ్‌లో సాత్విక్ సాయిరాజ్-అర్జున్ జంట 14-21, 21-23తో జిన్ యోంగ్-నా సుంగ్ సెయోంగ్ జోడీ చేతిలో ఓడిపోవడంతో భారత ఓటమి ఖరారైంది.

# క్వాలిటీ పవర్ ఐపిఒ షురూ


**ముంబై, ఫిబ్రవరి 14:** హై వోల్టేజ్ ఎలక్ట్రిక్ డివైజెస్ అండ్ పవర్ సొల్యూషన్స్ సంబంధిత ఉత్పత్తులను తయారు చేసే క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ ఐపిఒ శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైంది. వచ్చే వారం ఫిబ్రవరి 18న మూసివేయబడుతుంది. రూ.858.70 కోట్ల ఐపిఒలో రూ.225 కోట్ల విలువైన కొత్త షేర్లు జారీ చేస్తుంది. అదనంగా ఇప్పటికే ఉన్న 1.49 కోట్ల షేర్లు కూడా అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. ఐపిఒ ద్వారా సేకరించిన డబ్బును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామని క్వాలిటీ పవర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భరణీధరన్ పాండియన్ తెలిపారు. కొంత డబ్బు మెహ్రూ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్ కంపెనీని కొనుగోలు చేయడానికి ఉపయోగించనుంది. కొంత మొత్తాన్ని కొత్త ప్లాంట్ అలాగే మెషినరీ కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తారు. ఆ కంపెనీ మరికొన్ని కంపెనీలను కొనుగోలు చేసి కొత్త వర్క్ ప్రారంభించాలని కూడా యోచిస్తోందని, అయితే ఈ డబ్బును అందులో కూడా పెట్టుబడి పెట్టడం విశేషం. కంపెనీ షేరు ధరను రూ.401 నుంచి రూ.425 వరకు నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం 26 షేర్లకు బిడ్ చేయవచ్చు. శుక్రవారం ఐపిఒ ప్రారంభానికి ముందు క్వాలిటీ పవర్ ఐపిఒ గ్రే మార్కెట్ ప్రీమియం దాదాపు రూ.14 కోట్ చేసింది. ఇది ఐపిఒ ధర కంటే 3.29శాతం ఎక్కువ. ఈ ఐపిఒలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్ మెంట్స్ 2001లో స్థాపించబడింది. ఈకంపెనీ అధిక-వోల్టేజ్ విద్యుత్ ఉత్పత్తులు, విద్యుత్ నాణ్యత వ్యవస్థలను తయారు చేస్తుంది.




దీనికి ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలోని 100కిపైగా దేశాలకు ఎగుమతి చేస్తుందని పాండియన్ చెప్పారు. వీటిలో అమెరికా, చైనా వంటి దేశాలు కూడా ఉన్నాయి. నిజానికి ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు ఇంధన రంగంలో కీలకమైన పరికరాలు, సాంకేతికతను అందించే భారతీయ కంపెనీ. ఈ కంపెనీ విద్యుత్ గ్రిడ్ కనెక్టివిటీ అండ్ ఎనర్జీ ట్రాన్స్ఫర్మేష కోసం అధిక వోల్టేజ్ విద్యుత్ పరికరాలు ఇంకా పరిష్కారాలను అందిస్తుంది.

# జియోలో డిస్నీ హాట్‌స్టార్ విలీనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విలీన ప్రక్రియ పూర్తయిన విషయం విదితమే. 'జియో స్టార్' పేరిట ఈ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయగా, ఇప్పుడు వీటి ఒటిటి అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 3 లక్షల గంటల ఎంటర్‌టైన్‌మెంట్, లైవ్ స్పోర్ట్స్ కవరేజీ, 50 కోట్ల మందికిపైగా యూజర్లతో ఇక నుంచి జియోహాట్‌స్టార్ మరింత కొత్తగా ప్రేక్షకుల ను అలరించనుంది. ప్రస్తుతం ఉన్న జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సబ్‌స్క్రైబర్లు సజావుగా కొత్త సేవలను కొనసాగించుకోవచ్చు. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను ఎంచుకోవచ్చు అని కంపెనీ తమ ప్రకటనలో రాసుకొచ్చింది. జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ విలీనం అవుతాయన్న వార్తలు బయటకు వచ్చినప్పటి నుంచి అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. జియో హాట్‌స్టార్ పేరుతో కొత్త ఒటిటి ప్లాట్‌ఫామ్ అవతరించబోతోందని వార్తలు రావడం, ఆ డొమైన్ తనదేనంటూ ఓ యాప్ డెవలపర్ ముందుకు రావడం, తన చదువు కయ్యే ఖర్చు రిలయన్సే భరించాలంటూ పేర్కొనడం అందరికీ తెలిసిందే. ఓ దశలో తక్కువ మొత్తానికే రిలయన్స్‌కు ఇస్తానని పేర్కొని ఒక్కసారిగా ఆ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఆపై యుఎఇకి చెందిన ఇద్దరు చిన్నారులు తెరపైకి రావడం, ఈ డొమైన్‌ను ఉచితంగా ఇస్తామని ప్రకటించడం చర్చనీయాంశమయ్యాయి.




ప్లాట్‌ఫామ్‌లైన జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌ను కూడా ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. జియో హాట్‌స్టార్ పేరుతో శుక్రవారం ఈ సంయుక్త సేవలను ప్రారంభించారు. ఈ విషయాన్ని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. రూ.149 నుంచే సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్

# వచ్చే వారమే ఐఫోన్ ఎస్‌ఇ 4..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** ఐఫోన్‌ఎస్‌ఇ సిరీస్‌లో నాలుగోతరం మొబైల్ కోసం టెక్ ప్రియులు చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. రెగ్యులర్ మోడళ్ల కంటే అందుబాటులో ధర ఉండడమే దీనికి కారణం. అయితే త్వరలోనే ఆపిల్ నుంచి కొత్త ప్రొడెక్ట్ మార్కెట్లోకి లాంచ్ అవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ 'ఎక్స్' వేదికగా స్వయంగా వెల్లడించారు. ఫిబ్రవరి 19న ఆపిల్ నుంచి ఎస్4 మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు టిమ్‌కుక్ తెలిపారు. వెండి వర్ణంలో మెరిసిపోతున్న ఆపిల్ లోగోను షేర్ చేశారు. ఏ ప్రొడక్ట్‌ను తీసుకురానున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించనప్పటికీ, ఆపిల్ తన నాలుగోతరం ఎస్ఇ మోడల్‌ను తీసుకురానున్నట్లు మార్కెట్లో చాలాకాలంగా రూమర్స్ ఉన్నాయి. 'మా ఫ్యామిలీలోకి మరో కొత్త మెంబర్ రాబోతున్నారు' అని ఆయన పేర్కొనడం బట్టి ఎస్4అయి ఉంటుందని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ఆపిల్ ఐఫోన్లలో ఎస్ఇ సిరీస్‌లకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది.




2022లో చివరగా ఆపిల్ తన ఎస్ఇ మొబైల్‌ను తీసుకొచ్చింది. దాదాపు మూడేళ్ల తర్వాత ఎస్ఇ సిరీస్‌లో కొత్త ఫోన్ వస్తుండడం విశేషం. ఐఫోన్ 14 తరహాలోనే హోమ్ బటన్, టచ్‌ఐడీలేకుండా, ఫేస్ ఐడీ ఫీచర్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చే అవకాశంఉందని టెక్ నిపుణులు అంచనా. ఆపిల్ ఇంటెలిజెన్స్, యుఎస్‌బి టైప్-సి పోర్ట్, చిప్‌సెట్‌తోవచ్చే అవకాశముంది. బేస్‌వేరియంట్ ధర రూ.43,900గా ఉండేఅవకాశముంది.

# వాణిజ్యం

## టారిఫ్ భయాలతో సెన్సెక్స్, నిఫ్టీ డౌన్

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి నష్టాల్లో ముగిసాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసిప్రోకల్ టారిఫ్‌లను విధిస్తారనే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ కూడా 22,774.85 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 199 పాయింట్లు నష్టపోయి 75,939.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.84 వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగింది. భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి. అటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.



# మార్కెట్లో టాప్ 10 కార్లు ఇవే..

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశంలో ఎస్‌యూవీలను కొనుగోలు చేసే వారి సంఖ్య నిరంతరం పెరుగుతోంది. వినియోగదారులు హ్యాచ్‌బ్యాక్ కార్ల ధరకే మెరుగైన ఎస్‌యూవీలు అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా ఎస్‌యూవీలు ఇచ్చే మైలేజ్ కారణంగా వాటి కొనుగోలుకు కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా టాటా మోటార్స్, హ్యుందాయ్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా, టయోటా వంటి అనేక కంపెనీలు నాలుగు మీటర్ల కంటే చిన్న కాంపాక్ట్ ఎస్‌యూవీలను లాంచ్ చేస్తున్నారు. మీరు కొత్త ఎస్‌యూవీ కొనుగోలుకు రూ.8 లక్షల బడ్జెట్ సెట్ చేసుకుంటే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న మంచి కార్లపై ఓ లుక్కేద్దాం. టాటా మోటార్స్ మినీ ఎస్‌యూవీ పంచ్ గత సంవత్సరం బెస్ట్ సెల్లింగ్ కారుగా నిలిచింది. టాటా పంచ్ కేవలం రూ.6 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఈ కారు మైలేజ్ కూడా లీటర్‌కు దాదాపు 20.09 కి.మీ.గా ఉంటుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ ఎక్స్‌టర్ ప్రస్తుతం రూ.6.20 లక్షల (ఎక్స్ షోరూమ్)కే కొనుగోలుకు అందుబాటులో ఉంది. ఈ కారు లీటరుకు 19.4 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. కియా ఇండియా ఎస్‌యూవీ విభాగంలో అత్యంత ప్రజాదరణ పొందింది. కియా రిలీజ్ చేసిన సోనెట్ ప్రస్తుతం రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్) నుంచి అందుబాటులో ఉంటుంది. ఈ కారు లీటరుకు 18.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. దేశంలోని ఎస్‌యూవీల ప్రియుల ఫస్ట్ ఆప్షన్ టాటా నెక్సాన్. ఈ కారు ప్రారంభ ధర కేవలం రూ.8 లక్షలుగా ఉంది. అలాగే ఈ కారు లీటరుకు 17.44 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. స్కోడా ఆటో ఇండియా ఇటీవలే సబ్ ఫోర్ మీటర్ కాంపాక్ట్ ఎస్‌యూవీ కైలోక్‌ను లాంచ్ చేసింది. ఈ కారు ధర రూ.7.89 లక్షలు (ఎక్స్ షోరూమ్), అలాగే మైలేజ్ లీటర్‌కు 19.68 కి.మీ ఇస్తుంది. మహీంద్రా అండ్ మహీంద్రాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ 3 ఎక్స్ఓ ధర రూ.7.99 లక్షలుగా ఉంటుంది. ఈ కారు లీటరుకు 18.89 కి.మీ. మైలేజీని అందిస్తుంది. మారుతి సుజుకి ఫ్రాంక్స్ ఇటీవలి నెలల్లో బాగా అమ్ముడవుతున్న కార్లల్లో ఒకటిగా ఉంటుంది. ఈ కారు అద్భుతమైన లుక్స్, అద్భుతమైన ఫీచర్లు. ఫ్రాంక్స్ ఎక్స్ షోరూమ్ ధర రూ.7.52 లక్షల నుంచి అందుబాటులో ఉంది. ఈ కారు లీటరుకు 21.79 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. భారత దేశంలో విక్రయిస్తున్న నిస్సాన్ ఎస్‌యూవీ మాగ్నైట్ తక్కువ ధరకు మంచి మైలేజీతో వస్తుంది. నిస్సాన్ మాగ్నైట్ ఎక్స్ షోరూమ్ ధర రూ. రూ. 6.12 లక్షల నుండి ప్రారంభం అవతుంది. ఈ కారు లీటరుకు 19.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్ ఇండియాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ అర్బన్ క్రూయిజర్ టైగర్ ప్రస్తుతం భారతదేశంలో రూ. 7.74 లక్షలకు అందుబాటులో ఉంటుంది. ఈ కారు లీటర్‌కు 21.7 కి.మీ. మైలేజీని అందిస్తుంది. రెనాల్ట్ ఇండియాకు సంబంధించిన ప్రసిద్ధ కాంపాక్ట్ ఎస్‌యూవీ కిగర్ ప్రస్తుతం రూ.6 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. ఈ కారు లీటరుకు 19.17 కి.మీ మైలేజ్ అందిస్తుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.